ది క్రైమ్ న్యూస్
Crime News
తెలుగు దినపత్రిక

సోమవారం
13.10.2025

## అధికారంలోకి రావాలని ఉబలాటం

తెరలేపారని విరుచుకుపడ్డారు. సత్యసాయి జిల్లా చిలమత్తూరు మండలం తుమ్మలకుంట గ్రామంలో ఆదివారం బాలకృష్ణ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన అర్హులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో హిందూపురం నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురైందని ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ నేతలు ఇంకా అధికారంపై యావతో ఉన్నారన్నారు. గతంలో వైద్య కళాశాలల అభివృద్ధికి వారు చేసిందేమీ లేదని.. ఇప్పుడు మాత్రం అధికారంలోకి రావాలనే ఉబలాటంతో ఏవేవో ఊహించుకుంటూ మాట్లాడుతున్నార న్నారు. రాష్ట్ర అభివృద్ధిని, ముఖ్యంగా వైద్య విద్యాసంస్థలను వైఎస్సార్ సీపీ ప్రభుత్వం గాలికొది లేసిందని విమర్శించారు. హిందూపురం నియోజకవర్గాన్ని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడమేనని తన లక్ష్యమని బాలకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు ఆ దిశగా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. హిందూపురం దవాఖానల్లో మరికొన్ని అధునాతన పరికరాలను ఏర్పాటు చేయిస్తానన్నారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి కొత్త పరిశ్రమలు తీసుకువస్తామని.. తెలిపారు. ఏరో స్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్ సిటీ ఇండస్ట్రీలు హిందూపురానికి తీసుకువచ్చేందుకు సీఎం చంద్రబాబు కృషి చేశారని.. ఈ కొత్త పరిశ్రమలు రావడంతో నిరుద్యోగ యువతీ యువకులకు మంచి అవకాశాలు లభిస్తాయన్నారు.

### యువత కలలు సాకారం
## చేసేందుకు కృషి చేస్తాం

చేశారు మంత్రి నాదెండ్ల మనోహర్. ఈ నేపథ్యంలో ఈ ట్వీట్‌కి స్పందించి అప్పటి విషయాన్ని గుర్తు చేస్తూ రీ ట్వీట్ చేశారు పవన్ కల్యాణ్. తాము యువతతో జరిపిన సంభాషణ తనకు చాలా స్పష్టంగా గుర్తుందని తెలిపారు. 'యువత ఉచితాలను అడగడం లేదు, వారు ఎలాంటి సంక్షేమ పథకాలను అడగడం లేదు. మాకు 25 సంవత్సరాల భవిష్యత్తు ఇవ్వండి, ఉచితాలను కాదు' అని యువత ఆ సమయంలో తనతో గట్టిగా చెప్పారు. యువత సామర్థ్యాన్ని ప్రభుత్వం ఉపయోగించుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు.

## ప్రధాని మోదీ కర్నూలు పర్యటన

**ఉమ్మడి కర్నూలు జిల్లాలో అనేక పరిశ్రమలు: మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**
ఉమ్మడి కర్నూలు జిల్లాలో అనేక పరిశ్రమలు, పెట్టుబడులు వస్తున్న క్రమంలో ప్రధాని మోదీ చేతుల మీదుగా వాటిని ప్రారంభించే లక్ష్యంతో ఇక్కడ జీఎస్టీ సంస్కరణల సమావేశం ఏర్పాటు చేశారని వెల్లడించారు. ఓర్వకల్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలు ఏపీకి అవసరమని చెప్పుకొచ్చారు. ప్రధాని సభకు తరలి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రవాణా, ఆహార సదుపాయాల ఏర్పాట్లు పూర్తి చేశామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.
**ఓర్వకల్లు డ్రోన్ హబ్‌కి ప్రధాని మోదీ శంకుస్థాపన: పల్లా శ్రీనివాసరావు**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓర్వకల్లు డ్రోన్ హబ్‌కి ఈనెల 16వ తేదీన శంకుస్థాపన చేస్తారని తెలుగుదేశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. రాగ మయూరి గ్రీన్ హిల్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడారు. రాబోవు రోజుల్లో ప్రపంచమే ఓర్వకల్లు డ్రోన్ హబ్ వైపు చూస్తుందని వ్యాఖ్యానించారు పల్లా శ్రీనివాసరావు. ఓవైపు పరిశ్రమలు రావాలని.. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని వామపక్ష నేతలు డిమాండ్ చేస్తారని చెప్పుకొచ్చారు. మరోవైపు పరిశ్రమల శంకుస్థాపనకు కర్నూల్‌కి వస్తున్న ప్రధాని మోదీ గో బ్యాక్ అనడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఏపీలో అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలనేదే సీఎం చంద్రబాబు ఆలోచన అని చెప్పుకొచ్చారు. కూటమిలో తాము ఉన్నాం కాబట్టి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక దృష్టి పెట్టారని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## ఆందోళన పడకండి..

### జోర్డాన్‌లో చిక్కుకున్న గల్ఫ్ కార్మికులకు హరీశ్‌రావు భరోసా

**హైదరాబాద్, :** ఉపాధి కోసం వెళ్లి జోర్డాన్‌లో చిక్కుకున్న 12 మంది తెలంగాన వలస కార్మికులకు బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు భరోసా కల్పించారు. వారి సమస్యలను విదేశీ వ్యవహారాల శాఖ దృష్టికి తీసుకెళ్లామని.. వారిని తెలంగాణకు రప్పించేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నామని తెలిపారు. మీరు ఇబ్బంది పడుతున్నారనే విషయం మా దృష్టికి వచ్చిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లామని జోర్డాన్‌లో చిక్కుకుపోయిన వారికి హరీశ్‌రావు వివరించారు. ఎలాగైనా మిమ్మల్ని తెలంగాణకు తీసుకువచ్చే కృషి చేస్తున్నాం.. అధైర్య పడవద్దని ధైర్యం చెప్పారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఏడాది క్రితం ఉపాధి కోసం 12 మంది వలస కార్మికులు జోర్డాన్‌కు వెళ్లారు. వీరిలో నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్, జగిత్యాల, సిద్దిపేటకు చెందిన గల్ఫ్ కార్మికులు ఉన్నారు. ఈ క్రమంలో వారి ఇబ్బందులను చెబుతూ ఇటీవల ఒక వీడియోను పంపించారు. అక్కడే ఉండి బతికేందుకు చేతిలో డబ్బులు లేక, కంపెనీ అనుమతి ఇవ్వకపోవడంతో తిరిగి స్వదేశానికి రాలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని హరీశ్‌రావుకు వలస కార్మికులు గోడు వెళ్లబోసుకున్నారు. ఎలాగైనా తమను తెలంగాణలో ఉన్న కుటుంబ సభ్యుల వద్దకు చేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో వారికి హరీశ్‌రావు ఫోన్ చేసి ధైర్యం చెప్పారు.

### హయత్‌నగర్ బొడ్రాయి పునఃప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న హరీశ్‌రావు

**హైదరాబాద్, :** హైదరాబాద్ హయత్ నగర్‌లో బొడ్రాయి పునః ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ క్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డితో కలిసి మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఈ బొడ్రాయి పండుగను సంయుక్తంగా నిర్వహించిన కుల పెద్దలకు, ఈ ప్రాంత ప్రజలకు, మీడియా మిత్రులకు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ దేవత అమ్మవారి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. గతంలో ఏదైనా మంచి జరగాలని గ్రామాల్లో ఈ బొడ్రాయి పండుగను నిర్వహించేవారని హరీశ్‌రావు తెలిపారు. అలాంటి సంప్రదాయాన్ని అందరూ పాటించి ఇంత ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. దసరా పండుగ అయినా బతుకమ్మ పండుగ అయిన బొడ్రాయి పండుగ అయిన కుటుంబం అంతా సంతోషంగా జరుపుకునే ఆనవాయితీ తెలంగాణలో ఉందన్నారు. ఈ బొడ్రాయి పండుగకు ఆహ్వానించినందుకు సుధీర్ రెడ్డికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నా అని అన్నారు. మీ అందరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని మన హైదరాబాద్ కు పూర్వ వైభవం రావాలని, పెద్ద పెద్ద కంపెనీలు రావాలి పెట్టుబడులు రావాలని మన యూత్ యువకులకు ఉపాధి అవకాశాలు పెరగాలని కోరుకుంటున్నానని తెలిపారు.



## కారు కావాలో...బుల్డోజర్ కావాలో తేల్చుకోండి..

అదే కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే.. ప్రజలను.. ఎంత మోసం చేసినా ప్రజలు ఏమీ అనరనే ధీమాలోకి వెళ్లిపోతారని తెలిపారు. ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని కేటీఆర్ అన్నారు. అన్ని అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని విమర్శించారు. ఈ రెండేళ్లుగా ఒక్కటంటే ఒక్క మంచి పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేకపోయిందని మండిపడ్డారు. ఒక్క ఇల్లు కట్టలేదు.. ఒక్క ఇటుక పెట్టలేదు.. కానీ 2.30లక్షల అప్పు మాత్రం చేసిందన్నారు. గరీబోళ్ల ఇండ్లు ఎక్కడుంటే అక్కడికి బుల్డోజర్లు పంపించి, హైదరాబాద్‌లో ఇళ్లు కూలగొట్టిస్తున్నాడని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ప్రజలు కారు కావాలా, బుల్డోజర్ కావాలా నిర్ణయించుకోవాలని సూచించారు. కోర్టులు, చట్టబద్ధమైన డాక్యుమెంట్లు ఇవేవీ చూడకుండా పేదవాళ్ళ ఇండ్లపైన బుల్డోజర్లను రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నడిపిస్తున్నదని మండిపడ్డారు. అన్నీ తెలిసి కూడా బీసీ రిజర్వేషన్ల అంశంలో రేవంత్ రెడ్డి మోసం చేశాడని ఆరోపించారు. పార్లమెంట్‌లో చేయాల్సిన చట్టం అసెంబ్లీలో చేస్తే చెల్లదని తెలుసన్నారు. ఇచ్చిన జీవోను కోర్టు కొట్టేస్తుందని కూడా తెలిసి మరీ బీసీ రిజర్వేషన్ల పేరుతో నాటకాలు ఆడి మోసం చేశాడని ఆరోపించారు. అజారుద్దీన్‌కు ఇస్తామని చెప్పిన ఎమ్మెల్సీ కూడా ఆయనకు రాదని తెలుసు, కానీ ఆయనను కూడా రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. ముస్లింలకు ఇస్తామని చెప్పిన స్మశానం విషయంలో కూడా మోసం చేశారని తెలిపారు. తెలిసి మరీ ప్రజలను మోసం చేయడమే రేవంత్ రెడ్డి నైజమని అన్నారు. ఆయన నిజాయితీగా చెబుతూ మరీ మోసం చేస్తున్నాడని తెలిపారు. ఆయన గతంలోనే 'మోసం చేసే వాళ్లనే ప్రజలు నమ్ముతారు' అని రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పిండన్నారు. రెండు సంవత్సరాల్లో ఒక్కటంటే ఒక్క పని చేయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన రెండు సంవత్సరాలు కేవలం కేసీఆర్ నామం జపం చేసి కాలం గడిపేసిండన్నారు.

### గత ప్రభుత్వం నకిలీ మద్యాన్ని
## ఏరులై పారించి లీగలైజ్ చేసింది

పలు అంశాలపై చంద్రబాబు మాట్లాడారు. 'కూటమి ప్రభుత్వానికి వారసత్వంగా వచ్చిన సమస్యల్లో నకిలీ మద్యం ఒకటి. గత ప్రభుత్వం నకిలీ మద్యాన్ని ఏరులై పారించి లీగలైజ్ చేసింది. గంజాయిని వాణిజ్య పంటగా భావించి గత పాలకులు పండించారు. గంజాయి సరఫరా చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వ్యవస్థలను ప్రక్షాళన చేయడం ప్రారంభించాం. గత ప్రభుత్వంలోని పెద్దలు.. తమకు సంబంధించిన మనుషులకు చెందిన కంపెనీల బ్రాండ్లనే అమ్మారు. బలవంతంగా డిస్టలరీలను హ్యాండోవర్ చేసుకున్నారు.. ఓ నేర సామ్రాజ్యాన్ని సృష్టించారు. గత ప్రభుత్వంలో జరిగిన మద్యం దోపిడీపై సిట్ వేశాం. విచారణ జరుగుతోంది. మద్యం విషయంలో కొందరు ఇంకా కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారు. నేరాలు చేయడం.. ఎదుటి వారిపై ఆ నేరాల్ని మోపి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. అలాంటి వారిపై చర్యలు తీసుకుంటాం.. కంట్రోల్లో పెడతాం. గతంలో పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం మన రాష్ట్రానికి వచ్చేది. గత పాలనలో నాణ్యమైన మద్యం లేకపోవడం.. ధరలు విపరీతంగా ఉండడంతో పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చుకోడానికి చాలా మంది ప్రయత్నించేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. బెస్ట్ మద్యం పాలసీ తెచ్చాం' అని చంద్రబాబు అన్నారు. 'శవరాజకీయాలు చేయటంలో ఆరితేరిన వారు కుట్రలకు యత్నిస్తున్నారు. తండ్రి చనిపోతే ఆ శవం నుంచే రాజకీయం మొదలు పెట్టిన వారు బ్లూ మీడియాని అడ్డుపెట్టుకుని తప్పుడు ప్రచారాలకు తెరలేపారు. రాజకీయం కోసం ఎలాంటి కుట్రలు పన్నినా ఉపేక్షించేది లేదు. ప్రభుత్వ విశ్వసనీయత ఎవరు దెబ్బతీయాలని చూసినా చూస్తూ ఊరుకోం. ఎక్సైజ్ అధికారులు కూడా ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేయకుంటే ఇబ్బందులు పడతారు. అస్తవ్యస్తం చేసిన శాఖను సమగ్ర ప్రక్షాళన దిశగా ముందుకెళ్తున్నాం. ప్రభుత్వ చర్యల్ని పరీక్షిద్దామని అనుకుని బలిపశువులు కావొద్దు' అని చంద్రబాబు హెచ్చరించారు.

## మంత్రి అడ్లూరికి నాపై ఎందుకంత ఈర్ష్య..?

చేస్తున్నారని, ఆయనను రాజకీయాల్లో ప్రోత్సహించిందే తన తండ్రి వెంకటస్వామి అని చెప్పారు. ఇంకా ఆయన మాట్లాడుతూ.. 'హైదరాబాద్‌లో జరిగిన మాలల గర్జన వల్ల మాలల్లో ఐక్యత పెరిగింది. దేశంలో ఒక సామాజిక వర్గానికి చెందిన సభ అంత పెద్దగా జరగటం ఇదే మొదటిసారి. మాలల కోసం పోరాటం చేస్తుంటే కొందరు కుట్రలతో సోషల్ మీడియా వేదికగా తనను అవమానించే ప్రయత్నం చేశారు. ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 18 శాతానికి పెంచాలని తీర్మానం చేశాం, కానీ అలా జరగలేదు' అన్నారు. 'రోస్టర్ విధానంలో మాలలకు అన్యాయం జరిగింది. పోరాడితేనే ఫలితాలు వస్తాయి. దేశంలో ఇంకా కులవివక్ష ఉంది. మాల ఉద్యోగులకు వేధింపులు తప్పటం లేదు. మంత్రిగా నా పని నేను చేసుకుంటూ పోతున్నా. ఆయన నా మీద కావాలనే విమర్శలు చేస్తున్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అంశంలోనూ అనవసరంగా నా పేరు ప్రచారం చేశారు. మంత్రి అడ్లూరిని రాజకీయంగా ప్రోత్సహించింది కాకా. మంత్రి అడ్లూరిని కావాలనే నా మీద విమర్శలు చేస్తున్నారు' అని వివేక్ ఆరోపించారు. 'నాది మాల జాతి అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ నన్ను విమర్శిస్తున్నారు. నాకు మంత్రి పదవి మీద మోజు లేదు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపు కోసం కష్ట పడుతున్నాం. నేను ఇన్‌చార్జ్ అయ్యాక జూబ్లీ హిల్స్‌లో ఓటింగ్ శాతం పెరిగింది. ఒక వర్గం మీడియా కావాలనే నన్ను టార్గెట్ చేసింది. నేను నిజాయితీగా ఉన్నా. నిజాయితీగా వ్యాపారాలు చేస్తున్నా. మాలలు అంతా కలిసి ఉండాలి' అని ఆయన కోరారు.

## వడ్ల కొనుగోలుకు నిధుల గండం!

**హైదరాబాద్:** యూరియా కొరతతో అష్టకష్టాలు పడిన అన్నదాతలను మరో కష్టం వెంటాడుతున్నది. ఈ వానకాలం సీజన్‌లో సర్కారుకు ధాన్యం అమ్మే రైతులకు సకాలంలో పైసలు రావడం గగనమేనని తెలుస్తున్నది. రెండు రోజుల్లోనే ధాన్యం డబ్బులు చెల్లిస్తామని ప్రభుత్వం చెప్తున్నా, అందుకు పూర్తి భిన్నమైన పరిస్థితులే కానవస్తున్నాయి. ఎన్ని రోజులకు వస్తాయో కూడా తెలియని అయోమయం నెలకొన్నది. నిధుల గండం పొంచి ఉండటమే ఇందుకు కారణంగా కనిపిస్తున్నది. అవసరమైన నిధుల్లో కేవలం ఒక వంతు నిధులే అందుబాటులో ఉండగా, మూడోవంతు నిధుల సమీకరణకు సివిల్ సప్లయ్ ఆపసోపాలు పడుతున్నది. అప్పుల కోసం వెంపర్లాడుతున్నది. వానకాలం ధాన్యం కొనుగోళ్లను ఈ నెల 1 నుంచే ప్రారంభించినట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటికే 1205 కొనుగోలు కేంద్రాలు కూడా ప్రారంభించినట్టు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. కానీ రైతులకు చెల్లించేందుకు అవసరమైన నిధులు మాత్రం సివల్ సప్లయ్ వద్ద లేకపోవడం ఆందోళన కలిగిస్తున్నది. ఈ వానకాలం సీజన్‌లో 148 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. ఇందులో సుమారు 80 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో సుమారు 40 లక్షల టన్నులు సన్న ధాన్యం వస్తుందని అంచనా. క్వింటాకు రూ.500 చొప్పున 40 లక్షల టన్నులకు రూ.2 వేల కోట్లు అవసరం. ఈ నేపథ్యంలో ప్రస్తుతం క్వింటాకు మద్దతు ధర రూ.2,389గా ఉన్నది. దీంతో బోనస్‌తో కలిపి 80 లక్షల టన్నులకు రూ.21,112 కోట్ల నిధులు అవసరమవుతాయని సివిల్ సప్లయ్ అంచనా వేసింది. ఇందులో ప్రస్తుతం రూ.7 వేల కోట్లు మాత్రమే ఆ శాఖ వద్ద అందుబాటులో ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. ఇందులో నాబార్డ్ రూ.3,800 కోట్లు రుణం మంజూరు చేయగా, గతంలో మంజూరైన రుణాల్లో రూ.3,200 కోట్లు తీసుకునే వెసులుబాటు ఉన్నట్టు తెలిసింది. ఈ రెండూ కలిపితే రూ.7 వేల కోట్లే అందుబాటులో ఉండగా, ఇంకా రూ.14,112 కోట్ల నిధులు అవసరం కానున్నాయి.
**అప్పుల కోసం వెంపర్లాట!...** ధాన్యం కొనుగోళ్లకు రూ.14 వేల కోట్ల నిధులు తక్కువగా ఉండటంతో సివిల్ సప్లయ్ అధికారుల్లో ఆందోళన నెలకొన్నది. ఈ భారీ లోటును ఏ విధంగా భర్తీ చేయాలో తెలియక సతమతం అవుతున్నారు. సర్కారు వైపు నుంచి ఒక్క రూపాయి కూడా వచ్చే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో అలవాటు మాదిరిగా మళ్లీ అప్పుల కోసం వేట మొదలుపెట్టినట్టు తెలిసింది. అప్పుల కోసం ఎక్కడపడితే అక్కడ అడుగుతున్నట్టు సమాచారం. ఈ మేరకు ఆర్‌బీఐ నుంచి రూ.6,086 కోట్ల అప్పు కోసం ప్రయత్నాలు చేస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. అయినా ఇంకా రూ.8 వేల కోట్లు కావాల్సి ఉన్నది. మార్క్‌ఫెడ్ ద్వారా ఎన్‌సీడీసీ రుణం తీసుకునేందుకు ప్రభుత్వం అనుమతిచ్చినప్పటికీ రుణం మంజూరు కాలేదని తెలిసింది.
**అంచనాకు మించి ధాన్యం వస్తే?..** ప్రభుత్వం 80 లక్షల టన్నుల కొనుగోలుకు ప్రణాళిక రూపొందించింది. దానికి మించి ధాన్యం కొనుగోలు చేయాల్సి వస్తుందని సివిల్ సప్లయ్ అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుత ప్రణాళికకు అధనంగా 20 లక్షల టన్నులు కొనుగోలు చేయాల్సి ఉంటుందని చెప్తున్నారు. 80 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలుకే ఆపసోపాలు పడుతున్న ప్రభుత్వం.. కోటి టన్నులు కొనుగోలు చేయాల్సి వస్తే పరిస్థితి ఏమిటనే ఆందోళన వ్యక్తమవుతున్నది. రూ.21వేల కోట్లకు అదనంగా మరో రూ.5 వేల కోట్లు అవసరం కానున్నాయి. ఈ భారీ మొత్తం నిధులు సమకూర్చడం సవిల్ సప్లయ్‌కు సవాల్‌గా మారింది. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లో ధాన్యానికి డిమాండ్ పడిపోయింది. ఎగుమతులు లేక ప్రైవేటు వ్యాపారులు అధిక ధాన్యం కొనుగోలు చేసే పరిస్థితి లేదని రైస్‌మిల్లు వర్గాలు చెప్తున్నాయి. దీంతో అధిక ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే వస్తుందని అంచనా వేస్తున్నారు.
**ఉన్న పైసలు నెల రోజులకే..** ప్రస్తుతం సివిల్ సప్లయ్ వద్ద రుణాల రూపంలో ఉన్న రూ.7 వేల కోట్ల నిధులు కేవలం నెల రోజుల ధాన్యం కొనుగోలుకే సరిపోతాయి. ఈ నేపథ్యంలో నవంబర్, డిసెంబర్, జనవరి నెలల్లో కొనుగోలు చేసే ధాన్యానికి నిధులెట్ల? అనే ఆందోళన సివిల్ సప్లయ్ అధికారుల్లో వ్యక్తమవుతున్నది. ప్రస్తుతం ఉన్న రూ.7 వేల కోట్లు 30 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలుకే సరిపోతాయి. సివిల్ సప్లయ్ అంచనాల ప్రకారం అక్టోబర్‌లో 7 లక్షల టన్నులు, నవంబర్‌లో 33 లక్షలు, డిసెంబర్‌లో 27 లక్షలు, జనవరిలో 8 లక్షల టన్నుల చొప్పున ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుంది.










*వే ఫౌండేషన్ 12 వ వార్షికోత్సవం వేడుకల సందర్భంగా మహతి కళాక్షేత్రం తిరుపతిలో భారతీయ సాంస్కృతిక ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిరథమహా రథులు, విశిష్ట అతిథులు ఆత్మీయాతిథులు హాజరయ్యారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం విద్యార్థి శరత్ కుమార్ రఘుకుల తిలక రా.!రా.! జానపద సాహిత్య నృత్య ప్రదర్శనతో అందరి మనస్సులను రంజింప చేశాడు.* *తిరుపతి, (నినాదం) :*

## చీరాలలో విషాదం...

అక్కడ స్నానం చేస్తుండగా అలల తాకిడికి ఎనిమిది మంది సముద్రం లోపలికి కొట్టుకుపోయారు. ఇది గమనించిన స్థానిక మత్స్యకారులు, గజ ఈతగాళ్లు వారిని రక్షించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ముగ్గురిని రక్షించారు. కానీ మిగిలిన వారిని వారు కాపాడలేకపోయారు. గల్లంతైన కాసేపటికే ఐదుగురి మృతదేహాలు ఒడ్డుకు కొట్టుకొచ్చాయి. మృతదేహాలను చీరాల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కాగా, మరో ఇద్దరి కోసం అగ్నిమాపక, మత్స్య శాఖ అధికారులు డ్రాగన్ లైట్లతో గాలింపు చర్యలు చేపట్టారు. మరోవైపు మచిలీపట్నంలోని మంగినపూడి బీచ్‌లో ఇద్దరు కానిస్టేబుళ్లు తమ ప్రాణాలకు తెగించి నలుగురు యువకులను రక్షించారు. కపిలేశ్వరానికి చెందిన అబ్దుల్ ఆసిఫ్, ఎస్‌కే ఆర్షాద్, ఎస్‌కే సికిందర్, షరీఫ్ ఆదివారం ఉదయం మంగినపూడి బీచ్‌కు వచ్చారు. బీచ్‌లో స్నానం చేస్తుండగా అలల ఉధృతికి వారు కొట్టుకుపోయారు. ఇది గమనించిన కానిస్టేబుళ్లు నాంచారయ్య, శేఖర్ హుటాహుటిన నీటిలోకి వెళ్లి వారిని రక్షించి ఒడ్డుకు తీసుకొచ్చారు.

### బీహార్‌లో ఎన్డీయే సీట్ల పంపకాలు ఖరారు

**పాట్నా:** వచ్చే నెలలో జరుగనున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు సీట్ల పంపకాలను ఎన్డీయే ఖరారు చేసింది. మొత్తం 243 స్థానాలకుగాను బీజేపీ, జనతాదళ్ (యునైటెడ్) చెరో 101 సీట్లలో పోటీ చేయనున్నాయి. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) 29 సీట్లలో పోటీ చేయనుండగా, రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం) , హిందుస్థానీ అవామ్ మోర్చా (హెచ్ఏఎం) చెరో ఆరు సీట్లలో పోటీ చేస్తాయి. కాగా, బీహార్ ఎన్నికల ఇన్‌చార్జ్‌గా ఉన్న కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆదివారం ఈ విషయం తెలిపారు. సీట్ల కేటాయింపును ఎన్డీయే మిత్రపక్షాలు స్వాగతించాయని చెప్పారు. 'ఎన్డీయే మిత్రపక్షాలు స్నేహపూర్వక వాతావరణంలో సీట్ల పంపిణీని పూర్తి చేశాయి. ఎన్డీయే పార్టీల నేతలు, కార్యకర్తలు దీనిని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నారు. బీహార్ సిద్ధంగా ఉన్నది. ఎన్డీయే ప్రభుత్వం మళ్లీ ఏర్పడుతుంది' అని ప్రధాన్ ట్వీట్ చేశారు.

## సహా చట్టానికి సమాధి

2005లో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం సమాచార హక్కు చట్టం చేస్తే.. నేడు మోదీ అదే హక్కుకు తూట్లు పొడిచారని మండిపడ్డారు. సహా చట్టానికి దగ్గరుండి మరి సమాధి కట్టారని విమర్శించారు. ప్రధాని మోదీ గద్దెనెక్కిన నాటి నుంచే సహా చట్టంపై పగబట్టారని వైఎస్ షర్మిల అన్నారు. సవరణల పేరుతో సమాచార హక్కు చట్టం..ను మేడిపండు చందంగా మార్చారని మండిపడ్డారు. వ్యక్తిగత సమాచారం సవరణ ముసుగులో మోదీ కో అవినీతి బయట పడకుండా సవరించుకున్నారని అన్నారు. ఓట్ల చోరీ లాంటి దొంగపనులను వెలుగులోకి రానివ్వకుండా సమాచార హక్కు చట్టం..ను కట్టడి చేశారని విమర్శించారు. స్వయం ప్రతిపత్తిగా పని చేయకుండా సంకెళ్లు వేశారన్నారు. కేంద్ర సమాచార కమిషన్ కి చీఫ్ లేరు. కనీసం పూర్తిస్థాయిలో సభ్యుల నియామకం కూడా జరగలేదు. 2024 నాటికి దేశంలో ఉన్న 29 కమిషన్లలో పౌరులు పెట్టుకున్న 4 లక్షల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయంటే సమాచార హక్కు చట్టం.. ని ఎలా బంధిం చారో అర్థమైతుందని మండిపడ్డారు. 2019 సవరణలను వెంటనే రద్దు చేయాలని సమాచార హక్కు చట్టం.. 20వ వార్షికోత్సవ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కమిషన్ పదవి కాలాన్ని 5 ఏళ్లుగా మళ్లీ నిర్ణయిం చాలన్నారు. సమాచార కమిషనర్లు స్వయం ప్రతిపత్తి వ్యవస్థగా పనిచేసే స్వేచ్ఛను పునరుద్ధరించాలన్నారు. కమీషన్‌లో ఇద్దరు కాదు పూర్తి స్థాయిలో 11 మంది కమిష నర్ల నియామకం జరగాలని డిమాండ్ చేశారు. విషయాన్ని వెలుగులోకి తెచ్చిన విజిల్ బ్లోయర్ల ప్రొటెక్షన్ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని.. వారికి రక్షణ కల్పించాలని కోరారు. జర్నలిస్టులు, మహిళలు, విద్యావేత్తలతో పాటు కమిషన్ లో అన్నివర్గాల ప్రతినిధులను నియమించాలన్నారు.

## విశాఖలో లోకేశ్ పర్యటన

కేబుల్ కనెక్టివిటీ మెరుగుపడనుంది. ఈ కార్యక్రమంలో సిఫీ ఛైర్మన్ రాజు వేగేశ్న, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్స్ హర్షా రామ్, రాజేష్ తిరుమల రాజు, సిఫీ అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ చెన్నకేశవ్‌తోపాటు ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, పెన్మత్స విష్ణుకుమార్ రాజు, పి.గణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, గంటా రవితేజ, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, ఐటీసీ అండ్ ఈ సెక్రటరీ కాటంనేని భాస్కర్, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్, విశాఖ కలెక్టర్ హరేంద్రప్రసాద్ తదితర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### రుషికొండ భవనాలను ఎలా వినియోగిద్దాం?

ఈ మేరకు టూరిజం అథారిటీ సీఈవో ఆమ్రపాలి తెలిపారు. సూచనలను rushikonda@aptdc.inకు మెయిల్ చేయాలని పర్యాటక శాఖ సూచించింది. ఈనెల 17న జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆమ్రపాలి తెలిపారు. ఆయా సంస్థలు కూడా సూచనలు చేయొచ్చన్నారు. పౌరులు, సంస్థల సూచనలపై మంత్రుల బృందం సమీక్షిస్తుందని చెప్పారు. మంత్రుల బృందం సమీక్ష తర్వాత ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుందని ఆమ్రపాలి పేర్కొన్నారు.

## ఫలించిన చర్చలు..



మాట్లాడినా వారు ఆందోళన విరమించలేదు. దీంతో అధికారులు అక్కడినుంచి వెనుదిరిగారు. మత్స్యకారుల ఆందోళన నేపథ్యంలో హైవేపై కిలోమీటర్ల మేర భారీగా వాహనాలు నిలిచిపోయాయి. దీంతో జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా రంగంలోకి దిగారు. మత్స్యకారుల దగ్గరకు వెళ్లి చర్చలు జరిపారు. మత్స్యకారులు తమ సమస్యల్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈనెల 15వ తేదీన రాజయ్యపేట మత్స్యకారులతో చర్చిస్తామని ఆయన హామీ ఇచ్చారు. స్థానిక పోలీస్ అధికారుల పనితీరును పరిశీలన జరుపుతామని ఎస్పీ అన్నారు. కలెక్టర్, ఎస్పీ హామీల నేపథ్యంలో మత్స్యకారులు ఆందోళన విరమించారు.

### మద్యం మత్తులో కానిస్టేబుల్ హల్‌చల్.. పోలీసులకు అప్పగింత..!

కొండాపూర్ : మద్యం మత్తులో కానిస్టేబుల్ హల్‌చల్ చేశాడు. ఆదివారం రాత్రి చందానగర్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది. మియాపూర్ పోలీస్ స్టేషన్ లో కోర్టు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.రాఘవేందర్ మద్యం సేవించి కారు నడుపుతూ.. మరో కారుని ఢీకొట్టాడు. అంతటితో ఆగకుండా సదరు వాహనదారులను దుర్భషలాడుతూ వారి పైకి దాడి చేసేందుకు వెళ్ళాడు. మద్యం మత్తులో ఉన్న ఆతడు తాను పోలీసునంటూ వాళ్లను బెదిరించాడు. అటుగా వెళ్తున్న వాహనదారులు రాఘవేందర్‌ను అడ్డుకుని పోలీసులకు అప్పగించినట్టు సమాచారం.

## మహిళల ప్రాణాలతో.. చెలగాటమాడుతున్న సింగరేణి వైద్యులు

**మహిళా డాక్టర్స్‌ను ఏర్పాటు చేయాలని అక్షర మహిళా మండలి డిమాండ్**



**మణుగూరు అక్టోబర్ 12** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరుమండలంలో సింగరేణి కాలరీస్ వైద్యశాలలో మహిళా వైద్యురాలు లేక సింగరేణిఉద్యోగ మహిళా సభ్యులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారని రేణుక చౌదరి అక్షరమహిళా మండలి సంఘం తీవ్రస్థాయిలో ఆరోపించారు. ఆదివారం మణుగూరు అక్షర మహిళా మండలి కార్యాలయంలో పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో వారు వివరాలు వెల్లడిస్తూ....... సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగి వినయ్ భార్య గర్భవతిగా ఉండి షుగర్ వ్యాధితో బాధపడుతుండగా సరైన వైద్య సేవలు అందక ఆమె మృతి చెందినట్లు వారు పేర్కొన్నారు. సింగరేణిలో పనిచేస్తున్న ఎర్రపు వినయ్ కుమార్ సివిల్ డిపార్ట్మెంట్లో జనరల్ అసిస్టెంట్ గా విధులునిర్వహిస్తున్నాడు. ఆయన భార్య స్వాతి 9 నెలలు ప్రెగ్నెన్సీ ఆ టైంలో షుగర్ వ్యాధి వచ్చిందని వైద్యులు ప్రతిరోజు ఇన్సులిన్ వేసుకోవాలని సింగరేణి వైద్యశాలలో ఆమెకు సూచించినట్లు వారు పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీ కి సింగరేణి వైద్యశాలలో గైనకాలజిస్టు వైద్యులు లేకపోవడంతో ఆమెకి సరైన వైద్యం అందకపోవడంతో పరిస్థితి విషమించడంతో ఆమెను కొత్తగూడెం సింగరేణి ప్రధాన వైద్యశాలకు కి తరలించడం జరిగిందని వారు పేర్కొన్నారు. అక్కడ సింగరేణి వైద్యుల సూచనల మేరకు ప్రైవేటు వైద్యశాలకు వెళ్లగా వారు ఎం ఎస్ టి బేబీ హార్ట్ బీట్ టెస్ట్ చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. అక్కడస్కానింగ్ రిపోర్టులో బేబీ హార్ట్ బీట్ లేదు బేబీ గర్భం లోపల చనిపోయిందని ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లోళ్లు రిపోర్ట్ ఇచ్చారని వారు పేర్కొన్నారు. సింగరేణిలో గైనకాలజిస్ట్ డాక్టర్ లేకపోవడం వల్ల 9 నెలల నిండు గర్భిణి ఒక బేబీని కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అక్షర మహిళా మండల అధ్యక్షురాలు పూనెం సరోజ, ఎండి షబానా, కోరి శ్యామల, రెడ్డి బోయిన సౌజన్య, రెడ్డి బోయిన రేణుక తదితరులు పాల్గొన్నారు.

## టపాసుల దుకాణాలకు.. అనుమతులు తప్పనిసరి

**సిపి సాయి చైతన్య**



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 12** :దీపావళి పండుగ సందర్భంగా నిజామాబాద్ పోలీసకమిషనరేటు పరిధిలో తాత్కాలిక టపాకాయలదుకాణాలు నెలకొల్పేవారు సంబంధిత డివిజినల్ పోలీస్‌అధికారి కార్యాలయం నుంచి దరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలని సీపీ సాయి చైతన్య ఆదివారం ఒకప్రకటన లో తెలిపారు. ఇందుకు సంబంధించిన ఇతరసమాచారం కోసం సంబంధిత డివిజనల్ స్థాయి అధికారిని సంప్రదించాలని సూచించారు. సంబంధిత డివిజినల్ పోలీస్ అధికారి నుంచి అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలను నెలకొల్పినట్లయితే వారిపై ఎక్స్ ప్లోజివ్ యాక్టు - 1884 రూల్స్ 1933 సవరణ 2008 ప్రకారంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సైకిలిస్టును తప్పించబోయి డివైడర్‌ను ఢీకొన్న బైక్

**ఒకరు మృతి, మరొకరి పరిస్థితి విషమం**

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 12**



: సైకిల్ పై వస్తున్న వ్యక్తిని తప్పించబోయిన బైక్ డివైడర్ ను ఢీకొని ఒకరు మృతి చెందగా మరొకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు 3వ టౌన్ ఎస్సై హరిబాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం శనివారం రాత్రి దుర్భాబాధి రోడ్డు లోని శివాజీ చౌక్ నుండి కృష్ణ మందిర్ వైపు పల్సర్ బైక్ పై ప్రశాంత్, సందీప్ లు వెళ్తుండగా ఎదురుగా సైకిల్ పై వస్తున్న వ్యక్తి ని తప్పించబోయి పక్కనే ఉన్న డి వైడర్ ను ఢీకొట్టారు. దీంతో ఇద్దరిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రశాంత్ మృతి చెందగా సందీప్ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నాడు. మృతుడు తండ్రి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు 3వ టౌన్ ఎస్సై హరిబాబు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# అభివృద్ధి-సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

### ఏదులాపురం మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 12** పేద ప్రజల అభివృద్ధి,సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ఎజెండా అని రాష్ట్ర రెవెన్యూ,సమాచార, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిఅన్నారు. ఆదివారం మంత్రి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ఏదులాపురం మున్సిపాలిటీలోని చిన్న వెంకటగిరి ప్రాంతంలో ఖమ్మం-కోదాడ ఆర్ అండ్ బి రోడ్డు నుంచి జీం2 కాలనీ వరకు ప్రతిపాదించిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా దీవెనలతో ఏర్పడిన ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గత 21 నెలల్లో 12.47 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.మున్సిపాలిటీలో అంతర్గత సీసీ రోడ్లకు ?1.53 కోట్లు, మినీ స్టేడియం నిర్మాణానికి 2.65 కోట్లు, తాగునీటి సరఫరా మెరుగుపరచడానికి 10 లక్షలు ఖర్చు చేసినట్లు చెప్పారు. అలాగే, వెంకటగిరి-గుదిమల్ల రహదారి పనులకు 2.04 కోట్లు, ప్రకాష్‌నగర్ బ్రిడ్జ్-ఇందిరమ్మ కాలనీ రహదారికి 2.50 కోట్లు, జంగాల కాలనీ కనెక్టివిటీ రోడ్డుకు 1.32 కోట్లు మంజూరు చేశామని వివరించారు.గత ప్రభుత్వం భారీ అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆర్థికంగా నష్టపరిచినప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం సాకులు చెప్పకుండా హామీలను అమలు చేస్తోందన్నారు.ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం సరఫరా, అలాగే 17 లక్షల కొత్త రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాలు అమలవుతున్నాయని తెలిపారు.రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ?21 వేల కోట్ల రుణమాఫీ, సన్న వడ్లకు క్వింటాల్‌కు 500 బోనస్, రైతు పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేలుగా పెంపు, కేవలం తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్లు జమ చేసినట్లు వివరించారు. విద్యార్థుల డైట్ ఛార్జీలు 40% పెంచి, కాస్మోటిక్ ఛార్జీలు 200% పెంచినట్లు చెప్పారు.మాజీ ప్రభుత్వ హయాంలో రెండు పడకగదుల ఇళ్ల పేరుతో ప్రజల ఆశలు వమ్మయ్యాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వ మొదటి సంవత్సరంలోనే రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు, ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున మంజూరు చేశామని, ఏదులాపురంలో మొదటి విడతలో 80 ఇండ్లు కేటాయించినట్లు తెలిపారు.అర్హులైన పేదలందరికీ మూడు విడతల్లో రాజకీయాలకు అతీతంగా ఇండ్లు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. పెండింగ్‌లో ఉన్న ఇళ్లను పూర్తి చేసి త్వరగా పేదలకు అందజేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 1.71 కోట్లతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసినట్లు, దీని వల్ల ఇందిరమ్మ కాలనీలోని వందలాది కుటుంబాలకు ఖమ్మం%-%కోదాడ రోడ్డుతో కనెక్టివిటీ లభిస్తుందని చెప్పారు. మంత్రి సహకారంతో కొత్త మున్సిపాలిటీలకు అవసరమైన డ్రైనేజీ, తాగునీరు, అంతర్గత రోడ్ల అభివృద్ధి చర్యలు కొనసాగుతాయని తెలిపారు. తరువాత మంత్రి, కలెక్టర్ కలిసి పూర్తికాని ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, మున్సిపల్ కమిషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## టీటీడీ ఆలయ నిర్మాణంతో ఖమ్మం జిల్లాకు నూతన శోభ





**టీటీడీ దేవస్థానం నిర్మాణం పూర్తయితే జిల్లా ఆధ్యాత్మికంగా మరింత అభివృద్ధి**

**ఖమ్మంలో తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి అనువైన స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్** కొత్తగా నిర్మించనున్నతిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయ నిర్మాణంపూర్తయితే ఖమ్మం జిల్లా ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా మరింతఅభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నూతనంగా శ్రీవెంకటేశ్వరస్వామి వారి ఆలయ నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వంఆదేశాల మేరకు కావలసిన స్థలాల సేకరణ కోసం ఆదివారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. దేవాలయంకు సరిపడ అనువైన భూమి కోసం అధికారులతో కలిసి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. నగరంలోని 15వ డివిజన్ కొత్తగూడెం, అల్లీపురం లోని ప్రభుత్వ భూములు, అత్యంత ప్రాధాన్యత కలిగిన స్థలాల సేకరణ సాధ్యాసాధ్యాలపై మ్యాప్ లను పరిశీలన చేసి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయ నిర్మాణం కోసం పలు స్థలాల ప్రతిపాదనలు పరిశీలించామన్నారు. టీటీడీ దేవస్థానం ప్రాశస్త్య ప్రమాణాలకు అనుగుణంగా రహదారి సామీప్యత, ఆలయంతో పాటు ఎక్కువ సంఖ్యలో వసతి గృహాల ఏర్పాటు అనుకూలత ఆధారంగా రెండు, మూడు స్థలాలకు ప్రాధాన్యత ఇచ్చామని అన్నారు. టీటీడీ అధికారులు, స్తపతి, పండితులు ఖమ్మం నగరానికి వచ్చి ప్రతిపాదిత స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆలయంకు అనువైన భూమిని ఖరారు చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమీక్ష సమావేశం తప్ప... చర్యలు శూన్యం

**అభివృద్ధి పేర్లతో రహదారిపైనే గుంతలు**

**పని అయిపోయినా.. గుంతలు పూడ్చడంలో అధికారుల నిర్లక్ష్యం**



**ఖమ్మం, అక్టోబర్** అభివృద్ధి పేరుతో రహదారి వెంబడి పెద్దపెద్ద గుంతలు తీసి, పనులు పూర్తయిన దాన్లో మట్టి నింపటంలోకార్పొరేషన్ అధికారులు అధికారుల నిర్లక్ష్యానికి దర్పణం పడుతుంది.కార్పొరేషన్ అధికారులు కింద స్థాయి సిబ్బంది చేసే పనులపై పర్యవేక్షణలేకుండా కేవలం సమీక్ష సమావేశాలకు పరిమితం అవుతున్నారనివిమర్శలు వస్తున్నాయి.. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని నాలుగో డివిజన్లోమిషన్ భగిరిద పైపు లీకై నీరు వృధాగా పోతుంది. దీంతో స్థానికకార్పొరేటర్ కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లాడు. కాగా పైప్ లైన్ మన్మతుల కోసం రహదారి వెంబడి మూడు వారాల క్రితం మరమ్మత్తు చేశారు. కానీ మరమ్మతులు చేసిన తర్వాత తీసిన గుంతలను అధికారులు పోల్చకుండా వదిలేశారు. దీంతో ఆ డివిజన్లో ఉన్న పాదచారులు, ద్విచక్ర వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. దీనిలో భాగంగా గత రాత్రి ఒక వాహనదారుడు తీసిన గుంతల మట్టి దెబ్బల పైకి పొరపాటున ఎక్కించాడు. దీంతో వాహనదారుడు గుంతులోకి పడిపోకుండా అటుగా వెళుతున్న పాదచారులు రక్షించారు . ఈ విధంగా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఆయా డివిజన్లో వివిధ అభివృద్ధి పనుల కోసం గుంతలు తీసి, మరలా పూడ్చకుండా వదిలివేయటం అధికారుల నిర్లక్ష్యానికి కారణమని ప్రజలు భావిస్తున్నారు. ఖమ్మం నగర అభివృద్ధి పనులపై స్వయంగా జిల్లా కలెక్టర్ సిబ్బందితో సమావేశం నిర్వహించిన వారి పనితీరులో మార్పు రావడం లేదు. అలాంటి వారిని గుర్తించి శాఖ పరిమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డుల పంపిణీ



**చింతపల్లి, అక్టోబర్ 12(నినాదం):** మండలంలోని గొడుకొండ్ల, వెంకటేశ్వర నగర్, లలో మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను పంపిణీ చేసిన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, కేతావత్ భిల్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ నాయకులు, విద్యాసాగర్ రావు, కొండూరు శ్రీనివాస్, బాదేపల్లి పులిరాజ్, మల్లోజు జగన్,నిరంజన్, జిట్టే జగన్, వెంకటయ్య, శ్రీను, రామకృష్ణ, పల్లేటి కృష్ణ, అబ్బయ్య, ఈదయ్య, శంకర్, పడకండి రవి, పరమేష్, నరేష్, శివ, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఓ రాజకీయ కుట్ర

**చైతన్యమైన దళితుల మధ్య రిజర్వేషన్ల పేరుతో వర్గపోరుకు నాంది**

**మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్**




**ఖమ్మం, అక్టోబర్** ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల ఐక్యతపైదేశవ్యాప్త చరిత్ర లోనే అతి పెద్ద రాజకీయ కుట్ర జరిగిందని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు అండ్ రాక్స్ డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలోడాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ మాట్లాడుతూ... దళితులకు రిజర్వేషన్ పేరుతోపడేసే ఎంగిలి మెతుకుల్లోనేనా వర్గీకరణ పేరుతో వాటాలు, సామాజికన్యాయం ? మిగతా వాటికి అక్కర్లేదా? రేవంత్ రెడ్డి, చంద్రబాబుఅనుభవించే ముఖ్యమంత్రి పదవికి సామాజిక న్యాయం అక్కర్లేదా..? వారుజనాభా దామాషా ప్రకారం ముఖ్యమంత్రి పదవులను ఇచ్చేస్తారు అనిప్రశ్నించారు..? ఎస్సీ వర్గీకరణను శాంపుల్ గా పంజాబ్, హర్యానాలోమొట్టమొదటిగా ఈ దేశంలో చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే. బీజంకాంగ్రెస్ పార్టీ వేస్తే దీన్ని ప్రధాని మోడీ దేశం మొత్తం చేశాడని విమర్శించారు. శాస్త్రీయతలేని రాష్ట్ర జనాభా లెక్కలతో ఎస్సీ రిజర్వేషన్ వల్ల వందలో నలుగురికే బెనిఫిట్ జరుగుతోందని, ఈ వందలో నలుగురికి ఇచ్చే ఈ ఫలాలను దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారు మోడీ జీ అని నిలదీశారు. అలాగే ఈ నాలుగు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ ఉప-కులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలాపంచుతారు..? ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నించి నిలదీశారు. తెలంగాణ, ఆంధ్ర ముఖ్యమంత్రులు రేవంత్, చంద్రబాబు మాల సామాజిక వర్గంపై కుట్రపన్ని అణిచి వేస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా, ఇక చేసేదేముందని అనుకోకండి, ప్రజల తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందేనన్నారు. తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తా ఉంటే మాల ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం, ఘోర అన్యాయం అన్నారు. చెంచా గిరికి అలవాటు పడ్డ మాల నాయకులు, రాజకీయ పార్టీలకు విశ్వాసంగా ఉన్నారే తప్ప, జాతి పట్ల విశ్వాసంగా లేరన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. రిజర్వేషన్లు బెనిఫిట్ పొందిన మాల ఉద్యోగులరా.. మాల జాతిని తొక్కేస్తా ఉన్నారు. ఇకనైనా కళ్ళు తెరిచి బయటకు రండి, మా ఈ పోరాటానికి మద్దతు ఇవ్వండని గొంతెత్తారు. తెలుగు రాష్ట్రాల్లో మాల సామాజికవర్గం పూర్తిగా ఉనికిని కోల్పోయామని, శాంతియుత పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కామ ప్రభాకర్ రావు, బల్లెం లక్ష్మణ్, మిరియాల బాలశౌరి, తోట దుర్గాప్రసాద్, కనికెళ్ళ నాని, నెల్లి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని పరామర్శించిన మంత్రి, ఎమ్మెల్యే



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 12** : నిజామాబాద్ రూరల్ఎమ్మెల్యే డా.రేకులపల్లి భూపతి రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివేవిక్ వెంకట స్వామి, వర్ధన్న పేట్ ఎమ్మెల్యే నాగరాజు ఆదివారంపరామర్శించారు.గత నెల 29న భూపతి రెడ్డి మాతృమూర్తి రేకులపల్లి లక్ష్మీనర్సమ్మ మృతిచెందిన విషయం తెలిసిందే. ఆదివారం నగరంలోని కంఠేశ్వర్‌బైపాస్ లోగల నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో మంత్రివివేక్ వెంకట స్వామి,వర్ధన్న పేట్ ఎమ్మెల్యే నాగ రాజు భూపతి రెడ్డిని,ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతినితెలియజేశారు. భూపతి రెడ్డి మాతృమూర్తికి పూలమాల వేసి నివాళులుఅర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కో ఆపరేటివ్ యూనియన్‌చైర్మన్, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్,పీసీసీ అధికార ప్రతినిధి వేణుయాదవ్,డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులుభోజన్న, ఉమ్మాజీ నరేష్,ఎ ఎం సీ భాగరెడ్డి, మాజీ సర్పంచ్ [illegible], నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## న్యూరో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభించిన ఎమ్మెల్యే ధన్‌పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 12** :నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మరో నూతనభాస్కర న్యూరో ఫిజీషియన్ సూపర్ స్పెషాలిటీఆసుపత్రి ఆదివారం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేధన్పాల్ సూర్య నారాయణ గుప్తా ప్రారంభించారు.ఈ సందర్భంగా న్యూరో ఫిజీషియన్ డాక్టర్ గడ్డంబాలస్వామి రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ మూర్ఛ, పెరాలసిస్, ఫిట్స్, నరాల బలహీనత వంటి వ్యాధులకు సరైన చికిత్స అందించడం జరుగుతుందని అన్నారు. ఆధునాతన టెక్నాలజీని ఉపయోగించి నరాల వ్యాధుల సమస్యలను తగ్గించడం జరుగుతుందని అందుకే నిజామాబాద్ జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకే నూతన ఆసుపత్రిని ప్రారంభించామని అన్నారు.

# నాందేవ్ మహరాజ్ అడుగుజాడలో నడవాలి





**ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ**

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 12** : సంత్ శిరోమణి సద్గురుశ్రీ నాందేవ్ మహరాజ్ అడుగుజాడలో ప్రతి ఒక్కరూ నడవాలని ఎమ్మెల్యేధన్ పా ల్ సూర్యనారాయణ అన్నారు. ఆదివారం వినాయక్ నగర్ లోనిమహా వీరుల ప్రాంగణంలో నిర్వహించిన సంత్ శిరోమణి సద్గురు శ్రీనాందేవ్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఆయన పాల్గొనివిగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాందేవ్‌మహారాజ్ గారు 700 సంవత్సరాల క్రితం మేరు కులస్తులు ఐక్యత కోసం పోరాడిన మహనీయుడన్నారు. ఆయన బోధనలు నేటి తరానికి కూడా ఎంతో ప్రేరణనిస్తాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి మేరు కులస్తులు విగ్రహ ప్రతిష్ఠాపన పాల్గొనడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పోల్కం గంగాకిషన్ , బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి,ఈశ్వర్ నామ్ దేవ్ రావు, జిల్లా మేరు సంఘం అధ్యక్షులు సోమ హన్మంతరావు, ప్రధాన కార్యదర్శి కొట్టూరు దేవదాస్, కోశాధికారి కొట్టూరు చంద్రకాంత్ ,నగర మేరు సంఘం అధ్యక్షులు మంతెన దశరత్ , ప్రధాన కార్యదర్శి దర్శస్తు గంగాధర్, కోశాధికారి యెన్ను సుదర్శన్ ,ఉపాధ్యక్షులు గట్ల సత్యం, సంయుక్త కార్యదర్శి రెబ్బ ఆనంద్, రాయి మోహన్, మాడిశెట్టి లక్ష్మణ్, మేరు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోటగల్లి మాల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ





**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 12** : నిజామాబాద్ నగరంలోని కోటగల్లి మాల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. సంఘానికి చెందిన 70 మంది సభ్యులు బోనాలు ఎత్తి అమ్మవారి మందిరాలకు తరలివెళ్లారు. ముందుగా మాల సంఘం నుంచి పెద్ద బజారులోని పోతలింగయ్య గుడికి తర్వాత మైసమ్మ గుడి నుంచి పోచమ్మ గుడికి బోనాలు ఊరేగించి అక్కడ మేకను బలి ఇచ్చారు. ఈ సందర్భంగా మాల సంఘం గౌరవ అధ్యక్షులు సక్కి సతీష్ మాట్లాడుతూ వర్షాలు సకాలంలో కురిసి పంటలు చేతికివచ్చి రైతులు రైతు కుటుంబాలు ఇతర సమాజంలోని ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకుంటూ ఈ బోనాల పండుగ నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కోట గల్లి మాల సంఘం ముఖ్య సలహాదారులు సుంకరి లక్ష్మీనారాయణ, చెక్క సాగర్, సాదు నారాయణ, అధ్యక్షులు సక్కి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి బేగరి రాములు, నాయకులు నల్ల రాజారావు, నల్ల ప్రసాద్, ఆసాది రాజలింగం, సుంకరి అబ్బయ్య, తాటి పోచయ్య పుట్ట బాలయ్య, సక్కి శ్రావణ్, సుంకరి పృథ్వీ, సాధు సచిన్, జిట్టా సన్నీ, సాధు రాజేష్, సక్కి రఘు, సక్కి సంపత్, సక్కి వేణు, సాధు వినోద్, సాదు లవన్, సాదు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**చింతపల్లి, అక్టోబర్** మండలం వి టి.నగర్‌లోని జె పి. మహల్‌లో ఆదివారం జరిగినసత్యనారాయణ గౌడ్ , వైష్ణవి ల వివాహ వేడుకల్లోబిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీదేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధూ వరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి, కేతావత్ బిల్యా నాయక్, కురుమేడు మాజీ ఎంపిటిసి కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్, ఉజ్జిని విద్యాసాగర్ రావు, వింజమూరు రవి, పులి రాజు, జగదీష్ పాల్గొన్నారు.

# నేనే రాజు నేనే మంత్రి ......

◆ తనకు తానే జాతీయ అధ్యక్షుడిగా ప్రకటించుకున్న కృష్ణారెడ్డి ◆ డీజేఎఫ్ ఏ ఒక్కరి సొత్తు కాదు జర్నలిస్టుల అందరిది
◆ డిజేఎఫ్ పేరును దుర్వినియోగం చేస్తే సహించేదిలేదు ◆ డిజేఎఫ్ వ్యవస్థాపక నేతల స్పష్టీకరణ




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అనేది జర్నలిస్టుల అందరి ఆస్తి అని , ఏ ఒక్కరి సొత్తు కాదని డి జె ఎఫ్ వ్యవస్థాపక నేతలు పేర్కొన్నారు. ప్రజల కష్ట సుఖాలను, వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు చిన్న పత్రికల ద్వారా అందించడం కోసం, మహోన్నత ఆశయాలతో జర్నలిస్టుల ఆత్మగౌరవం కోసం 2021 వ సంవత్సరంలో (డి జే ఎఫ్) డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ స్థాపించి తాత్కాలిక రాష్ట్ర అధ్యక్షుడిగా వ్యవస్థాపక సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా మానసాని కృష్ణారెడ్డి ని నియమిస్తే నేనే రాజు నేనే మంత్రి అన్నట్లుగా తనకు తానే జాతీయ అధ్యక్షుడిగా ప్రకటించుకుని సంఘానికి వ్యతిరేకంగా అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న మానసాని కృష్ణారెడ్డిని తన పదవి నుంచి తొలగిస్తున్నట్లు,డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పేరును దుర్వినియోగం చేసే వ్యక్తులపై చర్యలుంటాయని ఆ సంఘం వ్యవస్థాపక సభ్యులు స్పష్టం చేశారు. ఆదివారం పెద్దపల్లి ప్రెస్ క్లబులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, డిజెఎఫ్ స్థాపించే సమయంలో వ్యవస్థాపక సభ్యులందరం కలిసి ఏకగ్రీవంగా మానసాని క్రిష్టారెడ్డి అనేవ్యక్తిని రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడం జరిగిందని, అయితే సంఘ నిబంధనలకు విరుద్ధంగా, వ్యవస్థాపక సభ్యులకు సమాచారం తెలపకుండా తనను తాను జాతీయాధ్యక్షుడిగా ప్రకటించుకోవడం జరిగిందని వివరించారు. దీంతో అతడిని పదివి నుండి తొలగించినట్లు పేర్కొన్నారు. జర్నలిస్టుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తూ 7000 పైచిలుకు సభ్యత్వాలు గల డీజేఎఫ్ సంఘాన్ని 300 సభ్యత్వాలకు తీసుకువచ్చి స్వార్థ ప్రయోజనాల కోసం అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతు ఏకపక్ష నిర్ణయాలతో ప్రతిష్టను దిగజార్చేలా ఇకపై డిజేఎఫ్ పేరుతో ఎక్కడైనా కార్యక్రమాలు చేపడితే సహించేదిలేదని హెచ్చరించారు. ప్రస్తుతం ఉన్న రాష్ట్ర, జాతీయ కమిటీలు అన్నింటిని రద్దు చేసినట్లు తెలిపిన వారు జిల్లాల కమిటీల అనంతరం నూతన రాష్ట్రఅధ్యక్షుడి నియామకం ఉంటుందని స్పష్టం చేశారు. నూతన కమిటీలు పూర్తయ్యే వరకు రాష్ట్ర కన్వీనరుగా ఏనుగు మల్లారెడ్డి, కోకన్వీనరుగా శ్రీనివాసరావు జాదవ్, జిల్లా కన్వీనరుగా నారమల్ల విజయ్ కుమార్, కోకన్వీనరుగా అరికిల్ల జయకుమార్ తాత్కాలిక బాధ్యతల్లో కొనసాగుతారన్నారు. ఈ సమావేశంలో డిజేఎఫ్ వ్యవస్థాపక ఉపాధ్యక్షులు బీరం తేజోమూర్తి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు జాదవ్, సంయుక్త కార్యదర్శి మాసం రత్నాకర్, కోశాధికారి ఏనుగు మల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులు నీలాల శ్రీనివాస్, నారమల్ల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆఖరి మజిలికి ముక్తిఆశ్రమ్...

◆ పేదోడికి అండగా పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ◆ కడసారి చూపు నుంచి కర్మకాండ వరకు ముక్తీఆశ్రమ్‌లోనే ◆ బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శ



**రామగిరి, అక్టోబర్ 12(ది క్రైమ్ న్యూస్):-** అద్దె ఇంట్లో ఉంటూ ఆఖరి మజిలీకి అష్టకష్టాలు పడే పేదోడికి ముక్తి ఆశ్రమం భరోసా ఇస్తోంది. అద్దె ఇంట్లో ఉంటున్న కుటుంబంలో ఎవరైనా చనిపోతే అంతిమ కార్యక్రమం ఆ అద్దె ఇంట్లో నిర్వహించ చేందుకు ఇంటి యజమానులు అడ్డుకుంటుంటం సమాజంలో జరుగుతూనే ఉన్నాయి. ఒకరు చనిపోతే గౌరవించాల్సిన పరిస్థితులు ఉన్నా కట్టుబాట్లు, ఆచారాల పేరుతో పేదోడిని ఇబ్బందులకు గురి చేసిన సందర్భాలు ఉన్నాయి. నియోజకవర్గంలో ఎంతో మంది పేదలు తమ కుటుంబ సబ్యుడు చనిపోతే అద్దె ఇంట్లో ఉంటలేక చివరకు పార్థివ దేహాన్ని రోడ్డుపైనే ఉంచిన సందర్భాలు అనేక ఉన్నాయి. పేదోడి ఆఖరి మజిలీకి కుటుంబ సభ్యులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పుట్ట లింగమ్మ చారిటబుల్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని బస్ డిపో సమీపంలో ముక్తి ఆశ్రమం నిర్మించారు. అద్దె ఇంట్లో ఉంటూ ఎవరైన చనిపోతే వారి అంతిమ సంస్కారాలతో పాటు కర్మకాండ పూర్తి చేసుకునే వరకు ఈ ముక్తి ఆశ్రమంలో ఉండి చేసుకునే విధంగా సదుపాయాలు కల్పించారు. ఈ మేరకు మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన అందె జనార్ధన్ ఓ ఇంట్లో కిరాయి ఉంటున్నారు. ఈ క్రమంలో అందే జనార్ధన్ మరణించగా అద్దె ఇంట్లో కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇంటి యజమాని అంగీకరించలేదు. దీంతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ముక్తి ఆశ్రమంలో వారి అంతిమ కార్యక్రమం చేసుకుంటున్నారు. ఆదివారం జనార్ధన్ కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ముక్తి ఆశ్రమం మీలాంటి పేదోళ్ల కోసమే ఏర్పాటు చేశామని, పేదోడి ఆఖరి మజిలీలో ఎలాంటి ఇబ్బందులు రాకూడనే ఆలోచనతో ముక్తీ ఆశ్రమ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు.

# ఉచిత ఆయుర్వేద నాచురోపతి వైద్య శిబిరం విజయవంతం

- కీళ్ల నొప్పులు, వెన్నెముక సమస్యలను ప్రకృతి, ఆయుర్వేదతో పరిష్కారం
- వైద్య శిబిరంలో ఉచితంగా మందుల పంపిణీ - డా.శరణ్య యాదవ్, డా.శ్రీనివాస్





**రామగిరి, అక్టోబర్ 12(ది క్రైమ్ న్యూస్):-** ప్రకృతి చికిత్సలయం పంచగవ్య ఆయుర్వేద యోగ వెల్నెస్ సెంటర్ ఆర్వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆచార్య రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద నాచురోపతి వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ శిబిరంలో ప్రసిద్ధ ప్రకృతి వైద్య నిపుణులు డా. శ్రీనివాస్, డా. శరణ్య యాదవ్‌లు పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య సలహాలు, పరీక్షలు చేసిన అనంతరం ఉంచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఇందులో కీళ్లవాతం, మోకాళ్ళ నొప్పులు, వెన్నుపూస సమస్యలు, మెడ నొప్పి, నడుము నొప్పి, భుజనొప్పి, సయాటీకా మొదలైన అనేక దీర్ఘకాలిక వ్యాధులకు సహజ వైద్య పద్ధతుల ద్వారా చికిత్సలు అందించ డమైంది. ఈ సందర్భంగా డా. శరణ్య యాదవ్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో జీవనశైలి వల్ల కలిగే అనేక ఆరోగ్య సమస్యలకు ప్రకృతి ,ఆయుర్వేద చికిత్సలు అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తున్నాయి. సరైన ఆహారం, వ్యాయామం, యోగా, ధ్యానం వంట ి ప్రకృతి ఆధారిత మార్గాల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అని తెలిపారు. శిబిరంలో పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై వైద్య సేవలు పొందారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు వాలంటీర్లు, సిబ్బందికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం ఈ శిబిరం ప్రధాన లక్ష్యంగా సాగింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై వైద్య సేవలు పొందారు.

# భారత జాతీయ హాకీ అసోసియేషన్ శతాబ్ది వేడుకలు

- జిల్లాస్థాయి హాకీ మ్యాచ్‌లు - పెద్దపల్లి జిల్లా హాకీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ముఖేష్ కుమార్

**రామగిరి, అక్టోబర్ 12(ది క్రైమ్ న్యూస్):-** భారత జాతీయ హాకీ అసోసియేషన్ స్థాపనకు వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శతాబ్ది వేడుకలను రామగిరి మండలం సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి క్రీడా మైదానంలో నవంబర్ 7/ 2025 శుక్రవారం రోజున దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించనున్నట్లు పెద్దపల్లి జిల్లా హాకీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం పెద్దపల్లి జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామగిరి మండలం, సెంటినరీ కాలనీ, రాణి రుద్రమదేవి క్రీడా మైదానంలో నవంబర్ 7 (శుక్రవారం) ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మహిళల, పురుషుల హాకీ మ్యాచ్‌లు నిర్వహించ బడతాయని పెద్దపల్లి జిల్లాలోని హాకీ క్రీడాకారులు, క్రీడాకారిణులు తమ పేర్లను నమోదు చేసుకొని ఈ మ్యాచ్‌లలో పాల్గొని దేశవ్యాప్త గిన్నిస్ రికార్డు ప్రయత్నంలో భాగస్వాములు కావాలని పెద్దపల్లి జిల్లా హాకీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా, దేశంలోని అన్ని రాష్ట్రాలు, జిల్లాల హాకీ అసోసియేషన్ల ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నవంబర్ 7న హాకీ మ్యాచ్‌లు నిర్వహించాలనే నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా మ్యాచ్‌లు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించబడతాయని పాల్గొనే క్రీడాకారులు, క్రీడాకారిణుల వయస్సుపై ఎటువంటి పరిమితులు ఉండవు అని అన్నారు. ప్రతి జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఒకటి, పురుషులకు ఒకటి ు రెండు మ్యాచ్‌లు నిర్వహించాలని జాతీయ, రాష్ట్ర హాకీ అసోసియేషన్లు సూచించాయి. ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా, దేశవ్యాప్తంగా ఒకేసారి పలు హాకీ మ్యాచ్‌లు నిర్వహించే ప్రత్యేక ఘట్టాన్ని "గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్"లో నమోదు చేయించనున్నారు. ఈ నేపథ్యంలో మ్యాచ్‌లలో పాల్గొనదలచిన క్రీడాకారులు క్రింది ఫోన్ నంబర్లలో సంప్రదించి తమ పేర్లను నమోదుచేసుకోవచ్చు:9959748789, 9390421703, 98493 14167



# మాల సంఘం అధ్యక్షులుగా సుదమల్ల వంశీ ఏకగ్రీవ ఎన్నిక



**ఎండపల్లి,అక్టోబర్ 12(ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలోని నూతన మాల సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా బంద్ర గంగాధర్, అధ్యక్షులుగా సుదమల్ల వంశీ ఉపాధ్యక్షులుగా దేవి పెద్ద నరేష్, ప్రధాన కార్యదర్శిగా ఏనుగు భూమయ్య, కోశాధికారిగా సుధమల్ల అజయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు సుదమల్ల వంశీ మాట్లాడుతూ... నా పైన నమ్మకంతో మాల సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్నా తోటి గ్రామ కుల పెద్దలకు, బంధావులకు, యువతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాల సంఘం అభివృద్ధికి, హక్కుల సాధనకై కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిత్తరి అజయ్,దేవి శంకరయ్య, రెడ్డిమల్ల భాస్కర్, దాసండ్ల స్వామి, దేవి ప్రవీణ్ కుమార్, దేవి సుశీల్, ఏనుగు అంజయ్య, చిత్తరి నరేందర్, రెడ్డిమల్ల రామస్వామి, దేవి ప్రశాంత్, తరాల అనిల్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని బాగా ఎండించి మద్దతు ధరను పొందండి

- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**బెజ్జంకి, అక్టోబర్ 12(ది క్రైమ్ న్యూస్):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం రేగులపల్లి, గుగ్గిళ్ల, గ్రామాల్లో ఆదివారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. కొనుగోల్లను విరివిగా ఏర్పాటు చేసి,ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు 2,389 తో పాటు 500 బోనస్, బీ గ్రేడ్ రకానికి 2,369 మద్దతు ధరను ప్రభుత్వం నిర్ణయించిందని, ధాన్యాన్ని బాగా ఎండించి కనీస మద్దతు ధరను పొందాలని రైతులను కోరుతూ తూకంలో తేడాలేకుండా చూస్తూ టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో అదనపు డీఆర్డీఓ సుధీర్, ఏపీవో పర్షరాములు, పార్టీ మండలాధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, ఒగ్గు దామోదర్, శ్రీనివాస్ రెడ్డి, గూడెల్లి శ్రీకాంత్, బైర సంతోష్, చెప్యాల శ్రీనివాస్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**గన్నేరువరం, అక్టోబర్ 12(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం గుండ్లపల్లి స్టేజ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన స్టార్ గ్రిల్ చికెన్ రెస్టారెంట్ ను ఆదివారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. పార్టీ మండలాధ్యక్షుడు ముక్కిస ఉపేందర్ రెడ్డి,పులి కృష్ణ,ఒగ్గు దామోదర్ నాయకులు తదితరులు ఎమ్మెల్యే వెంట ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

# ఈ నెల 14న తెలంగాణ రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేద్దాం

- బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్...



**ఎండపల్లి, అక్టోబర్ 12(ది క్రైమ్ న్యూస్):** బీసీ రిజర్వేషన్ లకు సంబంధించిన అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య ధోరణి, ద్వంద్వ వైఖరిని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 14న నిర్వహించ తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్ కోరారు. ఈ సందర్భంగా భగవాన్ యాదవ్ మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు, బీసీ కుల సంఘాలు ఈ బంద్ కార్యక్రమానికి సంపూర్ణ మద్దతునివ్వాలని విజ్ఞప్తి చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 9 జారీ చేసినప్పటికీ, అట్టి జీవోపై హైకోర్టు స్టే విధించడం అత్యంత బాధాకరమని, ఇది తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యావత్ బీసీ కులాల నోటికాడి ముద్ద లాగేసినట్టుగా భావించాల్సిన పరిస్థితి ఉత్పన్నమైందన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎన్నికల్లో కోర్టు జోక్యం చేసుకోవడం సబబు కాదేమోనన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ధర్మాసనంపై బీసీలందరికీ అపారమైన నమ్మకం ఉందని, బీసీలు ఎంతో బీసీల వాటా ఎంతో తెలిచాల్సిందేనని బీసీ సంఘాలన్నీ రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చాయని, బంద్ ను అన్ని బీసీ సబ్బండ వర్గాలు విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

# ఈటల పేరు వింటేనే కౌశిక్ రెడ్డి వెన్నులో వణుకు

## ◆ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు

**జమ్మికుంట అక్టోబర్ 12 (ది క్రైమ్ న్యూస్):** ఈటల పేరు వింటేనే కౌశిక్ రెడ్డి వెన్నులో వణుకు పుడుతుందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు. ఈరోజు జమ్మికుంట లోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేపీ నాయకులు ఎర్రబెల్లి సంపత్ రావు, మాడ గౌతమ్ రెడ్డి,శీలం.శ్రీనివాస్, బండి కళాధర్ లు మాట్లాడుతూ హుజురాబాద్ శాసనసభ్యులు కౌశిక్ రెడ్డి మాటిమాటికి ఆ సందర్భంగా ఈటల రాజేందర్ పైన అవాకులు చేవాకులు మాట్లాడడాన్ని బిజెపి నాయకులు ఖండించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి బీసీలను మోసం చేయడాన్ని ఈటల రాజేందర్ పత్రిక ముఖంగా ఎండ గట్టారని, రాజ్యాంగ బద్ధంగా నిలువ నటువంటి రిజర్వేషన్లు ఇచ్చి బీసీ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నారని దీనిపైన బీసీలందరూ జాగ్రత్తగా ఉండాలని, తొందరపడి ఎన్నికల్లో పూర్తిచేసే వ్యక్తులు ఎవరు కూడా డబ్బులు ఖర్చు పెట్టకూడదని, ఈటల రాజేందర్ ముందే చెప్పారని, దీనితో యావత్ తెలంగాణ వ్యాప్తంగా అన్ని పార్టీల నుండి పోటీ చేసే ఆశావాహులు ఈటల రాజేందర్ ఇచ్చిన పిలుపుకు హర్షం వ్యక్తం చేశారని బిజెపి నాయకులు గుర్తు చేశారు. కోర్టు తీర్పు అనంతరం హుజురాబాద్ లో ఈటల రాజేందర్ ప్రెస్ మీట్ పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని తప్పు అంటారని, గుర్తు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాదారణ ఉన్నటువంటి బిజెపి వ్యక్తులకు టికెట్లు ఇచ్చి గెలిపించుకుంటామని ఇటల రాజేందర్ చెప్పారని, కానీ ఎలాంటి సంబంధంలేని కౌశిక్ రెడ్డి ఆసందర్భంగా ఈటల రాజేందర్ హుజరాబాద్, మల్కాజ్గిరి ప్రజలను మోసం చేస్తున్నాడని,అతని రాజకీయ జీవితం అయిపోయిందని కౌశిక్ రెడ్డి మాట్లాడడం దుర్మార్గమని బిజెపి నాయకులు అన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడుగా ఉన్నప్పటికీ హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఏ ఆపద వచ్చిన నేనున్నానని భరోసా ఇచ్చి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునే వ్యక్తి ఈటల రాజేందర్ అని బిజెపి నాయకులు కితాబిచ్చారు.. కౌశిక్ రెడ్డికి దమ్ముంటే ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఏం చేశాడో చెప్పాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఇక్కడ ఎమ్మెల్యేగా లేనప్పటికీ ఈటల రాజేందర్ కౌశిక్ రెడ్డి కంటే ఎక్కువ హుజురాబాద్ ప్రజలకు సర్వీస్ చేస్తున్నాడని, దీనిపైన చర్చకు కౌశిక్ రెడ్డి సిద్ధమా అని వారు సవాల్ విసిరారు. 20 సంవత్సరాలుగా హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలను ఈటల రాజేందర్ కంటికి రెప్పలాగా కాపాడుకున్నాడని, కానీ నువ్వు గెలిచిన తర్వాత కనీసం హుజురాబాద్ ప్రజల బాగోగులు పట్టించుకున్న పాపాన పోలేదని వారు ఆరోపించారు. ఈటల రాజేందర్ పైన ఆరోపణలు చేస్తే గొప్ప నాయకుడిని అవుతాను అనుకుంటున్నావు కానీ హుజురాబాద్ ప్రజలు నిన్ను అసహ్యించుకుంటున్నారనే విషయం నీకు తెలవకపోవడం బాధాకరమని అన్నారు. కుటుంబంతో సహా చస్తామని చెప్పి ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేసి హుజురాబాద్ ప్రజలను మోసం చేసి గెలిచిన నీకు ఈటల



రాజేందర్ ను విమర్శించే అర్హత లేదని తెలిపారు. ఈటల రాజేందర్ ను విమర్శించడం అంటే ఆకాశం మీద ఉమ్ము వేసినట్టే ఉంటుందని బిజెపి నాయకులు చురకంటించారు. గత 20 సంవత్సరాలుగా టిఆర్ఎస్ లో ఉన్నప్పుడు ఈటల రాజేందర్ స్థానిక సంస్థ ఎన్నికల్లో టికెట్లు ఇచ్చారని, ఆ విషయం నీ పక్కనున్న నాయకులను అడిగి తెలుసుకోవాలని కౌశిక్ రెడ్డికి సూచించారు. నీవు చిల్లర గాడివి, టికెట్లు అమ్ముకునే బ్లాక్‌మేలర్ అని చెప్పి నీ పట్ల నీ అధినాయకత్వానికి నమ్మకం లేదు కనుకనే నీకు టికెట్లు ఇచ్చే పరిస్థితి లేదు అని తెలిసి మాట్లాడుతున్నావని బిజెపి నాయకులు ఘాటుగా వాక్యానించారు. హుజురాబాద్ ప్రజల సమస్యల పరిష్కారం కోసం, హుజురాబాద్ అభివృద్ధి కోసం పనిచేయవలసిన నీవు వాటిని గాలికి వదిలేసి రీల్స్ చేసుకుంటూ కాలయాపన చేస్తున్నావని, బిజెపి నాయకులు మండిపడ్డారు. ఇలాంటి చిల్లర వేషాలు వేసే నీకు ఈటల రాజేందర్ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని, మరొసారి ఈటల రాజేందర్ గారి గురించి అవాకులు చవాకులు మాట్లాడితే ఖబర్దార్ అని బిజెపి నాయకులు హెచ్చరించారు. రాబోయే రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గం లో నిన్ను తరిమికొట్టే రోజులు వస్తాయని బిజెపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, బిజెపి హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతంరెడ్డి, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, బిజెపి నాయకులు బండి కళాధర్, బిజెపి జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్, బిజెపి నాయకులు మాసాడి ముత్యం రావు, పల్లె వెంకట్ రెడ్డి, పెద్ది మల్లారెడ్డి, జీడి మల్లేష్, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, నల్ల సుమన్, కంకణాల రమారెడ్డి, గాదె మహేష్, కొమ్ము అశోక్, కొత్త శ్రీనివాస్, ఎనగంటి శ్రీనివాస్, కోరే రవీందర్, రాచపల్లి వెంకటేష్, ఇజ్జగిరి సంపత్, సుంకరి శ్రీరామ్ రెడ్డి, పల్లపు రవి, పుప్పాల రాములు, మోడెం రాజు, గండికోట సమ్మయ్య, ఉడుగుల మహేందర్, గాలేటి సురేందర్ రెడ్డి, మౌటం వెంకటేష్, బొబ్బల విజయా రెడ్డి, బాపూరావు, రవిచందర్ రెడ్డి, గండికోట సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

## ◆ సిపిఐ ఏంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా అభ్యర్థులను గెలిపించండి
## ◆ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్

**రామగిరి, అక్టోబర్ 12(ది క్రైమ్ న్యూస్):-** సిపిఐ ఏంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా అభ్యర్థులు తమ సత్తా చాటి ప్రజల సమస్యల పరిష్కారమే ఎజెండాగా పనిచేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారులి .పాలక పార్టీలు డబ్బు ,కులం ,మతం ప్రాధిపదికన ఎన్నికలలో పోటీ చేయాలని చూస్తున్నాయని వాటిని ఎదుర్కోవాలంటే ప్రజల సమస్యలే ప్రధానంగా ఎంచుకొని మాస్ లైన్ ముందుకు వెళ్లాలని కోరారు .పార్టీ ప్రతిష్టను కాపాడుతూ పార్టీ ఔన్నత్యాన్ని రక్షించుకోవాల్సిన అవసరం కార్యకర్తలపై ఉందన్నారు .పదవులపై వ్యామోహం కాకుండా ప్రజలకు సేవ చేయాలని లక్ష్యంతో ముందుకు వెళితే ప్రజల మద్దతు ఉంటుందన్నారు .ఎన్నికల్లో ప్రధానంగా ప్రజల సమస్యలను ఎజెండాగా పేర్కొంటూ ముందుగా వెళ్లాలని కోరారు .రానున్న ఎన్నికల్లో మాస్ లైన్ ప్రధాన పాత్ర పోషించాలని జూపాక శ్రీనివాస్ కోరారు. గ్రామపంచాయతీలకి పాలక పార్టీలు నిధులు విధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం వలన గ్రామ ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం వలన ప్రజా పరిపాలన మందగించిందన్నారు .ఫలితంగా గ్రామీణ ప్రజలు అనేక అవస్థలు గురయ్యారని తెలిపారు. గత పాలకుల నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా రేవంత్ రెడ్డిని గెలిపిస్తే అతను సైతం ప్రజా సంక్షేమాన్ని విస్మరించారని దుయ్యబట్టారు .కులం మతం వర్గం డబ్బు వ్యామోహాలకు దూరంగా మాస్ లైన్ కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసి ప్రజల మద్దతును కూడగట్టుకోవాలని కోరారు .పార్టీ పటిష్టతకు భంగం కలిగించకుండా నీతి నిజాయితీగా ప్రజల్లో నిలబడాలని తెలిపారు .మాస్ లైన్ పార్టీ కార్యకర్తలను గెలిపించాలని జూపాక శ్రీనివాస్ అన్నారు అంతర్గాం మండలంలో మాస్ లైన్ ప్రజాపంథా కు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు ప్రజా సమస్యలపై ఉద్యమించడంలోమాస్ లైన్ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉందన్నారు . రిజర్వేషన్లు ఏ విధంగా ఉన్నప్పటికీ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలుకు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని గద్దె దింపాలి




బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద ఈ రోజు హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని సిపిఐ ఏంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా డిమాండ్ చేస్తున్నది. సామాజిక న్యాయం కోరే శక్తులు, ప్రజాస్వామికవాదులంతా కేంద్ర ప్రభుత్వాన్ని గద్దెదింపేందుకు పోరాటాలకు సన్నద్ధం కావాలని విజ్ఞప్తి చేస్తున్నది. 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయబద్ధమైన చర్యలన్నీ తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో సిపిఐ ఏంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, అంతర్గాం మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు ఆడపు శంకర్, కోడిపుంజుల లక్ష్మి, గొల్లపల్లి చంద్రయ్య, పుల్లూరి నాగభూషణం, ఈసంపల్లి రాజేందర్, పెండ్యాల రమేష్ మార్త రాములు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపులు రాజకీయంగా రాణించాలి

**ధర్మపురి, అక్టోబర్ 12, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామంలో స్థానిక అరబిందో పాఠశాలలో ఆదివారం నేరెళ్ల, గోవిందుపల్లే గ్రామాల మున్నూరుకాపు సంఘం సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నేరేళ్ల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు జాజాల రమేష్ మాట్లాడుతూ మున్నూరు కాపులు ఐకమత్యంతో మున్నూరు కాపులు విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో రాణించాలని మున్నూరుకాపుల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తామని ధర్మపురి ఎమ్మెల్యే సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఉమ్మడి గ్రామాల మున్నూరు కాపు కళ్యాణ మండపం కోసం పది లక్షల రూపాయల నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారని పేర్కొన్నారు. నేరెళ్ల అధ్యక్షుడు జాజాల రమేష్, గోవిందు పల్లె అధ్యక్షుడు పురంశెట్టి సుధాకర్ ఆధ్వర్యంలో ఉమ్మడి నేరెళ్ల గోవిందుపల్లె



మున్నూరుకాపు నూతన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఉమ్మడి గ్రామల అధ్యక్షులుగా కోల రామన్న సభ్యులుగా అంగిలి రాజన్న, పురంశెట్టి మల్లేశం, అరే బాపు, అరే రవి, గుజ్జేటి చంద్రయ్య, పోతరాజు లింగారెడ్డి, పాదం చిన్న మీనయ్య, పాదం శేఖర్, పాదం గంగయ్య, జవుడాల రాజయ్య, ఆకుల మనోజ్, పన్నల సత్తవ్వ, పాదం రాజవ్వ ల ను ఏకగ్రీవంగా ఎన్నుకొని వారిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం మాజీ చైర్మన్



కాశెట్టి మల్లేశం, ఉపాధ్యక్షులు జాజాల మల్లేశం, మాజీ కమిటీ సభ్యులు చేసిన సేవలను వారు కొనియాడుతూ వారిని శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గోవిందుపల్లె మాజీ సర్పంచి పురంశెట్టి రాజయ్య నేరేళ్ల మాజీ ఉప సర్పంచి జాజాల శంకర్, అరబిందో పాఠశాల అధినేత జాజాల రవీందర్ రెండు గ్రామాల ముఖ్య నాయకులు సుమారు 200 వందల మంది మున్నూరు కాపు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# టిపిసిసి పరిశీలకుల బృందం రాక.....

**తిమ్మాపూర్, అక్టోబర్ 12(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండిలోని క్యాంపు కార్యాలయానికి కాంగ్రెస్ పార్టీ పరిశీలకుల బృందం రానున్నట్లు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనను విడుదల చేశారు. పార్టీ సంస్థాగత నిర్మాణానికి నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల నియామకాలకై సన్నాహాలు చేపట్టిన నేపథ్యంలో నియామకపు ప్రక్రియను పూర్తి చేసేందుకు జిల్లాల వారీగా పరిశీలకులను కాంగ్రెస్ రాష్ట్ర అధిష్టానం నియమించదని, ఈనెల14న మధ్యాహ్నం క్యాంపు కార్యాలయానికి పరిశీలకుల బృందం రానున్నట్లు తెలుపుతూ జిల్లాలోని పార్టీ కార్యవర్గంతో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండలాధ్యక్షులు సమావేశానికి తప్పకుండా హాజరు కావాలని కోరుతున్నట్లు ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రకటనలో తెలిపారు.

# గ్రామానికి భూమి ధనం ఇవ్వాలని ఏలేటి వంశస్థులకి వినతి



**ఎండపల్లి, అక్టోబర్ 12(ది క్రైమ్ న్యూస్ ):** జగిత్యాల జిల్లా రాజారాంపల్లి గ్రామ పంచాయతీ వెనకాల ఉన్న సుమారు రూ.3 కోట్ల విలువైన భూమిని గ్రామ అవసరాల నిమిత్తం ధనం ఇవ్వాలని ఏలేటి వంశస్థులకు ఆదివారం గ్రామస్తులు వినతిపత్రం ఇచ్చారు. గ్రామానికి ప్రాథమిక అస్పత్రి, మండలం ఆఫీసుల సముదాయం, ప్రయాణ ప్రాంగణం వంటి సదుపాయాలకై కేటాయించలని కోరినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. దీనికి గాను ఏలేటి వంశస్థులు సానుకూలంగా స్పందించి గ్రామ అవసరం కోసం సమిష్టి నిర్ణయం తీసుకుంటాని హామీ ఇచ్చారు. ఏలేటి వంశస్థులు సానుకూలంగా స్పందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏలేటి వంశస్థులు వెంకటరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, కేశవరెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, చంద్రారెడ్డి, శైలందర్ రెడ్డి, లక్ష్మన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, విజయ్ మోహన్ రెడ్డి, ఏలేటి అనిల్ రెడ్డి, గాజుల మల్లేశం, మెరుగు జానీ, సంజీవ్, మ్యాకల సంతోష్, గోపి, గోపనవేణి గంగచలం తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజం కోసం వాలంటీర్లు కృషి చేయాలి






**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలని ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ అన్నారు. తొర్రూరు మున్సిపాలిటీలోని దుబ్బ తండలో జిల్లా కేంద్రంలో ఉన్న తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మీ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం 2వ రోజు ఆదివారం యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. యాదలక్ష్మి వాలంటీర్లకు యోగా సాధన ప్రాముఖ్యతను వివరించారు. 50మంది వాలంటర్లు ఉత్సాహంగా పాల్గొని ప్లాస్టిక్ భూతాన్ని నిర్మూలిద్దాం- పచ్చదనాన్ని పెంచుదాం, ప్లాస్టిక్ భూతం- ప్రాణాలు ఖతం, ప్లాస్టిక్ వద్దు- కాటన్ ముద్దు, ప్లాస్టిక్ నిషేధం- పర్యావరణాన్ని రక్షిద్దాం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా మన శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శక్తులను సమతుల్యం చేస్తుందని,ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో యోగ సాధనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రకృతి మనకు ఇచ్చిన వరమని, అయితే మన అలవాట్ల కారణంగా భూమి ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోవడం వల్ల భూమిని, జలాలను, జంతువులను నాశనం చేస్తున్నాయని అన్నారు. సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ కోసం వస్త్ర సంచులు, జ్యూట్ బ్యాగ్స్ లేదా గాజు పదార్థాలు ఉపయోగించడం అలవాటు చేసుకోవాలని,ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించడంపై వాలంటీర్లు అవగాహన పెంపొందించుకొని, ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రజిని, సమత డిగ్రీ కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్ తండా హరీష్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఝాన్సీ, నవ్య, అఖిల, త్రిష, మౌనిక, స్రవంతి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# సిసి కెమెరాలపై అవగాహన

**ముత్తారం.అక్టోబర్.12.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని అడవి శ్రీరాంపూర్ చౌరస్తావద్ద ఆదివారం ఎస్సై రవికుమార్ ప్రజలకు సీసీ కెమెరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు వ్యాపారులకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగ పడతాయని మరియు నేరాల నియంత్రణకై ప్రధాన చౌరస్తాలలో సీసీ కెమెరాలు అమర్చు కోవాలని తెలిపారు. ఈ అవగాహనలో సిబ్బంది అశోక్, సుమంత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



# నాయకులకు పట్టింపు లేదు... అధికారులకు తీరికలేదు

◆ ఏ"వరి"కి పట్టని వరి కోతలు
◆ అదనుకు ఏదీ మొదలు కాదా? కోతలు మొదలైనా.. కొనుగోళ్ల జాడలేదు.
◆ మద్యం మీదున్న శ్రద్ధ ధాన్యం మీద లేదు
◆ చి"వరి"కి దగా పడుతున్న రైతన్న


ప్రభుత్వ దాన్యం కొనుగోలు సెంటర్లు ప్రారంభం కాకపోవడంతో దళారుల వద్దకు తరలిస్తున్న రైతు

**(ది క్రైమ్ న్యూస్) బ్యూరో:** ధాన్యానికి కనీస మద్దతు ధర అనే పదం విన సొంపుగా ఉన్నా రైతు మాత్రం కనీసంవినడానికి కూడా ఇష్టపడడం లేదు. మద్దతు ధర గంగలో కలిసిందంటూ దళారుల చేతుల్లో దగా పడుతున్నాడు. అందుకే మద్దతు ధర ప్రస్తుతం అందని ద్రాక్ష లాగే ఊరిస్తున్నది.

ఇందిరమ్మ రాజ్యంలో రైతు సంక్షేమ ప్రభుత్వంగా చెప్పుకుంటున్న నేటిపాలనలో అడుగడుగునా రైతన్న మాత్రం దగా పడక తప్పడం లేదు. విత్తనం గింజల దగ్గర నుండి మొదలు పెడితే ధాన్యాన్ని అమ్ముకునే వరకు రైతులు అనేక గండాలు దాటుకుంటూనే బతుకు జీవనం సాగిస్తున్నారు.

పంట ప్రారంభ దశలో పెట్టుబడి సాయంగా అందాల్సిన రైతు భరోసా సకాలంలో అందలేదు. బ్యాంకుల్లో తీసుకున్న రైతు రుణమాఫీ పై ఎన్నో ఆశలు పెట్టుకుంటే నమ్మిన బర్రె దున్నపోతును పెట్టినట్టే అయింది. పంట పెరిగే దశలో చల్లాల్సిన యూరియా దొరకకపోవడంతో పడ్డతిప్పలను.. చేసిన యుద్ధాలను ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరమే లేదు.

ఇక పోయిన యాసంగి సీజన్లో వేసిన సన్న వడ్లకు బోనస్ ఇంతవరకు ఏ ఒక్క రైతుకు కూడా అందలేదు. దాని గురించి కూడా ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది . కానీ నాయకులు మాత్రం బోనసును చెల్లించినట్టు.. ఆ వరం అందుకున్న రైతుల కళ్ళల్లో ఆనందం కనబడుతున్నదంటూ... దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ రైతుల బతుకులు వెలిగిపోతున్నాయంటూ మాట్లాడుతుంటే సగటు రైతు ఔరా అనుకుంటూ నోరెళ్ళబెట్టి ముక్కున వేలు వేసుకుంటున్నాడు. పచ్చకామెర్లు ఉన్న వాడికి లోకమంతా పచ్చగానే కనిపించినట్టు వీళ్ళ కంటికి రైతులు అందరూ సంతోషంగా ఆనందంగా ఉన్నట్టు కనిపిస్తున్నారట.ప్రస్తుత వానాకాలం వరి కోతలు గత పది రోజులుగా ప్రారంభం అయిన సంగతి నాయకులకు మాత్రం కనబడడం లేదు. ఇంతవరకు కొనుగోలు సెంటర్లను ప్రారంభించాలన్న సోయి గాని,ఆలోచన గాని వాళ్ళ మెదల్ల లోకి రాకపోవడం విడ్డూరం. ఒకసారి మద్యం విషయాన్ని గనుక గమనిస్తే వచ్చే డిసెంబర్లో ప్రారంభమయ్యే మద్యం అమ్మకాల కోసం చాలా పకడ్బందీగా.... ఎంతో ముందు చూపుతో కాదు కాదు ముందు చూపుతో ఒక్క రోజు కూడా ఆలస్యం కాకుండా తీసుకుంటున్న చర్యల్లో ఒక్క శాతమైనా ధాన్యం కొనుగోళ్ల మీద తీసుకున్న పాపాన పోవడం లేదు ఈ పాలకులన్నది ప్రస్తుతం కళ్ళకు కనబడుతున్న నిజం.

పొలాలు కోతలకు వచ్చాయన్న సంగతిని కూడా ఈ పాలకులు పట్టించు కోవడం లేదు. ఇక అధికారుల సంగతి సరేసరి.... ఆగిపోయే పెండ్లికి ఆర్భాటం ఎక్కువ అన్నట్టు మొన్నటిదాకా వాళ్ళు స్థానిక ఎన్నికల బిజీలోఉండి క్షణం తీరిక లేకుండా ఉండడంతో వాళ్లను కూడా ఏమీ అనటానికి లేదు.

ఇలా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు నాయకులు అధికారులు ఉండడంతో ప్రస్తుతం కోతలు మొదలుపెట్టిన రైతులు మాత్రం దళారులను నమ్మి దగా పడుతున్న మాట వాస్తవం. మిల్లర్లు ఆడింది ఆట పాడింది పాట లాగా క్వింటాలుకు 1700 రూపాయలతో ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్టు సమాచారం. క్వింటాలుకు సుమారు 2400 రూపాయలకు అమ్ముకోవాల్సిన రైతులు ప్రభుత్వ నిర్లక్ష్యంతో దిక్కుమాలిన ధరకు అమ్ముకున్నా కూడా రైతుల కళ్ళల్లో సంతోషం కనబడుతున్నది అని చెప్పడం ఎంతవరకు సమంజసం అంటూ ప్రశ్నించడంతోపాటు రైతు రాజ్యంలో అదను మీద ఏ పని కూడా మొదలు పెట్టరా? అని కనిపించిన నాయకున్ని నిలదీసి అడుగుతున్నారు. ఇకనైనా వెంటనే కొనుగోలు సెంటర్లను ప్రారంభిం చాలంటూ కోరుతున్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

**- కల్వచర్లలో తాళం వేసిన ఓ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం - కల్వచర్ల గ్రామంలో వరుస దొంగతనాలు ప్రజల్లో భయాందోళన - రాత్రిపూట గస్తీ పెంచాలని ప్రజల విన్నపం**

**రామగిరి, అక్టోబర్ 12(ది క్రైమ్ న్యూస్):-** రామగిరి మండలంలో చోరీలు వరుసగా చోటుచేసుకుంటూ ప్రజల్లో భయాందోళన సృష్టిస్తున్నాయి. గత మూడు నెలలుగా దొంగలు ఈ ప్రాంతాన్ని టార్గెట్ చేసినట్టుగా కనిపిస్తోంది. గతంలో కల్వచర్ల గ్రామానికి చెందిన ఇరిగేషన్ శాఖ ఏఈ ఇంట్లో పెద్ద ఎత్తున చోరీ జరిగింది. కుటుంబ సభ్యులంతా బంధువుల ఇంటికి వెళ్ళిన సమయంలో దొంగలు ఇంటి ప్రధాన ద్వారం తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. అనంతరం బీరువాను పగలగొట్టి దాదాపు 15 తులాల బంగారు నగలు, వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసినప్పటికీ, ఇప్పటివరకు నిందితుల జాడ తెలియలేదు. తాజా గా జరిగిన ఘటనలో శనివారం ముల్కలపల్లి గ్రామానికి చెందిన దశరథం గౌడ్ తన భార్యతో కలిసి సెంటినరీ కాలనీ దవాఖానకు వెళ్లి తిరిగి ఇంటికి వెళుతున్న క్రమంలో నిత్యం రద్దీగా ఉండే కోల్ కారిడార్ రోడ్డులో దొంగలు చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డారు. అతని భార్య మెడలో ఉన్న రెండు తులాల బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తులు బైక్‌పై వచ్చి లాగేసి పరారయ్యారు. ఇక ఈ సంఘటన షాక్ నుంచి బయటపడక ముందే, ఆదివారం కల్వచర్లలోనే మరో ఇంట్లో దొంగతనం చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన బీ.రాజయ్య దసరా పండుగకు పెద్దపల్లి లో ఉంటున్న కొడుకు వద్ద కు వెళ్ళిన సమయంలో గుర్తు తెలియని దొంగలు ఇంటికి వేసిన తాళం పగల గొట్టి లోపలికి ప్రవేశించి, విలువైన బంగారు ఆభరణాలు, నగదు ఎత్తుకెళ్లినట్లు తన ఇంట్లోకి వెళ్లి చూసేసరికి దొంగతనం జరిగిందని నిర్ధారించుకొని, పోలీసులకు సమాచారం అందించాడు.ఇలాంటి ఘటనలు వరుసగా జరుగుతుండటంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రిపూట గస్తీ పెంచాలని, దొంగలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు పోలీసు అధికారులను కోరుతున్నారు.భాకం రామ్మూర్తి దరఖాస్తు ఇవ్వగా బాధితుడి ఫిర్యాదు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు రామగిరి ఎస్ఐ శ్రీనివాస్ పేర్కొన్నారు.

## మైనర్లకు వాహనాలిస్తే కేసులు తప్పవు

**- ఎస్సై కదిరి శ్రీకాంత్ గౌడ్**



**తిమ్మాపూర్, అక్టోబర్12(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తాపూర్ లో ఆదివారం సాయంత్రం పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ నిర్వహించారు. వాహనాలను ఆపి బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షలు చేసి, వాహనాల ధ్రువపత్రాలను పరిశీలించారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని, మైనర్లకు వాహనాలు ఇస్తే బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు.

## సందడి సందడిగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- ఉపాధ్యాయులను సన్మానించి మేమెంటోలు అందజేసిన పూర్వ విద్యార్థులు - చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్న విద్యార్థులు**



**శామీర్ పేట, అక్టోబర్ 12 (ది క్రైమ్ న్యూస్):** మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కొల్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేలనం ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. 2001 -02 విద్యా సంవత్సరం చెందిన పూర్వ విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని తమకు విద్య బోధించిన గురువులను పాదాభి వందనంతో పూలదండలతో శాలువాలతో ఘనంగా సన్మానించి మెమెంటోలు బహుమతులు అందజేశారు. చిన్ననాటి మిత్రులను కలుసుకుని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అల్లరి చిల్లరి పనులను గుర్తు చేసుకుంటూ సంతోషంగా సందడిగా గడిపారు. ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులతో గడిపిన క్షణాలను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతము పూర్వ విద్యార్థులు తాము ఏ రంగంలో ఉన్నాము ఎవరెవరు ఏ ఉద్యోగాలు చేస్తున్నారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి మిత్రులందరికీ వద్ద కలవడంతో వారిలో ఆనందం వెల్లి విరిసింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాలలో గడిపిన విద్యార్థులు ఆటలు పాటలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు. పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## యువకుని ఆత్మహత్య



**ముత్తారం.అక్టోబర్.12.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన ఎడ్ల అజయ్(25) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎడ్ల మల్లయ్య- సునీత దంపతులకు ఇద్దరు కుమారులు కాగా పెద్ద కుమారుడు అజయ్ సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.మృతికి గల వివరాలు తెలియాల్సి ఉంది.

## అక్రమంగా ఇసుకను తరలిస్తే జైలుకే

**- ఎస్ఐ సిరిసిల్ల అశోక్**



**ఇల్లంతకుంట, అక్టోబర్ 12(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం తిప్పాపూర్ శివారులో శనివారం రాత్రి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు పట్టుకున్నారు. తంగళ్ళపల్లి మండలం నేరెళ్ళకు చెందిన వెంకటేష్, సాయికుమార్ అనే ఇద్దరు ఎలాంటి అనుమతి లేకుండా బొలెరో ట్రాలీ ద్వారా ఇసుకను తరలిస్తుండగా అదనపు ఎస్సై జి. లక్పతి పట్టుకుని వాహనాన్ని సీజ్ చేసి నిందితులిద్దరిపై కేసు నమోదు చేసి జ్యుడీషియల్ రిమాండుకు పంపినట్లు ఎస్ఐ సిరిసిల్ల అశోక్ తెలిపారు.

## గ్రామ పంచాయతీ కార్యదర్శికి గోడకొండ్ల గ్రామ యువత వినతిపత్రం అందజేత

**- గోడకొండ్ల గ్రామంలో సమస్యలను తక్షణమే పరిష్కరించాలి**

**చింతపల్లి (ది క్రైమ్ న్యూస్) అక్టోబర్ 12:** నల్గొండ జిల్లా చింతపల్లి మండలం గోడకొండ్ల మాల్ (వి టీ నగర్) గ్రామంలో చాలా రోజుల నుండి గ్రామ పంచాయతీకి వెళ్లే ప్రధాన రోడ్డు గుంతల మయంగా మారి చాలా రోజులుగా ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. చినుకు పడితే చాలు చిన్నప్పటి స్విమ్మింగ్ పూల్ మాదిరిగా ఆ రోడ్డు మారుతుంది. ఎందరో నాయకులు వస్తున్నారు పోతున్నారు కానీ ఆ రోడ్డు మరమ్మతులు చేయడం కోసం ముందుకు వస్తలేరు చూసి చూడనట్లుగా వివరిస్తున్నారు. ప్రధాన రహదారి అయిన నాగార్జునసాగర్ హైవే లో ఉన్న సెంట్రల్ లైట్స్ సరిగా వెలగడం లేదని దాని వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రమాదం ఉంది సెంట్రల్ లైట్స్ సమస్యలను. అదే విధంగా మిషన్ భగీరథ నీళ్లలో చెత్త రావడం జరుగుతుంది. మిషన్ భగీరథ మంచినీరు ట్యాంకును శుభ్రం చేయించి ఉదయం కానీ సాయం కాలం కానీ మంచి నీళ్లు ఆ టైంలోనే పెట్టాలి ఆ సమయంలో మాత్రమే గ్రామ ప్రజలు తమ తమ ఇంటి దగ్గర ఉంటారు. గ్రామంలో చెత్త ట్రాక్టర్ రావడంలేదని తెలిపారు. ఒకరోజు మినహాయించి మరొక రోజు వచ్చే విధంగా చూడాలని తెలిపారు. ఈ సమస్యలన్నీటిని తక్షణమే పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి వినత పత్రం అందజేశారు. ఈ



కార్యక్రమంలో కర్ణాకర్. బాధపెల్లి శ్రీకాంత్. వినీత్. ఆర్కపల్లి సాయి ప్రసాద్. ఆర్కపల్లి మణికంఠ. తప్పరి చంటి. లగ్గొని శివకృష్ణ. బొడ్డు శేఖర్. లగ్గొని శివ కృష్ణ. మరి కొంతమంది యువత పాల్గొని వినతి పత్రం గ్రామ పంచాయతీ కార్యదర్శికి అందజేశారు.

## నేడు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటన

**- మంథని, రామగిరి, ముత్తారం, కమాన్పూర్ మండలాల మొత్తం 38 కల్యాణ లక్ష్మి చెక్కులు - 125 (సీఎంఆర్ఎఫ్ /కళ్యాణ లక్ష్మి) చెక్కులను మంజూరు చేయించిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**



**రామగిరి, అక్టోబర్ 12(ది క్రైమ్ న్యూస్):-** మంథని నియోజకవర్గంలోని మంథని, రామగిరి మండలాలలో తెలంగాణ ఐటి పరిశ్రమల శాసనసభ వ్యవహా రాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమవారం పర్యటించనున్నారు. మంథని నియోజకవర్గం అభివృద్ధి విషయం లో తనదైన శైలిలో దూసుకు వెళు న్నారు.మంథని నియోజకవర్గంలోని పలు ఆస్పత్రిలలో అనారోగ్యంతో చికిత్స పొంది సహాయం కొరకు మంత్రి క్యాంప్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారికి తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వీరికి ప్రభుత్వం నుండి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేపించారు.ఈ సందర్భంగా రేపు ఉదయం 9-30 నిమిషాలకు మంథని, రామగిరి, కమాన్పూర్, ముత్తారం సంబంధించిన 87 సిఎంఆర్ఎఫ్ చెక్కులు, మంథని 26, రామగిరి 6, కమాన్పూర్ 4, ముత్తారం 2 కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా మంత్రి క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేయనున్నారు. అలాగే రేపు ఉదయం 10 గంటలకు పుట్టపాకలో నిర్మించిన శ్రీపాద స్మారక బస్టాండ్ ను ప్రారంభోత్సవం చేయనున్నారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లి నేటి పర్యటన వివరాలు



**ఇల్లంతకుంట, అక్టోబర్ 12(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపూర్, అనంతారం, ముస్కానిపేట, గాలిపెల్లి, పోత్తూరు గ్రామాల్లో ఐకేపి, ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కోనుగోలు కేంద్రాలను నేడు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించి అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ మండల ప్రజాప్రతినిధులు,అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల, గ్రామ శాఖ నాయకులు, మహిళా నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు కార్యక్రమాలకు సకాలంలో హాజరు కావాల్సిందిగా కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కోమటి రెడ్డి భాస్కర్ రెడ్డి ప్రకటన ద్వారా కోరారు.




**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ సంఘం అధ్యక్షురాలిగా నందమూరి బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్విని ఏకగ్రీవంగా ఎన్నిక.

## బాదం పప్పు నానబెట్టి తింటే మంచిదా? లేదంటే పచ్చిగా తింటే మంచిదా?



చాలా మందికి రోజూ ఉదయాన్నే నానబెట్టిన బాదంపప్పు తినడం అలవాటు. అయితే బాదంపప్పు నానబెట్టి తింటే మంచిదా.. లేదంటే అలాగే పచ్చిగా తింటే మంచిదా అనే సందేహం కూడా చాలా మందిలో ఉంటుంది. బాదంపప్పు తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. కానీ మీరు సరైన పద్ధతిలో తింటేనే ప్రయోజనాలు పొందవచ్చు. కాబట్టి బాదంపప్పును పచ్చిగా తినాలా? నానబెట్టి ఎలా తినాలా అనే విషయం ఇప్పుడు తెలుసుకుందాం.. బాదంలో విటమిన్లు, ఖనిజాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అంతేకాకుండా బాదంలో కాల్షియం, ఫాస్పరస్ కూడా ఉన్నాయి. ఇవి శరీరానికి పోషకాలను అందిస్తాయి. బాదం పప్పును ఉదయాన్నే పరగడుపున తీసుకుంటే ప్రయోజనాలు పొందవచ్చు. ఇందుకోసంరాత్రి పడుకునే ముందు కొన్ని బాదంపప్పులను నీళ్లతో వేసి నానబెట్టాలి. తర్వాతవాటిని తొక్క తీసి ఉదయం పూటా ఖాళీ కడుపుతో తినాలి. అలాగే బాదంపప్పును స్నాక్‌గా కూడా తినవచ్చు. పచ్చి వాటి కంటే నానబెట్టిన బాదం శరీరానికి ఎక్కువ మేలు చేస్తుంది. అలాగే బాదం షేక్ చేసి కూడా తాగొచ్చు. కానీ బాదంలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. అందువల్ల బరువు పెరగడానికి దారితీయవచ్చు. అందుకే వీటిని పరిమితంగా మాత్రమే తీసుకోవాలి.నట్‌ఎలర్జీ ఉన్నవారు వాటిని తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మర్చిపోకూడదు. ఎలర్జీ ఉన్న వారు వీటికి దూరంగా ఉండటం బెటర్.

# ఉదయాన్నే ఖాళీ కడుపుతో అవిసె గింజలు నానబెట్టిన నీరు తాగుతున్నారా..? ఈ విషయాలు తప్పక తెలుసుకోండి..



ఒక గ్లాసు నానబెట్టిన అవిసె గింజల నీటితో మీ రోజును ప్రారంభించడం వల్ల మీ శరీరంపై గొప్ప ప్రభావాలు ఉంటాయని మీకు తెలుసా ? ఇది ఉదయం టీ, కాఫీకి ప్రత్యామ్నాయం. అవిసె గింజలు కేలరీలు, పిండి పదార్థాలు, కొవ్వు, ఫైబర్, ప్రోటీన్, థయామిన్, రాగి, మాంగనీస్, మెగ్నీషియం, భాస్వరం, సెలీనియం, జింక్, విటమిన్ ,ఐరన్, ఫోలేట్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు వంటి పోషకాలకు గొప్ప మూలం. అవిసె గింజలు అవసరమైన పోషకాలతో నిండి ఉంటాయి. కీళ్లనొప్పులు, ఉబ్బసం, క్యాన్సర్, రక్తనాళాల వ్యాధులు, అధిక రక్తపోటు, హార్మోన్ల అసమతుల్యత, హృదయ సంబంధ వ్యాధులు, డైవర్టిక్యులర్ వ్యాధి, మరెన్నో అనారోగ్య సమస్యలు ఉన్నవారికి ఖాళీ కడుపుతో నానబెట్టిన అవిసె గింజల నీరు తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. పీచుతో కూడిన అవిసె గింజలు నానబెట్టిన నీటిని ఉదయం ఖాళీ కడుపుతో తాగడం వల్ల మలబద్ధకం నుండి ఉపశమనం పొందడం తోపాటు జీర్ణక్రియ మెరుగు పడుతుంది. మీ జీర్ణక్రియలో మీకు సమస్యలు ఉంటే ఖాళీ కడుపుతో అవిసె గింజల నీటిని తాగడం ప్రారంభించండి. ఇది పేగు సమస్యలను అధిగమించడంలో మీ శరీరానికి సహాయ పడుతుంది. అవిసె గింజలు భేదిమందుగా పనిచేస్తాయి. మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంలో సహాయపడతాయి ఎందుకంటే వాటిలో ఫైబర్, లిగ్నాన్స్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. అదనంగా, ఇది అతిసారం, మలబద్ధకంతో సహా తీవ్రమైన అనారోగ్యాల చికిత్సలో సహాయపడుతుంది. నానబెట్టిన ఫ్లాక్స్ సీడ్ వాటర్ ఆరోగ్యకరమైన జుట్టును ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. ఎందుకంటే ఇందులో విటమిన్ ఇ, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ , బి విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ఏర్పడటాన్ని తగ్గించడం ద్వారా కొత్త జుట్టు పెరుగుదలను ప్రేరేపించడంలో సహాయపడుతుంది. అవిసె గింజలు చర్మాన్ని అవసరమైన పోషకాలతో నింపుతాయి. మీకు ప్రకాశవంతమైన, ఆరోగ్యకరమైన చర్మాన్ని అందిస్తాయి. వాటిలో మంచి కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, ప్రోటీన్, లిగ్నన్స్, అవసరమైన కొవ్వు ఆమ్లం ఉంటాయి. అదనంగా ఇది చర్మం చికాకును తగ్గించడంలో, మొటిమలు కలిగించే ఆంబ్రోజెన్ హార్మోన్ల ఉత్పత్తిని నియంత్రించడంలో సహాయపడుతుంది. హై బ్లడ్ షుగర్ లెవెల్స్ నిర్వహించడంలో సహాయపడుతుంది. డైటరీ ఫైబర్ అధికంగా ఉండే ఫ్లాక్స్ సీడ్స్ ఇన్సులిన్, బ్లడ్ షుగర్ లెవెల్స్ ను బ్యాలెన్స్ చేయడం ద్వారా మధుమేహాన్ని నివారించడంలో సహాయపడతాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఫ్లాక్స్ సీడ్స్ నీటిలో డైటరీ ఫైబర్‌లు సాధారణ ప్రేగు కదలికలు, మల విసర్జన, ప్లాస్మా టోటల్, కొలెస్ట్రాల్ తగ్గడం, మెరుగైన కొవ్వు విసర్జనను ప్రోత్సహిస్తుంది. ఇది కొలెస్ట్రాల్, అన్ని కొవ్వుల శోషణను తగ్గిస్తుంది. చివరికి తక్కువ కొలెస్ట్రాల్ ఏర్పడుతుంది. ఖాళీ కడుపుతో అవిసె గింజల నీటిని తాగడం వల్ల మీ కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉంటే తగ్గుతాయి. క్యాన్సర్ రాకుండా సహాయ పడుతుంది. అవిసె గింజలు శరీరంలోని ఈస్ట్రోజెన్‌ల జీవక్రియను మార్చడం ద్వారా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల చికిత్సలో సహాయపడే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. మీరు కొన్ని అదనపు పౌండ్లను కోల్పోవాలని ప్రయత్నిస్తున్నట్లయితే అవిసె గింజల నీరు మీ కోసం అద్భుతాలు చేస్తుంది. రాత్రంతా నీళ్లలో నానబెట్టి ఉంచితే కాస్త ఉబ్బి, ఉదయం తింటే కడుపు నిండుతుంది. మీరు వాటిని తిన్నప్పుడు మీరు మరింత సంతృప్తి చెందుతారు. ఫైబర్ అధికంగా కలిగి ఉన్న అవిసెగింజల నీటిని తాగటం వల్ల ఆకలిని



తగ్గించడంలో, బరువు తగ్గించడంలో సహాయపడతాయి.

# బెల్లం తింటే మీ శరీరంలో ఏమవుతుందో తెలుసా?



మీ రోజు వారి ఆహారంలో బెల్లం చేర్చుకోవడం మంచిదని వైద్యులు అంటున్నారు. బెల్లం పొటాషియం, మెగ్నీషియం, సోడియం వంటి ఎలక్ట్రోలైట్‌లను కలిగి ఉంటుంది. ఇవి శరీరంలో ఫ్లూయిడ్ బ్యాలెన్స్ మెయింటెన్ చేయడం, శరీరాన్ని చల్లబరచడం, డీహైడ్రేషన్‌ను నివారించడంలో సహాయపడతాయి. బెల్లం ఒక అద్భుతమైన సహజ స్వీటెనర్. దీనిని చక్కెరకు బదులుగా ఉపయోగించవచ్చు. వాటి వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. బెల్లంలో ఐరన్, పొటాషియం, కాల్షియం, జింక్, ఫాస్పరస్, కాపర్ మరియు మెగ్నీషియం పుష్కలంగా ఉన్నాయి. బెల్లం తినడం వల్ల శరీర ఉష్ణోగ్రత అదుపులో ఉండేందుకు, వేడి వాతావరణంలో శరీరాన్ని చల్లబరిచేందుకు మంచిదని వైద్యులు చెబుతున్నారు. క్యాల్షియం, ఐరన్ పుష్కలంగా ఉండే బెల్లం తీసుకోవడం వల్ల ఎముకల ఆరోగ్యానికి కూడా మంచిది. జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి రోజూ కాస్త బెల్లం తినటం మంచిది. ఐరన్, ఫోలేట్ పుష్కలంగా ఉండే బెల్లం తినడం వల్ల ఐరన్ లోపాన్ని సరిచేసి రక్తహీనతను నివారించవచ్చు. బెల్లం తినడం వల్ల శరీరం డిటాక్సిఫై అవుతుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరుస్తుంది. కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది అన్నవాహిక, ఊపిరితిత్తులు, పేగులను శుభ్రపరచడానికి పనిచేస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే బెల్లంను ఆహారంలో చేర్చుకోవడం కూడా రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. బెల్లం కలిపిన గోరువెచ్చని నీళ్లలో పొటాషియం, సోడియం పుష్కలంగా ఉండటం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వారు తమ ఆహారంలో బెల్లం చేర్చుకోవచ్చు. ఇందులో ఉండే పొటాషియం ఎలక్ట్రోలైట్‌ను బ్యాలెన్స్ చేస్తుంది. జీవక్రియ రేటును పెంచుతుంది. తద్వారా బరువు తగ్గుతారు. అంతేకాదు, వేసవిలో శరీరంలో నీటి శాతం తక్కువగా ఉండటం వల్ల కొంతమందికి మలబద్ధకం సమస్యగా మారుతుంది. బెల్లం మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. వేసవిలో తరచూగా బెల్లం కలిపిన నీటిని తాగటం వల్ల ప్రయోజనం కలుగుతుంది. ఇందుకోసం ఒక పెద్ద గ్లాసు నీటిలో చిన్న బెల్లం ముక్కను వేసి కాస్త వేడిచేయాలి. బెల్లం కరిగిన తర్వాత, నీటిని వడకట్టాలి. నీరు చల్లారిన తర్వాత అందులో నిమ్మరసం కలుపుకుని తాగొచ్చు. ఎండలో అలిసిపోయినప్పుడు ఈ నీళ్లను ఇంట్లోనే తయారు చేసుకుని తాగటం వల్ల శరీరానికి తక్షణ శక్తి సమకూరుతుంది.. బెల్లంలో గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా ఎక్కువగా ఉంటుంది.

## ఏంటి షుగర్ ఉందని కొబ్బరినీళ్లు తాగడం లేదా..



ఎప్పుడైనా జ్వరం వచ్చినా.. నీరసంగా ఉన్నా కొబ్బరి నీళ్లు తాగితే మంచి రిలీఫ్ ఉంటుంది. సమ్మర్‌లో కొబ్బరి నీళ్లు చేసే మేలు అంతా ఇంతా కాదు. కోకోనట్ వాటర్‌లో చాలా ఆరోగ్యకరమైన పోషకాలు ఉన్నాయి. అవి శరీరాన్ని చల్లబరుస్తాయి. వేసవి తాపం నుంచి రక్షణ లభిస్తుంది. ముఖ్యంగా వేసవిలో కొబ్బరి నీళ్లు తాగితే డీహైడ్రేషన్ సమస్య నుంచి బయటపడవచ్చు. నిత్యం కొబ్బరినీళ్లు తాగితే ఎన్నో సమస్యలకు గుడ్ బై చెప్పొచ్చు. అదనంగా, చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎనర్జీ లెవల్స్ కూడా తక్షణమే పెరుగుతాయి. లేత కొబ్బరి నీరు – అధిక రక్తపోటును తగ్గిస్తుంది: అధిక బీపీ ఉన్నవారు కొబ్బరినీళ్లు తాగితే బీపీ త్వరగా అదుపులోకి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. శాస్త్రవేత్తలు జరిపిన పరిశోధనలో ఈ వివరాలు వెల్లడయ్యాయి. లేత కొబ్బరి నీరు మధుమేహాన్ని నియంత్రించగలదు: మధుమేహం ఉన్నవారు కొబ్బరినీళ్లు తాగకూడదని భావిస్తారు. కొబ్బరి నీళ్లలో నేచురల్ షుగర్ ఉంటుంది కాబట్టి మీరు ఎలాంటి సందేహం లేకుండా కొబ్బరి నీళ్లను తాగవచ్చు. మితంగా తాగితే.. షుగర్ అదుపులో ఉంటుంది. లేత కొబ్బరి నీరు ఒత్తిడిని తగ్గిస్తుంది: ఈ రోజుల్లో చాలా మంది ఒత్తిడికి గురవుతున్నారు. ఆర్థిక సమస్యలు, ఇంటి సమస్యలు, ఉద్యోగ సమస్యలు మొదలైన అనేక రకాల సమస్యలతో ఒత్తిడికి గురవుతున్నారు. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల ఆ ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చు. లేత కొబ్బరి నీరు కాలేయ ఆరోగ్యం: కొబ్బరి నీళ్లను క్రమం తప్పకుండా తాగడం కాలేయానికి చాలా మంచిది. ఇందులోని పోషకాలు కాలేయాన్ని రక్షిస్తాయి. కాలేయ కణాలు చనిపోకుండా నిరోధిస్తాయి. లేత కొబ్బరి నీరు నిత్య యవ్వనం: కొబ్బరి నీళ్లలో వివిధ పోషకాలు ఉంటాయి. వీటిని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల చర్మ సమస్యలను నివారించుకోవచ్చు. అంతేకాగ మీరు నిత్యం యవ్వనంగా కనిపిస్తారు. కొబ్బరి నీళ్లలో యాంటీ ఏజింగ్ గుణాలు ఉన్నాయి. ఇవి వృద్ధాప్యాన్ని నివారిస్తాయి. కొబ్బరి నీళ్లను తలకు పట్టించడం వల్ల కూడా జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది!.

## గంజి నీరు తాగితే ఘనమైన లాభాలు.. ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే వేస్ట్ చేయరు..!

గంజి నీరు అధిక బరువును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. మీరు బరువు తగ్గాలనుకున్నప్పుడు హైడ్రేటెడ్‌గా ఉండటం చాలా ముఖ్యం. గంజి నీరు మీ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచుకోవడానికి గంజి నీళ్లు తాగడం మేలు చేస్తుంది. గంజి నీళ్లలో ఎక్కువ మొత్తంలో అమినో యాసిడ్స్ ఉంటాయి. ఇది శరీరంలోని కండరాల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గంజి నీటిలో బి విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల మన శరీరానికి పోషణ లభిస్తుంది. విటమిన్ల లోపం రాకుండా చూసుకోవచ్చు. పిల్లలకు గంజి తాగిస్తే చాలా మంచిది. వారి ఎదుగుదల సరిగ్గా ఉంటుంది. పసిపిల్లలు పాలు సరిగ్గా తాగకపోతే వారికి కనీసం గంజి నీటిని అయినా తాగించాలి. దాంతో వారికి కావల్సిన ఆహారం అంది శక్తి లభిస్తుంది. పోషణ సరిగ్గా ఉంటుంది. విరేచనాలు అయిన వారు గంజి నీటిని తాగితే వెంటనే విరేచనాలు తగ్గుతాయి. విటమిన్లు, ఇతర యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉన్న గంజి నీరు చర్మ ఆరోగ్యానికి కూడా మంచిది. గంజిలో అల్లాంటన్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు.. మొటిమలను నివారిస్తాయి. అలాగే ఎమినో యాసిడ్స్ ఉండటం వల్ల..రంధ్రాలను క్లెన్స్ చేసి.. చర్మాన్ని బిగుతుగా మార్చి, కాంప్లెక్షన్ ని పెంచుతుంది. గంజి నీళ్లతో మీ ముఖాన్ని కడుక్కోవడం వల్ల మూసుకుపోయిన రంధ్రాలు తెరుచుకోవడంతోపాటు మొటిమలు రాకుండా ఉంటాయి. ఇది ముఖంపై ఉన్న నల్ల మచ్చలను పోగొట్టి, చర్మం కాంతివంతంగా, మృదువుగా మారుతుంది. బియ్యం కడిగిన నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకుంటే ముఖం కాంతివంతంగా తయారవుతుంది. అదేవిధంగా, గంజి నీరు జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. కేశ సంరక్షణలో రైస్ వాటర్ ఉపయోగించేందుకు ఒక కప్పు గంజి నీటిలో 20 గ్రాముల మెంతులు అవసరం. రాత్రంతా గంజి నీటిలో మెంతులు నానబెట్టాలి. ఆ మర్నాడు ఉదయం మెంతులను వేరు చేసి గంజిని స్ప్రే బాటిల్ పోసుకుని జుట్టు మీద స్ప్రే చేసుకోవాలి. లేదంటే, ఆ గంజినీటిని మొత్తం తలకు పట్టేలా బాగా అప్లై చేసుకోవాలి. పది నిమిషాల తర్వాత కడిగేయాలి. కేవలం గంజి నీటిని మాత్రమే తలకు అప్లై చేయడం వల్ల కూడా జుట్టు రాలడాన్ని నివారించవచ్చు. జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.



## నీళ్లను రోజూ అసలు ఎంత మోతాదులో తాగాలి..? నీళ్లను సరిగ్గా తాగితే కలిగే లాభాలు ఏమిటి..?



ఆరోగ్యంగా ఉండాలంటే వేళకు తగిన పౌష్టికాహారం తీసుకోవడంతోపాటు రోజూ వ్యాయామం చేయాలన్న విషయం అందరికీ తెలిసిందే. దీంతోపాటు రాత్రి పూట తగినన్ని గంటల పాటు నిద్రించాల్సి కూడా ఉంటుంది. అయితే ఇవన్నీ కాకుండా రోజూ తగినంత మోతాదులో నీళ్లను కూడా తాగాలి. అప్పుడే జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడతాయి. మనం ఆరోగ్యంగా ఉంటాం. అయితే రోజుకు అసలు ఎన్ని నీళ్లను తాగాలి..? అనే విషయంలో చాలా మందికి అనేక సందేహాలు వస్తుంటాయి. ఈ క్రమంలోనే ఇందుకు వైద్యులు సరైన సమాధానం చెబుతున్నారు. వారు ఏమంటున్నారంటే.. ఎవరైనా సరే తమ శరీర బరువును బట్టి రోజుకు నిర్దిష్టమైన మోతాదులో నీళ్లను తాగాల్సి ఉంటుందని సూచిస్తున్నారు.సహజంగా శరీరంలో కొలెస్ట్రాల్ కరిగించే ఆహారాలు ఇవే.. తప్పక తీసుకోండి నేటి కాలంలో అనేక మంది చిన్న వయసులోనే కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. కొలెస్ట్రాల్ ప్రాథమికంగా ఒక రకమైన లిపిడ్. శరీరానికి అవసరమైన విధులు నిర్వర్తించడానికి ఇది చాలా అవసరం. ఈ కొలెస్ట్రాల్ ఈస్ట్రోజెన్, టెస్టోస్టెరాన్ వంటి హార్మోన్లను తయారు చేయడానికి సహాయపడుతుంది. ఈ కారణాల వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ ఉండటం చాలా ముఖ్యం. అయితే దీని పరిమాణం పెరిగితే మాత్రం ప్రమాదమే. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్, మంచి కొలెస్ట్రాల్ అనే రెండు రకాల కొలెస్ట్రాల్ ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ లేదా మొత్తం పెరిగినప్పుడు అనేక సమస్యలు వస్తాయి. ఈ కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి కొన్ని ఆహారాలు తీసుకోవాలి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఈ రోజుల్లో చాలా మంది ఓట్ మీల్ తింటున్నారు. ఇందులో కొలెస్ట్రాల్‌ను కరిగించి నియంత్రించడంలో సహాయపడే కరిగే ఫైబర్ ఉంటుంది. ఇందులో మోనోశాచురేటెడ్ కొవ్వు కూడా ఉంటుంది. అలాగే కొన్ని రకాల పండ్లు కూడా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండెను ఆరోగ్యంగా ఉంచడంతోపాటు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. యాపిల్స్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. కాబట్టి రోజూ యాపిల్స్ తప్పక తినాలి. రెడ్ మీట్, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ వంటి ఆహారాలను పూర్తిగా మానుకోవాలి. అవి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. అలాగే, ప్రాసెస్ చేసిన ఆహారాలు, కేకులు, కుకీలు, పేస్ట్రీలు, జున్ను, నెయ్యి, వెన్న, చీజ్, జామ్ వంటి వాటికి కూడా దూరంగా ఉండాలి. మీగడ పాలు, దానితో చేసిన ఆహారం, నెయ్యి-వెన్న వీలైనంత తక్కువగా తీసుకోవాలి. అలాగే తగినంత నీళ్లు త్రాగాలి. దానితో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం తప్పనిసరి. సరైన ఆహారాల అలవాట్లు సగం జబ్బులను నయం చేస్తుంది.

## సంపూర్ణ ఆరోగ్యానికి పాలు, నెయ్యి, వెన్న ఎంత మోతాదులో తీసుకోవాలో తెలుసా?



మనలో చాలా మంది పాల ఉత్పత్తులు తినడానికి ఇష్టపడరు. కానీ చీజ్ తో పిజ్జా తినడానికి ఇష్టపడతాడు. పిజ్జాతో చీజ్ తినడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. కానీ రోజు వారీ ఆహారంలో పాలు, తక్కువ మొత్తంలో జున్ను వంటి పాల ఉత్పత్తులు తింటే ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు. పాలు పోషకాల గని చాలామందికి తెలుసు. ఈ సూపర్ ఫుడ్ నుంచి జున్ను, పెరుగు, లస్సీ, నెయ్యి, వెన్న వంటి ఆహారాన్ని తయారు చేస్తారు. కానీ నెయ్యి-వెన్న, జున్ను ఎక్కువగా తినడం ప్రమాదకరం. అందుకే ఏ ఆహారం తింటే ఎలాంటి లాభాలు పొందుతారో తెలుసుకోవాలి. అప్పుడే ఆహారం సమతుల్యంగా ఉంటుంది. పాలు అధిక మొత్తంలో ప్రొటీన్లు, కాల్షియం, విటమిన్ బి12, విటమిన్ డి పాలలో ఉంటాయి. ఈ పానీయంలో ఫాస్ఫేట్, పొటాషియం కూడా ఉంటాయి. టీ, కాఫీలలో పాలు కలపడడానికి బదులు.. పాలల్లో పసుపు పొడి కలుపుకుని తాగితే ప్రయోజనాలు పొందవచ్చు. తక్కువ కొవ్వు పాలు తాగేందుకు ప్రయత్నించాలి. చీజ్‌లో ప్రొటీన్, క్యాల్షియం ఉంటాయి. చీజ్‌లో విటమిన్ ఎ, బి12, జింక్ కూడా ఉన్నాయి. ఇంట్లో తయారుచేసిన పిజ్జా, పాస్తా, శాండ్‌విచ్‌లు వంటి ఆహారాలలో చీజ్ కలపవచ్చు. పెరుగు క్యాల్షియం, ప్రొటీన్‌లతో పాటు పెరుగులో ప్రోబయోటిక్స్ అధికంగా ఉంటాయి. ఈ ఆహారం పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పుల్లటి పెరుగు జీర్ణాశయంలోని మంచి బ్యాక్టీరియాను పెంచడానికి సహాయపడుతుంది. ఓట్స్, పండ్లను పుల్లని పెరుగుతో కలిపి తినవచ్చు. లేదా స్మూతీ తయారు చేసి తినవచ్చు. కానీ అందులో చక్కెర జోడించకూడదు. నెయ్యి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. నెయ్యిలో అధిక మొత్తంలో కొవ్వు, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. నెయ్యిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెకు మేలు చేస్తాయి. ఆహారంలో కొద్ది మొత్తంలో నెయ్యి తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగవు. వెన్నజి వెన్నలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. సంతృప్త కొవ్వులు కూడా ఉంటాయి. కాబట్టి తక్కువ మోతాదులో వెన్న తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. వంటల్లో వెన్న, నెయ్యిని ఉపయోగించవచ్చు. ఆహారంలో పాల ఉత్పత్తులను వినియోగించడం వల్ల కలిగే అదన ప్రయోజనాలు పాలు, పాల ఉత్పత్తులు ఎముకల ఆరోగ్యాన్ని నిర్మించడంలో సహాయపడతాయి. పాల ఉత్పత్తులలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. అవి బలమైన, దృఢమైన ఎముకలను నిర్మించడంలో సహాయపడతాయి. పండ్లు, కూరగాయలతో పాటు పాల ఉత్పత్తులను కూడా తప్పరిసరిగా తీసుకోవాలి. ఇది అధిక రక్తపోటు ప్రమాదాన్ని నివారిస్తుంది. పేగుల ఆరోగ్యానికి ప్రోబయోటిక్స్ అవసరం. పుల్లని పెరుగు నుంచి పోషకాహారం లభిస్తుంది. పుల్లటి పెరుగు తింటే జీర్ణ సమస్యలు దూరమవుతాయి.

## సహజంగా శరీరంలో కొలెస్ట్రాల్ కరిగించే ఆహారాలు ఇవే.. తప్పక తీసుకోండి

నేటి కాలంలో అనేక మంది చిన్న వయసులోనే కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. కొలెస్ట్రాల్ ప్రాథమికంగా ఒక రకమైన లిపిడ్. శరీరానికి అవసరమైన విధులు నిర్వర్తించడానికి ఇది చాలా అవసరం. ఈ కొలెస్ట్రాల్ ఈస్ట్రోజెన్, టెస్టోస్టెరాన్ వంటి హార్మోన్లను తయారు చేయడానికి సహాయపడుతుంది. ఈ కారణాల వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ ఉండటం చాలా ముఖ్యం. అయితే దీని పరిమాణం పెరిగితే మాత్రం ప్రమాదమే. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్, మంచి కొలెస్ట్రాల్ అనే రెండు రకాల కొలెస్ట్రాల్ ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ లేదా మొత్తం పెరిగినప్పుడు అనేక సమస్యలు వస్తాయి. ఈ కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి కొన్ని ఆహారాలు తీసుకోవాలి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఈ రోజుల్లో చాలా మంది ఓట్ మీల్ తింటున్నారు. ఇందులో కొలెస్ట్రాల్‌ను కరిగించి నియంత్రించడంలో సహాయపడే కరిగే ఫైబర్ ఉంటుంది. ఇందులో మోనోశాచురేటెడ్ కొవ్వు కూడా ఉంటుంది. అలాగే కొన్ని రకాల పండ్లు కూడా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండెను ఆరోగ్యంగా ఉంచడంతోపాటు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. యాపిల్స్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. కాబట్టి రోజూ యాపిల్స్ తప్పక తినాలి. రెడ్ మీట్, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ వంటి ఆహారాలను పూర్తిగా మానుకోవాలి. అవి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. అలాగే, ప్రాసెస్ చేసిన ఆహారాలు, కేకులు, కుకీలు, పేస్ట్రీలు, జున్ను, నెయ్యి, వెన్న, చీజ్, జామ్ వంటి వాటికి కూడా దూరంగా ఉండాలి. మీగడ పాలు, దానితో చేసిన ఆహారం, నెయ్యి-వెన్న వీలైనంత తక్కువగా తీసుకోవాలి. అలాగే తగినంత నీళ్లు త్రాగాలి. దానితో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం తప్పనిసరి. సరైన ఆహారాల అలవాట్లు సగం జబ్బులను నయం చేస్తుంది.

Crime News ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక



# రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్ల పెంపు జరగాలి!

తెలంగాణలో బీసీ రిజర్వేషన్ అంశం రాజకీయ, చట్టపరమైన చర్చలకు కేంద్రబిందువుగా మారింది. 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ "కామారెడ్డి బీసీ డిక్లరేషన్" ద్వారా స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత దీనికి అనుగుణంగా అసెంబ్లీలో బిల్లును ఆమోదించి గవర్నర్ వద్దకు పంపితే అది అటునుంచి రాష్ట్రపతికి చేరింది. నెలలు గడుస్తున్నా ఆమోదం పొందకపోవడం, హైకోర్టు సెప్టెంబర్ 30 లోగా స్థానిక ఎన్నికలు నిర్వహించమని ఆదేశించడం వంటి పరిణామాలు పోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ సర్కార్ జీవో నెం.9 జారీ చేసింది, గ్రామ, వార్డు స్థాయి ఎన్నికల్లో 42% రిజర్వేషన్లను అమలు చేయాలని ఉద్దేశించింది. ఇది రాజ్యాంగ విరుద్ధంగా తీసుకు రాబడిందని కొందరు హైకోర్టును ఆశ్రయించడంతో కథ మళ్లీ మొదటికి వచ్చింది. ప్రభుత్వం, పిటిషనర్ తరపున వాదనలు విన్న తెలంగాణ హైకోర్టు ఈ జీవో పై మధ్యంతర స్టే ఇచ్చింది. దీంతో ఎన్నికల నోటిఫికేషన్ బ్రేక్ పడింది. ఈ తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరుకున పడేసినట్టు అయ్యింది.

రాజకీయ, చట్టపరమైన వర్గాల్లో ఈ స్టే చర్చనీయాంశమైంది. చాలామంది ఈ స్టేను ముందుగానే ఊహించారు. కొందరు నాయకులు స్థానిక అభ్యర్థుల్ని 'ఎన్నికల ముందు ఖర్చులు పెట్టకండి' అని కూడా హెచ్చరించారు. ఈ అంశం కేవలం స్టేకి మాత్రమే పరిమితం కాదు. ఇది భారత రిజర్వేషన్ విధానం, రాజ్యాంగ సవాళ్లు, రాజకీయ మార్పులను కదిపే అంశంగా మారింది. ముఖ్యంగా, రిజర్వేషన్లకు 'ట్రిపుల్ టెస్ట్' సామాజిక, విద్యా వెనుకబాటుతనం, సరైన ప్రాతినిధ్యం లేకపోవడం, రిజర్వేషన్లు యాభై శాతానికి లోబడి ఉండడం మొదలైన అంశాల్ని 1992 ఇంద్రా సాహ్నీ కేసులో సుప్రీం కోర్టు నిర్ణయించింది. 2024 తెలంగాణ కులగణన సర్వే డేటా ఈ టెస్ట్‌ను అవసరమైన ఎంపిరికల్ లోపాలను ఎత్తి చూపుతోందన్న విమర్శలు వస్తున్నాయి.

2011 సెన్సస్ ప్రకారం తెలంగాణ జనాభా 3.50 కోట్లు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత గత ప్రభుత్వం చేసిన 2014 సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 3.63 కోట్లు, కానీ 2024 కులగణనలో మొత్తం జనాభా 3.70 కోట్లుగా నమోదైంది. 2011 నుండి 2014 మధ్య మూడేళ్లలో 13 లక్షలు (సగటున ఏడాదికి 4.33 లక్షలు) జనాభా పెరిగింది. ఇంతకన్నా తక్కువ సగటున ఏడాదికి నాలుగు లక్షల జనాభా పెరిగినా 2014 నుండి 2024 మధ్య దాదాపు 40 లక్షల జనాభా పెరగాలి, కానీ 2014 (3.63 కోట్ల జనాభా) నుండి 2024 (3.70 కోట్ల జనాభా) అంటే పది సంవత్సరాల్లో 7 లక్షలు మాత్రమే పెరిగినట్టు చూపడం డేటా డొల్లతనాన్ని సూచిస్తుంది. ఈ అస్పష్టత ట్రిపుల్ టెస్ట్‌లో వెనుకబాటుతనం, ప్రాతినిధ్యం వంటి అంచనాల్ని ప్రభావితం చేస్తుంది.

ఎడిటోరియల్

2024లో జరిగిన కులగణన ప్రకారం సామాజిక వర్గాల వారీగా జనాభా శాతం ఈ విధంగా ఉంది..ఓసీ - 15.79%, బీసీ - 46.25 %, ఎస్సీ - 17.43%, ఎస్టీ - 10.45%, ముస్లిం మైనార్టీ - 12.56% (ఇందులో బీసీ -10.08, ఓసీ -2.48) ఉన్నారు.. ఈ సర్వే ప్రకారం హిందూ బీసీలు 46%, మొత్తంగా చూస్తే (ముస్లిం మైనార్టీలను కలుపుకుంటే) 56.33% గా ఉన్నారు. కానీ ప్రభుత్వం చెప్తున్నట్టుగా సర్వేలో పాల్గొనని వారు 16లక్షల మంది (3%) డేటా లేకపోవడం వల్ల మొత్తం జనాభాలో వారు ఏ కేటగిరి వారో తెలియని పరిస్థితి నెలకొని ఉంది. ఈ అంశమే రిజర్వేషన్ పెంపు వాదనల్ని బలహీనపరుస్తుంది, ఎందుకంటే సుప్రీం కోర్టు 'క్వాంటిటేటివ్ ఎంపిరికల్ డేటా' ఆధారంగా మాత్రమే రిజర్వేషన్ ఆమోదించాలని చెప్పింది. అలాగే, ముస్లింలను బీసీల నుంచి మినహాయిస్తే, బీసీల జనాభా 46% మాత్రమేనని కులగణన లెక్కలు చెబుతున్నాయి. మేడ్చల్-మల్కాజ్‌గిరి, హైదరాబాద్ (ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్నవి) జిల్లాల్లో స్థానిక ఎన్నికలు జరగడం లేదు. మిగిలిన 31 జిల్లాల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం 42% రిజర్వేషన్ కల్పించాలంటే ఉపవర్గీకరణ అనివార్యం.

బీసీల్లో దాదాపు 120 కులాలు ఉండగా, కేవలం నాలుగైదు కులాలు మాత్రమే రిజర్వేషన్ ద్వారా లబ్ది పొందుతున్నాయన్న ఆరోపణలు బీసీ సమాజం నుండే వ్యక్తం అవుతున్నాయి. మేమెంతో మాకంత నినాదం సరైందే కానీ, అన్ని వర్గాల్లో ఒక శాతం కూడా లేని కులాలు రాష్ట్రంలో వందకు పైగా ఉన్నాయి. మరి వారికెలా రిజర్వేషన్ కేటాయిస్తారన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది. అందుకే ఉప వర్గీకరణ (BC-A, B, C, D, E లో సమతుల్య పంపిణీ) అవసరమని, లేకపోతే రిజర్వేషన్ స్ఫూర్తి నీరుగారిపోతుందని కొందరు బీసీ నేతలు అభిప్రాయ పడుతున్నారు. వాస్తవానికి ఎమ్మెల్యే, ఎంపీలు దేవుడెరుగు కనీసం సర్పంచ్, ఎంపీటీసీలుగా గెలవని బీసీ కులాలు చాలానే ఉన్నాయి. ఉప వర్గీకరణ జరిగినపుడే వారికి రాజ్యాంగ ఫలాలు దక్కే అవకాశం ఉంటుంది.

హైకోర్టులో రెండు రోజులు జరిగిన వాదనల్లో పిటిషనర్లు 42% బీసీ రిజర్వేషన్‌తో మొత్తం రిజర్వేషన్ 67% (SC 15%, ST 10%, BC% 42%) అవుతుందని, ఇది సుప్రీం కోర్టు నిర్దేశించిన 50% పరిమితిని ఉల్లంఘిస్తుందని వాదించారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం (2018) సెక్షన్ 285%ూ% కూడా 50% దాటకూడదని చెబుతోంది. ట్రిపుల్ టెస్ట్ పాస్ కాలేదని, గవర్నర్ ఆమోదం లేకపోవడం (బిల్లులు పెండింగ్) వంటి వాదనలు లేవనెత్తారు. ప్రభుత్వం తరపున న్యాయవాదులు 2024 లో జరిగిన %ాజుజుజుూజ% సర్వే ప్రకారం జనాబా దామాషా ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని వాదించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ద్వారా 50% కోటా దాటిందని తెలిపారు. కానీ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ ఆమోదం పొంది, రాజ్యాంగ సవరణ జరిగి చట్టంగా మారి అమలులోకి వచ్చింది. ఇదే తరహాలో బీసీ రిజర్వేషన్ పార్లమెంట్ ఉభయసభల ఆమోదంతో చట్టంగా మారితే ఇన్ని చిక్కులు ఉండేవి కావు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు జీవో 9 మీద స్టే ఇచ్చింది. ప్రభుత్వానికి 4 వారాల్లో కౌంటర్ ఫైల్ చేయాలని, పిటిషనర్లకు 2 వారాల్లో రిప్లై ఇవ్వాలని ఆదేశించింది. తదుపరి విచారణ 6 వారాల్లో జరగనుంది. ఈ లోగా బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు జూబ్లి హిల్స్ ఉప ఎన్నిక కూడా ముగియనుంది.

తమిళనాడు మోడల్ తెలంగాణలో సాధ్యం కాకపోవచ్చు. అధికార కాంగ్రెస్ పార్టీ పాత జీవోలు, రీనోటిఫికేషన్ తో ముందుకు వెళ్తుందా? లేదా సుప్రీంలో పోరాటం చేస్తుందా లేదా తమవంతు ప్రయత్నం తాము చేశామని ప్రజల్లోకి వెళ్లి, పార్టీ పరంగా 42% సీట్లను బీసీలకు కేటాయిస్తుందా అన్నది తేలాల్సి ఉంది. కేంద్రం 2026లో జనగణనతో పాటు కులగణన ప్రారంభిస్తుంది, దాని డేటా రిజర్వేషన్‌లపై ఏ మేరకు ప్రభావం ఉంటుందో చూడాలి. తెలంగాణ కులగణన సర్వే లోపాలు, బీసీల్లో ముస్లిం, మైనార్టీలను కలపడం, బీసీ ఉపవర్గీకరణ లేకపోవడం మొదలైనవి ట్రిపుల్ టెస్ట్‌కు సవాళ్లు. కోట్లాది మంది ఓటర్లు ఎదురుచూస్తున్న స్థానిక ఎన్నికలు ఆలస్యమైతే, గ్రామీణ అభివృద్ధి, సెంట్రల్ గ్రాంట్లు కూడా ప్రభావితమవుతాయి.బీసీలకు సమతుల్య ప్రాతినిధ్యం లేకపోతే, సామాజిక అసమానతలు పెరుగుతాయి. రాజకీయ పార్టీలు మేమే బడుగు బలహీన వర్గాలకు మేలు చేసేవారమని చెప్పుకోవడం కంటే బలమైన ఎంపిరికల్ డేటా, ఉపవర్గీకరణతో రాజ్యాంగ, చట్టపరమైన మార్గాలు ఎంచుకోవాలి.

-యం.అర్జున్, హైదరాబాద్

# తొలిదశలో గుర్తింపుతో రొమ్ము క్యాన్సర్‌కు పూర్తి చికిత్స

**(13 అక్టోబరు "ప్రపంచ రొమ్ము క్యాన్సర్ దినం" సందర్భంగా)**



ప్రపంచవ్యాప్తంగా మహిళా లోకానికి రొమ్ము క్యాన్సర్ శాపంగా, ప్రాణాంతకంగా మారుతోంది. రొమ్ములో కణాజాలం నియంత్రణ లేకుండా పెరగడంతో ట్యూమర్లు లేదా గడ్డలు ఏర్పడి బ్రెస్ట్ క్యాన్సర్ రోగానికి దారి తీస్తుంది. 2022లో దాదాపు 2.3 మిలియన్ల ప్రపంచ మహిళల్లో రొమ్ము క్యాన్సర్ గుర్తించబడడం, 6.7 లక్షల మహిళలు ఆ ప్రమాదకర వ్యాధితో పోరాడి ప్రాణాలు వదలడం జరిగింది. పౌర సమాజంలోని తల్లులు, సోదరీమణులు, స్నేహితురాళ్లు, కూతుర్లు రొమ్ము క్యాన్సర్ బారిన పడకుండా పురుష సమాజం తగు జాగ్రత్తలు తీసుకుంటూ వారిలో వ్యాధి పట్ల అవగాహన పెంచాలి. వ్యాధి సోకిన మహిళలకు ఆత్మవిశ్వాసం, ధైర్యం నూరి పోయాలి. క్రమం తప్పకుండా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించాలి. వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను చెప్పాలి.

**ప్రపంచ రొమ్ము క్యాన్సర్ దినం-2025:**

అభివృద్ధి చెందిన దేశాల్లో రొమ్ము క్యాన్సర్ వ్యాధి నుంచి 90 శాతం, భారత్‌లో 66 శాతం, అల్పాదాయ దేశాల్లో 40 శాతం వరకు మహిళలు బయట పడడం జరుగుతోంది. వైద్య ఆరోగ్యశాఖలు ఇతర సంస్థల సమన్వయంతో రొమ్ము క్యాన్సర్ నుంచి మహిళలను రక్షించాలి. ప్రాణాంతకమైన రొమ్ము క్యాన్సర్ పట్ల అవసరమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రతి ఏట 13 అక్టోబర్ రోజు "ప్రపంచ రొమ్ముక్యాన్సర్ దినం (వరల్డ్ బ్రెస్ట్ క్యాన్సర్ డే)" పాటించడం ఆనవాయితీగా మారిపోయింది. సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ, తొలి దశలో గుర్తించడం, సరైన వైద్యం చేయించుకోవడం వల్ల రొమ్ముక్యాన్సర్‌ను పూర్తిగా నయం చేయడానికి అవకాశం ఉన్నది. రొమ్ము క్యాన్సర్ రోగ లక్షణాల్లో రొమ్ములో గడ్డలు ఏర్పడడాన్ని గుర్తించడం, రొమ్ము వాపు, రొమ్ము ఆకారం లేదా పరిమాణం మారడం, రొమ్ములోంచి రక్తం లాంటి ద్రవాలు కారడం, నిపుల్ లేదా తనుమొనలు మృదుత్వం మారడం లేదా నొప్పి రావడం లాంటివి అతి ముఖ్యమైనవని గమనించాలి. రొమ్ములో గడ్డలు ఏర్పడినట్లు గమనించిన మహిళలు వెంటనే వైద్య నిపుణులను సంప్రదించి, చికిత్స ప్రారంభించాలి. రొమ్ము క్యాన్సర్ ప్రచారంలో పింక్ రిబ్బన్లు ధరించి అంకితభావంతో ప్రాణాలు కాపాడే అమూల్య సేవలు అందించాలి.

**రొమ్ము క్యాన్సర్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**

రొమ్ము క్యాన్సర్ బారిన పడకుండా వైద్యులు సూచించిన జీవనశైలి మార్పులు తప్పనిసరిగా చేసుకోవాలి. శరీర బరువును అదుపులో పెట్టుకోవడం, పోషకాహారం తీసుకోవడం, రోజు వ్యాయామం చేయడం, దురలవాట్లకు దూరంగా ఉండడం, శిశువులకు తల్లులు రొమ్ముపాలు పట్టించడం, తరుచుగా పరీక్షలు చేయించుకోవడం, తొలి దశలో గుర్తించి పూర్తిగా నయం చేయించుకోవడం లాంటి అంశాలను మహిళలతో పాటు పురుష సమాజం కూడా తెలుసుకొని మన కుటుంబాల్లోకి రొమ్ము క్యాన్సర్ రాకుండా తగు జాగ్రత్తలతో అడ్డుకట్ట వేద్దాం. రొమ్ము క్యాన్సర్‌తో ప్రాణాలు కోల్పోవడాన్ని తెలివిగా తప్పిద్దాం.

వందల రకాల క్యాన్సర్లలో రొమ్ము క్యాన్సర్ ముప్పు అధికంగా మారుతుంది. పేదరికంతో పోరాడుతున్న అభాగ్య మహిళల్లో ఇలాంటి ప్రాణాంతక వ్యాధి గురించి అవగాహన లేదు. ఈ పరిస్థితుల్లో కుటుంబ పెద్దలు తమదైన శైలిలో లేదా నిపుణులతో అవగాహన పెంచాలి. చేతులు కాలక ముందే ఆకులు సిద్ధం చేసుకోవాలి. వ్యాధి రాకుండానే జాగ్రత్తలు తీసుకోవాలి. వ్యాధి వచ్చినా తొలి దశలోనే పరీక్షలు చేయించుకొని వైద్యాన్ని కొనసాగించాలి. వ్యాధి చికిత్స కన్న నివారణ మార్గాలే మిన్న అని నమ్మాలి.

- డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# ప్రకృతి వైపరీత్యాల పట్ల అవగాహన అవసరం

**అక్టోబర్ 13...
అంతర్జాతీయ విపత్తు నివారణ దినం**



ప్రపంచ వ్యాప్తంగా అనేకానేక దేశాల్లో ప్రకృతి విపత్తులు విరుచుకు పడుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు సృష్టిస్తున్న విధ్వంసంతో ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతున్నాయి. మూడు దశాబ్దాలుగా ఐక్యరాజ్య సమితి అక్టోబర్ 13 నాడు ప్రకృతి విపత్తుల నివారణ దినోత్సవాల ద్వారా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. విపత్తుల ద్వారా కలిగే ఆర్థిక నష్టాలను తగ్గించుకునే అంశాన్ని నినాదంగా ఐరాస స్వీకరించింది. ఈ సందర్భంగా ప్రకృతి వైపరీత్యాల గురించి అవగాహన కలిగి ఉండడం అత్యంత అవసరం. సహజ, సాంస్కృతిక వనరులను ధ్వంసం చేసి, ప్రజలకు తీవ్ర నష్టం కలిగించే ప్రకృతి పరమైన, మానవ ప్రేరేపిత ఆకస్మిక సంఘటనలే విపత్తులు. విపత్తు అనే పదాన్ని ఇంగ్లిష్‌లో "డిజాస్టర్" అంటారు. ఇది మధ్యయుగం నాటి ఫ్రెంచి పదం. దీన్ని మూడు భాషా పదజాలల నుంచి గ్రహించారు. అవి..1) డస్, ఆస్టర్ అనే గ్రీకు పదాలు. 2) డెస్, ఆస్ట్రే అనే ఫ్రెంచ్ పదాలు. 3) డిస్, ఆస్ట్రో అనే లాటిన్ పదాలు గ్రీకు, లాటిన్ భాషల్లో డిజాస్టర్ అంటే 'దుష్టనక్షత్రం' అని అర్థం.

**అలానే విపత్తు అనే పదాన్ని ఇంగ్లీషులో డిసాస్టర్ అంటారు.**

విపత్తు ఒక భయంకర పరిస్థితి. దీంతో సాధారణ జనజీవనం అస్తవ్యస్తం అవుతుంది. పర్యా వరణ స్థితి విచ్ఛిన్నం అవుతుంది. ప్రాణాలను రక్షించడానికి, పర్యావరణాన్ని కాపాడటానికి అవసరమయ్యే అత్యవసర పరిణామమే విపత్తు". భూమి కంపించడం వలన జరిగే వైపరీత్యాలు, జల వైపరీత్యాలు, వడగాలి, అగ్ని, మహమ్మారులు, అంతరిక్షం, ప్రభావాల సంఘటనలు, సౌర జ్వాలలు తదితరాల ప్రభావం మానవ జీవితంపై అధికంగా ఉంది. అలాగే ప్రపంచ యుద్ధాలు, ఉగ్రవాదం, నక్సలిజం, అణు బాంబులు లాంటివి మానవ కారక విపత్తులు విపత్తుల కిందకి వస్తాయి. విపత్తుల వల్ల 1) వరదలు - 30 శాతంబీ 2) తుపానులు - 21 శాతంబీ 3) కరవు- 19 శాతంబీ 4) మహమ్మారి వ్యాధులు - 15 శాతంబీ 5) భూకంపాలు, సునామీలు - 8 శాతంబీ 6) భూతాపాలు - 4 శాతం 7) హిమపాతాలు - 11 శాతంబీ 8) అగ్ని పర్వతాలు - 1 శాతంబీ 9) కీటక దాడులు - 1 శాతంబీ నష్టాలు సంభవిస్తున్నాయి.

ప్రపంచ బ్యాంకు నివేదికల ప్రకారం.. భారత దేశంలో సంభవించే విపత్తుల వల్ల జాతీయ ఆదాయంలో ఏటా 2.25 శాతం నష్టం వాటిల్లుతోంది. 'ప్రివెన్షన్ వెబ్ స్టాటిటిక్స్' రిపోర్ట్ ప్రకారం భారత్‌లో గత మూడున్నర దశాబ్దాలుగా దాదాపు 431 రకాల విపత్తులు సంభవించాయి. వీటి ద్వారా సుమారు 1,43,000 మంది ప్రాణాలు కోల్పోయారు. 15 కోట్ల మంది ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వీటి ప్రభావానికి గురయ్యారు. సుమారు 4,800 కోట్ల అమెరికన్ డాలర్ల ఆస్తి నష్టం జరిగింది. ఇవి ఇప్పటి వరకు భారత దేశంలో, ప్రపంచంలోనూ ఎక్కువసార్లు సంభవించిన విపత్తు 'వరదలు'గా ఆ నివేదిక పేర్కొంది. ప్రకృతి విపత్తులకు భారత్ అంతులేని మూల్యాన్ని చెల్లిస్తోందని ఐక్యరాజ్య సమితి తాజా నివేదిక కుండ బద్దలు కొట్టింది. 20 ఏళ్లలో విపత్తుల కారణంగా దేశం 7,950 కోట్ల డాలర్లు (సుమారు రూ.5.91 లక్షల కోట్లు) నష్టపోయింది. ఆర్థిక నష్టాలు, పేదరికం, విపత్తులు- పేరిట 2017 ఆగస్టులో విడుదలైన నివేదికలో వివిధ, దేశాలు నష్ట పోయిన మొత్తం విలువ 2.9 లక్షల కోట్ల డాలర్లుగా తేలింది. అంతకు ముందు 20 ఏళ్ల వ్యవధి నష్టాల కంటే ఇది రెట్టింపు. ప్రపంచంలో విపత్తుల వల్ల నష్టపోతున్న వారి సంఖ్య 211 మిలియన్లు. విపత్తుల వల్ల భారత్ లో ఏటా 10 బిలియన్ల డాలర్ల నష్టం నష్టం జరుగుతోంది. మన దేశంలో భూమి వరదలకు 12శాతం ( 8శాతం) గురవుతోంది. డిజాస్టర్ నాలెడ్జ్ నెట్‌వర్క్ (ఐడీకేఎన్) రిపోర్టుల ప్రకారం దేశంలోని 29 రాష్ట్రాలు ఏడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 22 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఏదో ఒక విపత్తుకు తరచు గురవు తున్నాయి. దేశంలోని తీరప్రాంతం విశిష్టమైన ప్రకృతి వనరులు, జీవ వైవిధ్యానికి ప్రతీకలు. దేశ ఆర్థిక పరిపుష్టి లో విశేషమైన పాత్ర ఇవి

పోషిస్తున్నాయి. 13 రాష్ట్రాల్లోని 84 జిల్లాలు, అండమాన్, లక్షద్వీప్ కేంద్రపాలిత రాష్ట్రాల్లో 7,500 కిలోమీటర్లలో సముద్రతీర ప్రాంతం విస్తరించి ఉంది. వీటిల్లో గుజరాత్ (1,214 కి.మీ.) ఆంధ్రప్రదేశ్

(7 కి.మీ.) రాష్ట్రాల్లో అధికంగా తీరప్రాంతం ఉంది. అడవులు, చిత్తడి నేలలు, పగడపు దిబ్బలు, ఉప్పునీటి కయ్యలు, ఇసుక నేలలు వంటి జీవవైవిధ్యం తీరప్రాంతాల్లో ఉంటాయి. తీరంలోని యాభై కిలోమీటర్ల లోపు రమారమి ముప్పై కోట్ల మేర జనాభా నివసిస్తుంది. పర్యావరణ సమ తుల్యత లోపించడం వాతావరణంలో పెనుమార్పులు విపత్తులకు మూలకారణం పెరుగుతున్న జనాభా, నగరీకరణ, తీర నియంత్రణ, నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న నిర్మాణాలు, పరిశ్రమలు, ఓడరేవుల విస్తరణ తీరంలోని జీవ వైవిధ్యానికి చేటు తెస్తూ సమస్యకు ఆజ్యం పోస్తున్నాయి. ప్రకృతి వైపరీత్యాలైన తుపానులు, వరదల్లో మృతి చెందేవారికి ప్రభుత్వం నష్ట పరిహారాన్ని ఇస్తోంది. ప్రకృతి విపత్తులు, బీమా రంగం తన పాత్రను ఎక్కువగా నిర్వర్తిస్తూ వస్తూంది. ఈ రంగం, కొన్ని నష్టాలను పూడ్చుటకు తనవంతు సహాయ సహకారాలను అందిస్తుంది. హరికేన్లు, దావాలనాలు, ఇతర విపత్తులు సంభవించి నపుడు ఈ బీమా రంగం సాయం అందిస్తున్నది. 6.10.2009 నాటి రెవిన్యూ డిపార్ట్ మెంట్ జి.వో.23 ప్రకారం పూర్తిగా దెబ్బతిన్న ఇంటికి 5000, పాక్షికంగా దెబ్బతిన్న ఇంటికి 4000, బట్టల కోసం1500 పాత్రల కోసం1500, బియ్యం 20 కిలోలు, కిరోసిన్ 5 లీటర్లు ఇస్తారు. పర్యావరణ పరిరక్షణ చట్టం(1986)కు అనుబంధంగా తీరప్రాంత నియంత్రణ నిబంధనల పేరిట కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సీఆర్ జెడ్) నోటిఫికేషన్‌ను కేంద్ర ప్రభుత్వం 1991లో అమలులోకి తీసుకొచ్చింది కొన్ని వర్గాల కార్య కలాపాలకు అడ్డుగా ఉన్న ఈ నిబంధనలను అమలు చేయడంలో ప్రభుత్వ వ్యవస్థ విఫలమయింది. విదేశీ నౌకా నియంత్రణ, పర్యా వరణ పరిరక్షణ, ప్రమాదకర వ్యర్థాల నిర్వహణ అటవీ, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక చట్టాలు తీరప్రాంత పరిరక్షణతో ముడివడి ఉన్నాయి. 1991 నాటి నిబంధనల్లో తీరాన్ని మూడు విభాగాలు (సీఆర్ జెడ్-1,2,3)గా విభజించారు. ఆయా ప్రాంతాల్లో వివిధ నిర్మాణం చేపట్టడానికి నియంత్రణలు విధించాలి. అయితే పలు ప్రైవేటు, ప్రభుత్వ సంస్థలు చేపట్టే కార్యక్రమాలకు ఇవి అడ్డుగా ఉన్నాయన్న ఉద్దేశంతో నిబంధనల్లో సవరణలు తీసు కొచ్చారు తప్పితే, నోటిఫికేషన్ లక్ష్యాలకు అనుగుణంగా నియమాలు అమలుచేసిన దాఖలాలు తక్కువ. సీఆర్జెడ్ నిబంధనలను 1991 మధ్య కాలంలో 12సార్లు సవరించి వివిధ అభివృద్ధి కార్యక్రమాల విస్తరణకు అనుమతించారు. ఈ నోటిఫికేషన్ అమలుచేయాల్సిన బాధ్యత రాష్ట్రాలదే. అయితే నిబంధనల అన్ని అభివృద్ధి కార్యక్రమాలను నియంత్రించి ప్రకృతి వ్యవస్థలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. అభివృద్ధి పనుల పేరిట మడ అడవులు, హరితవనాలను విచ్చలవిడిగా ధ్వంసం చేస్తున్నారు. ప్రపంచ బ్యాంకు నిధులు, కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లతో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన విపత్తుల యాజమాన్య ప్రణాళికల అమలు మొక్కుబడిగా మారాయి. 2011 నుంచి కేంద్ర ప్రభుత్వ సాయంతో నిర్మించ తలపెట్టిన బహుళ ప్రయోజక షెల్టర్ల దశాబ్దాల క్రితంనాటి తుపాను షెల్టర్లు పూర్తిగా శిథిలమయ్యాయి.

ప్రకృతి వైపరీత్యాల నివారణకై, ప్రణాళికలను బడ్జెట్లో ప్రత్యేకంగా పొందుపరచాల్సిన అవసరం ఉంది. నష్టం అంచనాలో పౌరసమాజం, స్వచ్ఛంద సంస్థలను భాగ స్వాములను చేయాలి.

ప్రకృతి వ్యవస్థలకు హాని కలగకుండా, గొలుసుకట్టు హరిత వనాల పెంపకానికి, మడ అడవుల పునరుద్ధరణకు ప్రత్యామ్నాయ వనీకరణ నిధులను సమకూర్చాలి.

వైపరీత్యాలకు దారి తీయకుండా తీరప్రాంత వనరుల వినియోగం జరిగేలా చర్యలను ప్రభుత్వం ముమ్మరం చేయాలి. క్షేత్రస్థాయి నుంచి పైదాకా ప్రభుత్వ వ్యవస్థల స్పందన బట్టి బాధిత ప్రజలకు భవిష్యత్తులో విపత్తులను ఎదుర్కోగలమనే ధైర్యం కలిగించాలి.

- రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

# హిందూ మతాన్ని స్వీకరించిన తొలి విదేశీ మహిళ సిస్టర్ నివేదిత

**అక్టోబర్ 13... సిస్టర్ నివేదిత వర్ధంతి**

వివేకానందుడి బోధనలకు ప్రభావితమై హిందూ మతాన్ని స్వీకరించిన మొదటి విదేశీ మహిళగా సిస్టర్ నివేదిత చరిత్రను సృష్టించింది. మహిళలకు సరైన విద్యావకాశాలు కల్పించి విద్యా వంతులను చేసినపుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఉద్ఘాటించిన సిస్టర్ నివేదిత మహిళా విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేసింది. ఐర్లాండ్‌లోని కౌంటీ టైరాన్‌లో 1867 అక్టోబర్ 28న ఆమె జన్మించింది. తండ్రి శామ్యూల్ రిచ్‌మండ్ నోబుల్, తల్లి ఇసాబెల్. స్కాట్లాండ్‌కు చెందిన వాళ్లు ఐర్లాండ్‌లో స్థిరపడ్డారు. మత బోధకుడైన శామ్యూల్ కూతురికి తరచు మానవసేవ గురించి చెప్పేవారు. అయితే, ఆమెకు పదేళ్ల వయసులోనే శామ్యూల్ మరణించాడు. తల్లి ఇసాబెల్ పుట్టింటికి చేరడంతో, మార్గరెట్ అక్కడే పెరిగింది. లండన్‌లోని చర్చి బోర్డింగ్ స్కూల్‌లో, హాలిఫాక్స్ కాలేజీలో ఆమె చదువు సాగింది. ఒకవైపు చదువు కొనసాగిస్తుండగానే, పదిహేడేళ్ల వయసులోనే చిన్నపిల్లలకు టీచర్‌గా పాఠాలు బోధించేది. తర్వాతి కాలంలో వింబుల్డన్‌లో స్వయంగా ఒక పాఠశాలను నెలకొల్పింది. కాలేజీ చదువు పూర్తయ్యాక వేల్స్‌కు చెందిన ఒక యువకుడితో నిశ్చితార్థం జరిగింది. నిశ్చితార్థం జరిగిన కొద్ది రోజులకే ఆయన ఆకస్మికంగా మరణించాడు. మార్గరెట్‌కు ఆ షాక్ నుండి త్వరగా తేరుకో లేకపోయింది. మనశ్శాంతి కోసం ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో విరివిగా పాల్గొనేది. ఆమె అలాంటి పరిస్థితుల్లో ఉన్న కాలంలోనే స్వామీ వివేకానంద అమెరికా నుంచి 1895లో లండన్ చేరుకున్నది. లండన్‌లోని ఒక సంపన్నుని ఇంట ఏర్పాటు చేసిన స్వామీ వివేకానంద వేదాంత ప్రసంగం కార్యక్రమానికి ఒక స్నేహితురాలి ద్వారా మార్గరెట్‌కు ఆహ్వానం అందింది. మార్గరెట్ ఆ కార్యక్రమానికి హాజరైంది. అక్కడక్కడ సంస్కృత శ్లోకాలను ఉటంకిస్తూ సాగిన వివేకానందుని వాక్ప్రవాహానికి ఆమె మంత్ర ముగ్ధురాలైంది. ఇక అప్పటి నుంచి లండన్‌లో వివేకానందుని కార్యక్రమాలన్నింటికీ క్రమం తప్పకుండా హాజరయ్యేది. సేవా దృక్పథమే ఆమెను లండన్ నుంచి కలకత్తాకు రప్పించింది. జీవితం అగమ్యంగా మారిన స్థితిలో తారసపడ్డ గురువు స్వామి వివేకా నంద బోధలకు బోధలే శాంతి మార్గమని నమ్మింది. అన్నీ వదులుకుని ఆయనతో కలసి భారత్‌కు వచ్చేసిందామె. అచిర కాలంలోనే సోదరి నివేదితగా భారతీయులకు చిరపరిచితు రాలైంది.

వివేకానందుడి పిలుపుతో ఆమె సముద్రమార్గంలో 1898 జనవరి 28న కలకత్తా చేరుకుంది. వివేకా నందుడి గురువైన రామకృష్ణ పరమహంస సాధనలతో గడిపిన దక్షిణేశ్వర ఆలయాన్ని సందర్శించు కుంది. కలకత్తాలో 1898 మార్చి 11న ఏర్పాటైన బహిరంగ కార్యక్రమంలో స్వామి వివేకానంద తొలిసారిగా మార్గరెట్‌ను ప్రజా నీకానికి పరిచయం చేశారు. కొద్ది రోజులకే ఆమె రామకృష్ణ పరమహంస సతీమణి శారదా దేవిని కలుసుకుని ఆశీస్సులు తీసుకుంది. జీవితాంతం బ్రహ్మచర్య దీక్షను



అవలంబిస్తానని ప్రతిన బూనడంతో స్వామి వివేకానంద ఆమె పేరును 'సోదరి నివేదిత'గా మార్చారు. నివేదిత అంటే భగవంతునికి సమర్పణ చేయబడినది అని అర్థం. నివేదితగా మారిన తర్వాత వివేకానందునితో కలిసి ఆమె విస్తృతంగా భారత దేశమంతటా పర్యటించింది. నిధుల సేకరణ కోసం, ఆధ్యాత్మిక ప్రచారం కోసం అమెరికా కూడా వెళ్లింది. అల్మోరాలో ఉన్న సమయంలో ధ్యానం చేయడంలో శిక్షణ పొందింది. మనసు తన గరిమనాభిని మార్చుకునే ప్రక్రియగా ధ్యాన ప్రక్రియను ఆమె అభివర్ణించింది. భారతదేశం గొప్ప మహిమాన్విత దేశమని పొగుడుతూ పాశ్చాత్య దేశాల్లోని తన మిత్రులకు ఉత్తరాలు రాసేది.

వివేకానంద బోధన గురించి, తనపై వాటి ప్రభావం గురించి తాను రాసిన 'ది మాస్టర్ యాజ్ ఐ సా హిమ్' పుస్తకంలో వివరించింది. ఇతరులపై దయా గుణంతో మెలిగే ఆమె, మంచి అభిరుచిగల కళాకారిణి. సంగీతంలోనూ, చిత్రకళలోనూ ఆమెకు ప్రవేశం ఉండేది. ఉపాధ్యాయురాలిగా పనిచేసిన అనుభవం ఉన్న నివేదిత భారత్‌లోనూ విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేసింది. ముఖ్యంగా బాలికల విద్యకోసం ఆమె 1898 నవంబరులో కలకత్తా లోని బాగ్‌బజారులో పాఠశాలను ప్రారంభించింది. కనీస విద్యలేని బాలికలకు విద్యను అందించడం లక్ష్యంగా ఆమె పనిచేసింది. ప్రాథమిక విద్య అందించడానికి విశేష కృషి చేసింది. అన్నికులాల మహిళలకు చదువు తప్పనిసరిగా రావాలని ఆమె ఆకాంక్షించింది. బెంగాల్ మహిళలతో, మేధావులతో పరిచయాలను ఏర్పాటు చేసుకుని బాలికల విద్యకోసం ఎంతో శ్రమించింది. విశ్వకవి రవీంద్రనాథ టాగూరు, జగదీశ్ చంద్ర బోస్ తదితర ప్రముఖులతో స్నేహసంబంధాలను కొనసాగించింది. 1899 సంవత్సరం మార్చిలో కలకత్తావాసులకు ప్లేగ్ వ్యాధి సోకినప్పుడు తన శిష్యులతో కలిసి వైద్యసేవలు అందించింది. భారత మహిళల ఔన్నత్యం గురించి, ఆచార వ్యవహారాల గురించి న్యూయార్క్ , షికాగో మొదలైన నగరాల్లో ఆమె ప్రసంగించింది.

వివేకానందుని బోధలను యువతరానికి చేరవేసేందుకు అహరహం కృషి చేసింది. కలకత్తాలో ప్లేగు మహమ్మారి వ్యాపించినప్పుడు రోగుల దగ్గరే ఉండి, వారికి సేవలందించింది. భారత జాతీయ, స్వాతంత్ర్యో ద్యమాలకు ఇతోధికంగా తోడ్పాటు నందించింది. విద్యా వ్యాప్తికి, సేవా కార్యక్రమాల అమలుకు విశేషంగా కృషి చేసింది. స్వాతంత్ర్య సమర యోధుడు, ఆధ్యాత్మికవేత్త అరబిందో ఆధ్వర్యంలో వెలువడే 'కర్మయోగి' పత్రికకు సంపాదకురాలిగా సేవలందించింది. మేధా సంపత్తిలో భారతదేశం అద్వితీయమైనదని ప్రపంచానికి చాటింది. భారత స్వాతంత్ర్య పోరాటంలోనూ ఆమె చురుకైన పాత్ర పోషించింది. భారతీయతను పూర్తిగా ఆకలింపు చేసుకున్న ఆమె మహిళావిద్య కోసం ఎంతగానో పాటు పడింది.

1906లో బెంగాల్‌కు వరదలు వచ్చినప్పుడు బాధిత ప్రజలకు ఆమె చేసిన సేవ, అందించిన మానసిక ధైర్యం ఎంతో విలువైనవి. విదేశీయురాలు అయినప్పటికీ భారతీయతను పుణికిపుచ్చుకుని స్వామి వివేకానందతో అనేక దేశాలు పర్యటించి ప్రసంగించిన ఆమె డార్జిలింగ్‌లో ఉండగా, అనారోగ్యానికి గురైన నివేదిత 1911 అక్టోబర్ 13న తన 43వ ఏట తుదిశ్వాస విడిచింది.

భారత దేశంతో, భారత ప్రజలతో మమేకమై జీవించిన ఆమె స్ఫూర్తి నేటికీ కొనసాగుతూనే ఉంది. పలు చోట్ల ఆమె స్మారకచిహ్నాలు, ఆమె పేరిట ఏర్పాటైన పాఠశాలలు, కళాశాలలు, ఆస్పత్రులు నేటికీ ఆమె సేవానిరతికి నిదర్శనాలుగా నిలుస్తున్నాయి.

రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

CrimeNews
ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

## రౌలింగ్ ఊహించిన...

# హ్యారీ పోటర్






ఆధునిక సాహిత్యంలో వచ్చిన ప్రక్రియలు సమాజంలో ఉండే వ్యక్తులను,యావత్ ప్రపంచాన్ని ఎంతో ప్రభావితం చేశాయి. అందులో ప్రధానంగా నవల భిన్నమైన పాత్రను పోషించింది. నవల అనేది మనం ఎప్పుడూ చూడని ప్రపంచాన్ని, మరెన్నో కల్పనలు, దివ్యానుభూతులను కలిగిస్తుంది. నవల చదువుతున్నంత సేపు మానవ ప్రపంచాన్ని మరిచిపోతాం. అలాంటి నవలల్లో ఒకటే "హ్యారీ పోటర్" నవల. నేను చదువుతున్నంతసేపు పాత్రలు నా చుట్టూ తిరుగుతున్నాయా.! అన్నట్లు అనిపిస్తూ.. ఉండేది. ఎప్పుడూ పొందని కొత్త అనుభూతి కలిగింది.

శోకం నుండి శ్లోకం పుడుతుందంటే ఇదేనేమో ! జె.కె.రౌలింగ్ అనే రచయిత్రి జీవితంలో కటిక దరిద్రం, కన్నీరు, ఒంటరితనం అన్ని ఏకమై రౌలింగ్ జీవితంలో సంతోషానికి చోటు లేకుండా చేశాయి. ఒక్క నవల రౌలింగ్ జీవితాన్ని లండన్ మహారాణితో సరిసమానంగా ధనవంతుల పేర్లలో ఒకటిగా నిలిచిపోయేలా చేసింది. ఆ నవలే ప్రపంచవ్యాప్తంగా కొన్ని కోట్ల మందిని వశపరచుకుంది. ఆ నవలే రౌలింగ్ జీవితాన్ని తిరగరాసింది. 1997లో వెలువడిన హ్యారీ పోటర్ అనే నవల ప్రపంచవ్యాప్తంగా 500 మిలియన్ల కాపీలు, 64 భాషలలో ముద్రణ జరిగింది. జె.కె.రౌలింగ్ జీవితంలో జరిగిన ఘటనలు, తన చుట్టూ ఉండే వ్యక్తుల స్వభావాలను మానసికంగా తన మనస్సులో చిత్రీకరిస్తూ.. తనకు ఎదురైన ఆ బాధలను, సంతోషాలను తను చిత్రించిన పాత్రల్లోకి చొప్పించసాగింది. చదివిన పాఠకులకు ఆసక్తి కలిగించేలా ఉండడంతో హ్యారీ పోటర్ నవల అధిక మొత్తంలో అమ్ముడుపోయేది. నిజానికి రౌలింగ్ ఒక చిన్న కంపెనీలో ఉద్యోగిగా పనిచస్తూ, జీవనం సాగిస్తూ ఉండేది. నవల ప్రారంభదశలో ఉన్నప్పుడే తన తల్లి చనిపోయింది. కట్టుకున్న భర్త విడాకులు ఇచ్చి, వెళ్లిపోయాడు. అప్పటికే తనకు కూతురు కూడా ఉంది. తను పనిచేస్తున్న కంపెనీలో రౌలింగ్‌ని ఉద్యోగం నుండి తీసేశారు. 27 ఏళ్ల వయస్సు లో ఒక్కసారిగా ఇటువంటి ఘటనలు ఎదురయ్యేసరికి ఆత్మహత్యాప్రయత్నం కూడా చేయబోయింది. అన్నీ వదులుకొని, నవల రాయడమే తన జీవిత లక్ష్యంగా పెట్టుకుని, చివరకు విజయాన్ని సాధించి, అనంతఖ్యాతిని సంపాదించింది. 1997లో హ్యారీ పోటర్ తత్వవేత్తలు పునర్జన్మ ప్రసాదించే రాయి, 1998లో హ్యారీ పోటర్ మంతనాల గది ,1999 హ్యారీ పోటర్ ఆస్కబాన్ ఖైదీ, 2000లో హ్యారీ పోటర్ నిప్పు కూజ, 2001లో హ్యారీ పోటర్ ఫీనిక్స్ పక్షి వృత్తాంతం, 2005లో హ్యారీ పోటర్ మాయా రాజకుమారుడు, 2007లో హరీ పోటర్ మరణాంతకమైన బోలుగా, 2016లో హ్యారీ పోటర్ శపించబడ్డ పిల్లాడు చివరి సంపుటితో పూర్తి చేశారు.

**మొదటి సంపుటి:**

మొదటి సంపుటిగా వచ్చిన హ్యారీ పోటర్ తత్వవేత్తలు పునర్జన్మ నిచ్చే రాయి అనే నవలా సంపుటిలో హ్యారీ అనే చిన్న పిల్లవాడు హాగ్వార్ట్స్ అనే మంత్రాల పాఠశాలలో చేరుతాడు. హాగ్వార్ట్స్ అనే పాఠశాలను నలుగురు తలపండిన మాంత్రికులు సృష్టించారు. మానవ ప్రపంచానికి రహస్యంగా ఈ మంత్రాల లోకం ఉంటుంది. ఈ పాఠశాలలో పూర్వ విద్యార్థిగా చదువుకున్న టామ్ అనే మాంత్రికుడు మాయాజాలాన్ని చెడుకు ఉపయోగించుకుని, చీకటి శక్తుల రారాజుగా ఎన్నో అకృత్యాలు చేస్తాడు. ఈ నవలలో ప్రతి నాయకుడిగా ముఖ్యపాత్రను పోషిస్తాడు. వాల్డ్ మార్ట్ గా పేరును మార్చుకొని, మాయాజాల మంత్రివర్గాన్ని తన పాదాక్రాంతం చేసుకుంటాడు. వాల్డ్ మార్ట్ ని వ్యతిరేకించిన హ్యారీ తల్లిదండ్రులు అతని చేతిలో చంపబడతారు. కానీ హ్యారీని చంపలేకపోతాడు. ఎందుకంటే హ్యారీ తల్లి ఒక సురక్షా చక్రాన్ని మంత్రిస్తుంది. అందువల్ల వాల్డ్ మార్ట్ మంత్రాన్ని ప్రయోగించేటప్పుడు అతని మంత్రం అతనికే పిడిసి కొట్టడంతో శరీరాన్ని కోల్పోతాడు. హాగ్వార్ట్స్ రక్షణ, పిల్లల రక్షణాబాధ్యతలు చూసుకోవడానికి ప్రసిద్ధిగాంచిన మాయాజాల మాంత్రికులలో ఒకరైన ఆల్బస్ డంబుల్ డోర్ హాగ్వార్ట్స్ ప్రధానోపాధ్యాయునిగా, విద్యార్థులకు ఇష్టమైన వ్యక్తిగా ముఖ్యపాత్రను పోషిస్తారు. మొదటి సంపుటిలో మనకు ప్రసిద్ధ మాయాజాల మాంత్రికుల పరిచయం, హ్యారీ పాఠశాలలో చేరడం, హ్యారీకి కొత్త స్నేహితులు పరిచయం అవ్వడం, అసాధారణ కార్యాలను చేయడం, అలాగే శరీరాన్ని కోల్పోయిన వాల్డ్ మార్ట్ పునర్జన్మ ప్రసాదించే రాయి కోసం ప్రొఫెసర్ స్క్విరల్ సహాయంతో హాగ్వార్ట్స్‌కి రహస్యంగా రావడం, హ్యారీ అతని స్నేహితులు విషయం తెలుసుకొని, అడ్డుకోవడం జరుగుతుంది. రౌలింగ్ కల్పనలతో ప్రస్తుత ప్రపంచాన్ని మర్చిపోయేలా చేస్తుంది. బూజుకర్రతో గాలిలో తేలడం, సూట్ కేసులో ఇంద్రభవనం, డైలీ ప్రోఫెట్ అనే పత్రికలో చిత్రాలు కదలడం, గుడ్లగూబతో లేఖలు పంపించుకోవడం, ఆత్మలు బస్సులను నడపడం, రహస్య మందిరానికి మూడు తలల కుక్కను కాపలాగా పెట్టడం, గాలిలో తేలే గుమ్మడికాయ దీపాలు, మాట్లాడే చెట్లు మరెన్నో కల్పనలు మనల్ని భూతల స్వర్గంలోకి తీసుకెళ్తుంది. చివరిగా రౌలింగ్ తన జీవితం ద్వారా ఒక సత్యాన్ని తెలియజేశారు. మన చుట్టూ ఉన్నవారు మనల్ని ఆదరించకపోయినా మనల్ని మనం ఆదరిస్తే, విజయం వరిస్తుందనే సత్యాన్ని నిరూపించారు.



కోట.విజయ్ కుమార్
ఎమ్.ఏ తెలుగు మొదటి సంవత్సరం
హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం

## పుచ్చకాయ టూటీ ఫ్రూటీ

**కావలసిన పదార్థాలు:** పుచ్చకాయలోని తెల్లటి భాగం ముక్కలు: రెండున్నర కప్పులు చక్కెర: పావు కిలో, ఫుడ్ కలర్: కొద్దిగా (నచ్చిన మూడు రంగులు ఎంచుకోవచ్చు) **తయారీవిధానం:** ముందుగా పుచ్చకాయ మీద ఉన్న ఆకుపచ్చటి చెక్కును తీసేయాలి. తర్వాత ఉండే తెల్లటి మందపాటి పొరను ముక్కలుగా చేసి కుక్కర్‌లో వేసి ఉడికించాలి. తర్వాత నీళ్లు ఒంపి పక్కకు పెట్టుకోవాలి. ఒక బాణట్లోకి పంచదార పోసి డబుల్ తీగపాకం వచ్చేదాకా కలుపుకోవాలి. ఈ పాకాన్ని మూడు విడి విడి గిన్నెల్లోకి తీసుకోవాలి. ఇప్పుడు ఆకుపచ్చ, ఎరుపు, పసుపు ఇలా మనం ఎంచుకున్న ఫుడ్‌కలర్‌లను కొద్దిగా నీళ్లుపోసి కలిపి, ఆయా గిన్నెల్లోని పాకంలో వేసి కలియబెట్టాలి. ఇప్పుడు ఇందాక ఉడికించిన పెట్టుకున్న ముక్కల్ని ఈ మూడు గిన్నెల్లో కొద్ది కొద్దిగా వేసుకోవాలి. పాకం బాగా అంటేలా తిరగబెట్టి గంట సేపు వదిలేయాలి. ఇప్పుడు వాటిని తీసి ఎండబెట్టుకోవాలి. బాగా ఎండితే పుచ్చకాయతో చేసిన టూటీ ఫ్రూటీ సిద్ధం. ఇక ఐస్‌క్రీమ్‌లు, ఫ్రూట్ సలాడ్‌లు ఇలా నచ్చిన చోట వీటిని వాడుకోవచ్చు.

## నీళ్లను రోజూ అసలు ఎంత మోతాదులో తాగాలి..?

సోమవారం 13.10.2025

### నీళ్లను సరిగ్గా తాగితే కలిగే లాభాలు ఏమిటి..?



***ఆరోగ్యంగా ఉండాలంటే వేళకు తగిన పౌష్టికాహారం తీసుకోవడంతోపాటు రోజూ వ్యాయామం చేయాలన్న విషయం అందరికీ తెలిసిందే. దీంతోపాటు రాత్రి పూట తగినన్ని గంటల పాటు నిద్రించాల్సి కూడా ఉంటుంది. అయితే ఇవన్నీ కాకుండా రోజూ తగినంత మోతాదులో నీళ్లను కూడా తాగాలి. అప్పుడే జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడతాయి. మనం ఆరోగ్యంగా ఉంటాం. అయితే రోజుకు అసలు ఎన్ని నీళ్లను తాగాలి..? అనే విషయం లో చాలా మందికి అనేక సందేహాలు వస్తుంటాయి. ఈ క్రమంలోనే ఇందుకు వైద్యులు సరైన సమాధానం చెబుతున్నారు. వారు ఏమంటున్నారంటే.. ఎవరైనా సరే తమ శరీర బరువును బట్టి రోజుకు నిర్దిష్టమైన మోతాదులో నీళ్లను తాగాల్సి ఉంటుందని సూచిస్తున్నారు.***

**బరువును బట్టి ఇలా లెక్కించండి.. ?**

సాధారణంగా ఒక కిలో శరీర బరువుకు సుమారుగా 40 ఎంఎల్ వరకు నీళ్లను తాగాల్సి ఉంటుంది. అంటే ఉదాహరణకు 50 కిలోల బరువు ఉన్నవ్యక్తి 50ఝ40=2000 ఎంఎల్ అంటే సుమారుగా 2 లీటర్ల నీళ్లను రోజుకు తాగాల్సి ఉంటుందన్నమాట. ఇలా ఎవరికి వారు తమ శరీర బరువుకు ఎన్ని నీళ్లను తాగాలో లెక్కించి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ విధంగా నీళ్లను తాగితే ఎంతో ప్రయోజనం కలుగుతుంది. అయితే వ్యాయామం చేసేవారు లేదా శారీరక శ్రమ చేసేవారు తమ శరీర బరువు ప్రకారం నీళ్లను తాగడంతోపాటు అదనంగా మరో లీటర్ నుంచి 2 లీటర్ల వరకు నీళ్లను తాగాల్సి ఉంటుంది. దీని వల్ల శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటుంది. శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. నీరసం, అలసట రాకుండా అడ్డుకోవచ్చు. ఇక వేడి వాతావరణంలో ఉండే వారు సాధారణం కన్నా కాస్త ఎక్కువగానే నీళ్లను తాగాలి.

**వీరికి ఎక్కువ నీళ్లు అవసరం..**

జ్వరం వచ్చినవారు, వాంతులు, విరేచనాలు అవుతున్నవారు అధిక మొత్తంలో నీళ్లను తాగాల్సి ఉంటుంది. దీని వల్ల శరీరం కోల్పోయిన ద్రవాలను, ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి పొందడంతోపాటు డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. అయితే మీ మూత్రం రంగును బట్టి కూడా మీరు నీళ్లను ఎక్కువగా తాగుతున్నారా, తక్కువగా తాగుతున్నారా అన్న విషయాన్ని తెలుసుకోవచ్చు. నీళ్లను సరైన మోతాదులో తాగితే మూత్రం లేత పసుపు రంగులో వస్తుంది. మరీ అతిగా నీళ్లను సేవిస్తే మూత్రం కాస్త తెలుపు రంగులో ఉంటుంది. అదే నీళ్లను సరిగ్గా తాగకపోతే ముదురు పసుపు రంగు లేదా గోధుమ రంగులో మూత్రం వస్తుంది. అలాగే మూత్రం దుర్వాసన కూడా వస్తుంది. దీన్ని బట్టి మీరు నీళ్లను తగినంత మోతాదులో తాగుతున్నారా, లేదా అన్న విషయం ఇట్టే తెలిసిపోతుంది.

**ఎన్నో లాభాలు..** ఇక నీళ్లను తగినంత మోతాదులో రోజూ తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. దీని వల్ల నీరసం, అలసట రాకుండా ఉంటాయి. కీళ్లలో గుజ్జు సరిగ్గా ఉండి కదలికలు మెరుగ్గా ఉంటాయి. దీంతో కీళ్ల నొప్పులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే శరీర ఉష్ణోగ్రత నియంత్రణలో ఉంటుంది. ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సులభంగా శోషించుకుని శరీర భాగాలకు అందజేస్తుంది. దీని వల్ల పోషకాహార లోపం రాకుండా చూసుకోవచ్చు. కండరాలు ప్రశాంతంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. కండరాలు పట్టుకుపోకుండా, నొప్పులు రాకుండా చూసుకోవచ్చు. నీళ్లను రోజూ తగిన మోతాదులో తాగుతుంటే శరీర మెటబాలిజం సరిగ్గా ఉంటుంది. దీని వల్ల క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. సాధారణంగా చాలా మంది నీళ్లను సరిగ్గా తాగకపోవడం వల్ల డీహైడ్రేషన్ ఏర్పడి తలనొప్పి వస్తుంది. మీకు కూడా తరచూ తలనొప్పి వస్తుంటే మీరు నీళ్లను తగిన మోతాదులో తాగుతున్నారో లేదో గుర్తించండి. దీని వల్ల తలనొప్పికి అసలు కారణం తెలిసిపోతుంది. నీళ్లే కారణం అయితే నీళ్లను తగిన మోతాదులో తాగుతుంటే ఆ తలనొప్పి ఇట్టే తగ్గిపోతుంది.

**జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..**

అలాగే నీళ్లను సరైన మోతాదులో తాగితే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. మలబద్దకం తగ్గుతుంది. పేగుల్లో ఆహారం కదలికలు సరిగ్గా ఉంటాయి. చర్మం సాగే గుణాన్ని పొందుతుంది. తేమగా మారుతుంది. శరీరంలోని వ్యర్థాలను కిడ్నీలు సులభంగా బయటకు పంపిస్తాయి. దీంతో కిడ్నీలు క్లీన్ అయి ఆరోగ్యంగా ఉంటాయి. కిడ్నీ స్టోన్లు ఏర్పడకుండా చూసుకోవచ్చు. నీళ్లను తగిన మోతాదులో రోజూ తాగడం వల్ల డీహైడ్రేషన్ రాకుండా అడ్డుకోవడంతోపాటు మెదడు పనితీరు మెరుగు పడుతుంది. మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. ఇలా నీళ్లను రోజూ తగిన మోతాదులో తాగుతుంటే అనేక లాభాలను పొందవచ్చు.

## ట్రై కలర్ క్యాప్సికం చట్నీల

**కావలసిన పదార్థాలు...** క్యాప్సికం: 3 (ఎరుపు ఆకుపచ్చ పసుపు పచ్చ రంగువి ఒక్కొక్కటి చొప్పున), మినపప్పు: ఒక టేబుల్ స్పూన్, శనగపప్పు: ఒక టేబుల్ స్పూన్, ఆవాలు: టేబుల్ స్పూన్, మెంతులు: పావు టేబుల్ స్పూన్, ఎండు మిరపకాయలు: ఐదారు, చింతపండు గుజ్జు: టేబుల్ స్పూన్ (లేదా), టమాటాలు: నాలుగు కొత్తిమీర: నాలుగు రెబ్బలు, ఇంగువ: చిటికెడు, ఉప్పు: తగినంత

**తయారు చేసే విధానం...**

ముందుగా కాప్సికంను శుభ్రంగా కడిగి సన్నటి ముక్కలుగా తరిగి పక్కన పెట్టుకోవాలి . పొయ్యి మీద బాణలి పెట్టి అందులో నూనె వేసి, మినపప్పు శనగపప్పు, ఆవాలు, ఎండుమిరపకాయలు, మెంతులను వేసి వేయించుకోవాలి. కాస్త ఇంగువ కూడా జోడించాలి. అవి తీసి పక్కన పెట్టుకున్నాక, అదే నూనెలో ఇందాక సన్నగా తరిగి పెట్టుకున్న క్యాప్సికం ముక్కలను వేసుకొని మగ్గనివ్వాలి. అందులో పులుపు కోసం, మన ఇష్టాన్ని బట్టి చింతపండు రసం కానీ లేదా టమాటా ముక్కలను కానీ వేసుకోవాలి. ఇప్పుడు పోపు చేసిన పప్పుల్ని మిక్సీలో పొడిలా పట్టుకోవాలి. అందులోనే మగ్గించి పెట్టుకున్న క్యాప్సికం ముక్కలను కూడా వేసి తగినంత ఉప్పు కూడా కలిపి కచ్చాపచ్చాగా మిక్సీ పట్టుకోవాలి. తీశాక సన్నగా తరిగిన కొత్తిమీర చల్లుకుంటే రుచికరమైన క్యాప్సికం పచ్చడి రెడీ!



## మార్కెట్

### మూడోవంతు యూపీఐ చెల్లింపులు అసురక్షితంగానే..



ప్రముఖ పేమెంట్ అగ్రిగేటర్ 'గూగుల్ పే' ఇప్పటివరకు ఫ్రాడ్ రిస్క్ ఇండికేటర్ వ్యవస్థలోకి చేరలేదని టెలికాం విభాగం సెక్రటరీ నీరజ్ మిత్తల్ వెల్లడించారు. దీంతో ఆ వేదికగా జరుగుతున్న లావాదేవీలకు ఎలాంటి రక్షణ ఉండటం లేదని వ్యాఖ్యానించారు. ఎఫ్ఆర్ఐలో చేరకపోవడం వల్ల మూడోవంతు యూపీఐ చెల్లింపులు అసురక్షితంగా ఉన్నాయని ఆ విభాగం పేర్కొంది. సైబర్ మోసాలను అరికట్టేందుకు టెలికాం విభాగం 'ఫైనాన్షియల్ ఫ్రాడ్ రిస్క్ ఇండికేటర్ (ఎఫ్ఆర్ఐ)ను ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. బ్యాంకులు, యూపీఐ సర్వీస్ ప్రొవైడర్లు, ఆర్థిక సంస్థలతో ముందుగానే పంచుకున్న సమాచారం ఆధారంగా ఇది పనిచేస్తుంది. డిజిటల్ చెల్లింపులను ఏదైనా మొబైల్ నంబరుకు చేసే సమయంలో ఈ టూల్ తనిఖీ చేస్తుంది. ఏదైనా మొబైల్ నంబరు వల్ల ఆర్థిక మోసం జరిగేందుకు ఎంత అవకాశం ఉందో ఈ రిస్క్ ఇండికేటర్ 'మీడియం', 'హై', 'వెరీ హై'.. ఇలా వర్గీకరిస్తుంది. ఒకవేళ ఏదైనా మొబైల్ నంబరు వల్ల 'హై రిస్క్' ఉంటే.. అదనపు రక్షణ చర్యలను తీసుకునేందుకు బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు, యూపీఐ సర్వీస్ ప్రొవైడర్లకు వీలుంటుంది. ప్రస్తుతం ఎఫ్ఆర్ఐని ఫోన్‌పే, పేటీఎం వినియోగిస్తున్నాయి. ఇక, దేశంలో జరిగే యూపీఐ లావాదేవీల్లో గూగుల్ పే వాటా 30-35శాతంగా ఉంది.

## వెండినీ కొనలేమా?

### పేదల బంగారానికీ రెక్కలు - కిలో ధర రూ.1.67 లక్షలకు



బంగారం ధర పగ్గాల్లేకుండా దూసుకెళ్తుంటే, నేను తక్కువేమీ కాదన్నట్లు వెండీ దాన్ని అనుసరిస్తోంది. దీంతో పెట్టుబడిదారులు వెండిపైనా మదుపు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఏడాది క్రితం రూ.95,000 దరిదాపుల్లో ఉన్న కిలో వెండి ధర ఇప్పుడు రూ.1.67 లక్షలకు చేరింది. అంటే ఏడాదిలోనే దాదాపు 70% వృద్ధి లభించింది. పదేళ్ల కాలంలో వెండి ధరలు స్థిరంగా పెరుగుతూ వచ్చినా, కొవిడ్-19 పరిణామాల తరవాత ఒక్కసారిగా పరిస్థితుల్లో మార్పు వచ్చింది. 2015లో కిలో వెండి సగటు ధర రూ.37,825 మాత్రమే.. ఇప్పుడు రూ.1,67,000కు చేరడం గమనార్హం. ప్రపంచ వ్యాప్త అనిశ్చితుల వల్ల ఈక్విటీ మార్కెట్లపై ప్రతికూల ప్రభావం పడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో సురక్షితం అని భావించడం వల్లే బంగారం, వెండిపై పెట్టుబడులు పెంచుతున్నారు.

**అంతర్జాతీయ పెట్టుబడి పెట్టేద్దాం...**

గతంలో దేవుళ్ల బొమ్మలు, పూజా సామగ్రి, సంపన్నుల ఇళ్లలో పళ్లాలు, గ్లాసులకు వెండిని దేశీయంగా వినియోగించేవారు. 2020 నుంచి పరిస్థితులు మారాయి. పారిశ్రామిక వినియోగం పెరిగి, వెండి 'గ్రోత్ అసెట్'గా మారింది. చిన్న మదుపరులు పెట్టుబడి కోసం వెండిని కొనడం ప్రారంభించారు. ద్రవ్యోల్బణాన్ని తట్టుకునే శక్తి బంగారంతో పాటు వెండికీ ఉందని చెబుతుండటంతో, మదుపరుల్లో ఆసక్తి పెరుగుతోంది. భారతీయ మ్యూచువల్ ఫండ్ల సంఘం (యాంఫీ) తాజా గణాంకాల ప్రకారం వెండి ఈటీఎఫ్‌ల నిర్వహణలో ఉన్న ఆస్తుల విలువ రూ.10,000 కోట్లకు చేరింది. ఇందులో రిటెయిల్ మదుపరుల వాటానే 60%. 'బంగారం ఎటూ కొనలేం. ధరల పెరుగుదలలో అదే తరహాలో రాణిస్తున్న వెండినీ మిస్ కాకుండా చూద్దాం' అనే ధోరణి వల్లే చాలామంది వెండి ఈటీఎఫ్‌లు కొనుగోలు చేస్తున్నారు.

**వినియోగం అధికమై..**

వెండి వినియోగంలో ప్రపంచంలో అయిదో అతిపెద్ద వినియోగదారుగా భారత్ ఉంది. సౌర విద్యుత్ రంగం, విద్యుత్ కార్లు, మొబైల్స్ తదితర రంగాల నుంచి గిరాకీ 40% పెరిగిందని చెబుతున్నారు. ఫలితంగా వెండి దిగుమతులు 25% అధికమయ్యాయి. కొన్ని కేంద్ర బ్యాంకుల తరహాలోనే వెండి నిల్వలు పెంచుకోవాలని ఆర్‌బీఐ ఆలోచిస్తోందనే వార్తలూ వస్తున్నాయి. బంగారు ఆభరణాలకు ప్రత్యామ్నాయంగా, పేదల బంగారంగా వెండిని పేర్కొనే వారు. పుత్తడి ధరలు బెంబేలెత్తిస్తున్నందున, వెండి ఆభరణాల వినియోగం మధ్యతరగతి వర్గీయుల్లోనూ వస్తోంది.

**ఈటీఎఫ్‌ల్లో ఒకేసారి మదుపు చేయలేరు...**

దేశీయంగా వెండి ధరలు, అంతర్జాతీయ రేట్లకు మించి (ప్రీమియం 5.7%) ట్రేడ్ అవుతున్న నేపథ్యంలో.. కోటక్ సిల్వర్ ఈటీఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్ మదుపరుల నుంచి ఏక మొత్తం పెట్టుబడులను స్వీకరించడం తాత్కాలికంగా రద్దు చేసింది. క్రమానుగత పెట్టుబడి (సిప్), ఎస్‌టీపీలకు ఏ ఇబ్బందీ ఉండదని పేర్కొంది. ఈ నిర్ణయం ఈనెల 10 నుంచి అమల్లోకి వచ్చింది. 'ఇప్పుడు ఒకేసారి మదుపు చేసేవారు వెండి వాస్తవ ధరకన్నా 10% అధికంగా చెల్లించాల్సి వస్తోంది. మదుపర్లకు నష్టం రాకుండా ఈ చర్య తీసుకున్నాం' అని కోటక్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ఎండీ, సీఈఓ నీలేష్ షా పేర్కొన్నారు. ఇతర ఫండ్ సంస్థలూ ఇలాంటి చర్యలే తీసుకోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

**జాగ్రత్తగా ఉండాలి...** వెండి ధరల దూకుడు ఆసక్తిగా ఉన్నా.. పెట్టుబడిదారులు చాలా అప్రమత్తంగా మెలగాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బంగారం ధరలతో పోలిస్తే వెండిలో నిలకడ తక్కువ. కొన్నిసార్లు 50% వరకూ దిద్దుబాటు వచ్చాయని గుర్తు చేస్తున్నారు. 2026 నాటికి కిలో వెండి ధర రూ.2.5 లక్షలకు చేరుతుందని జేపీ మోర్గాన్ లాంటి సంస్థలు చెబుతున్నా, నష్టభయమూ ఉందని మరికొన్ని సంస్థలు పేర్కొంటున్నాయి. ఎవరైనా తమ మొత్తం పెట్టుబడుల్లో 10 శాతానికి మించి దీనికి కేటాయించకూడదని వ్యక్తిగత ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు.

**మార్కెట్‌కు మించి....** దేశంలో వెండి సరఫరాలో కొరత తీవ్రంగా ఉంది. అందువల్లే అంతర్జాతీయ ధరలకన్నా, భారతీయ మార్కెట్‌లో వెండి ధరలు ఎక్కువగా ఉంటున్నాయి. సెప్టెంబరు ప్రారంభంలో వెండిపై ప్రీమియం 0.5% కాగా, ఈనెల 9కి 5.7శాతానికి చేరింది. శుక్రవారం ఇంట్రాడేలో ఇది 12 శాతానికి పెరిగింది. ఈ నెలాఖరు వరకు ఇది కొనసాగే అవకాశం ఉందని కోటక్ మ్యూచువల్ ఫండ్ అంచనా వేసింది.

## భారత్‌లో వేతనాలు 9% పెరగొచ్చు




అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితులు ఉన్నప్పటికీ.. వచ్చే ఏడాది (2026) భారత్‌లో వేతనాలు 9% పెరిగే అవకాశం ఉందని ఎయాన్ సర్వే వెల్లడించింది. దేశీయంగా వినియోగం, పెట్టుబడులు పుంజుకుంటుండటం, ప్రభుత్వ విధాన నిర్ణయాలు ఇందుకు దోహదం చేస్తాయని తెలిపింది. ఈ ఏడాది వేతనాల్లో 8.9% వృద్ధి కనిపిస్తోందని.. దీంతో పోలిస్తే వచ్చే ఏడాది వేతనాల్లో పెరుగదల ఎక్కువగానే ఉండనుందని అంచనా వేసింది. 45 రంగాల్లోని 1,060 సంస్థల ప్రతినిధుల నుంచి సేకరించిన అభిప్రాయాల ఆధారంగా ఈ నివేదికను వృత్తి నిపుణుల సేవల సంస్థ అయిన ఎయాన్ రూపొందించింది. ఈ నివేదిక ప్రకారం... రంగాల వారీగా వేతనాల వృద్ధిలో వ్యత్యాసం ఉండొచ్చు. వచ్చే ఏడాది అత్యధికంగా స్థిరాస్తి/మౌలిక సదుపాయాల రంగంలో 10.9%, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల విభాగంలో 10% చొప్పున వేతనాల్లో పెరుగుదల చూడొచ్చు. వాహన తయారీ రంగంలో 9.6%, ఇంజినీరింగ్ డిజైన్ సేవల్లో 9.7%, రిటెయిల్ రంగంలో 9.6%, లైఫ్ సైన్సెస్‌లో 9.6% చొప్పున వేతనాల వృద్ధి నమోదయ్యే అవకాశం ఉంది. సిబ్బంది వలసల రేటు తగ్గుతూ వస్తున్న విషయం కూడా సర్వేలో వెల్లడైంది. 2023లో 18.7 శాతంగా ఉన్న వలసల రేటు 2024లో 17.7 శాతానికిబీ 2025లో 17.1 శాతానికి దిగివచ్చింది. వేరే సంస్థలకు మారకుండా నిపుణులను అట్టేపెట్టుకునేందుకు కంపెనీలు ప్రాధాన్యం ఇస్తున్న విషయాన్ని ఇది తెలియజేస్తోంది. సిబ్బంది సామర్థ్యపరంగా కంపెనీలు మరింత సౌకర్యవంత స్థితిలో ఉంటే.. ఉద్యోగుల నైపుణ్యాలను పెంపొందించేందుకు, అభివృద్ధి కార్యక్రమాలకు కంపెనీలు మరింతగా పెట్టుబడులు పెట్టే వీలుంటుందని సర్వే తెలిపింది. తద్వారా భవిష్యత్ వ్యాపార అవసరాల కోసం ముందుగానే తగిన నైపుణ్యాలతో కూడిన సిబ్బందిని అవి సిద్ధం చేసుకోగలుగుతాయని వివరించింది.

## క్రిప్టో కరెన్సీకి ట్రంప్ షాక్.. చైనాపై అదనపు సుంకాల ఫలితం

అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి ట్రంప్ బాధ్యతలు స్వీకరించాక క్రిప్టో కరెన్సీలు దూసుకెళ్లాయి. అతిపెద్ద క్రిప్టోకరెన్సీ బిట్‌కాయిన్ విలువ గతవారంలో 1,25,000 డాలర్ల (సుమారు రూ.1.10 కోట్ల)కు చేరింది. ట్రంప్ ప్రభుత్వం క్రిప్టో అనుకూల విధానాలు అనుసరించడంతో, వీటి ధరలు దూసుకెళ్తున్నందున, పెట్టుబడులు పెట్టిన మదుపర్లు సంతోషంగా ఉన్నారు. వీరికి ఈనెల 10న గట్టి షాక్ తగిలింది. ఇది కూడా ట్రంప్ నిర్ణయం వల్లే. చైనా ఉత్పత్తులపై ఇప్పటికే 30% దిగుమతి సుంకాన్ని అమలు చేస్తున్న ట్రంప్, మరో 100% సుంకాన్ని వేస్తున్నట్లు ప్రకటించడమే ఇందుకు కారణం. దీంతో క్రిప్టో కరెన్సీల విలువలు ఒక్కసారిగా పతనమై, అంతర్జాతీయంగా క్రిప్టో ట్రేడర్లు 19 బిలియన్ డాలర్ల (సుమారు రూ.1.70 లక్షల కోట్ల) నష్టాలను మూటగట్టుకున్నారు.

**చైనాతో సంబంధం ఏంటి?..** చైనా ఉత్పత్తులపై సుంకాన్ని నవంబరు 1 నుంచి 130% చేస్తామని ట్రంప్ ప్రకటించగానే.. బిట్‌కాయిన్, ఎథేరియమ్, సొలానా, బినాన్స్.. తదితర క్రిప్టో కరెన్సీ ధరలు భారీగా పతనం అయ్యాయి. క్రిప్టో కరెన్సీల్లో చైనా పెట్టుబడులు ఎంతో అధికంగా ఉన్నాయి. చైనా ట్రేడర్ల సంఖ్య కూడా ఎక్కువే. చైనా ట్రేడర్లు పెద్దఎత్తున అమ్మకాలకు దిగడం వల్లే క్రిప్టో కరెన్సీలు భారీగా నష్టపోయాయి. క్రిప్టో ధరలు ఇంకా కొంత దిగివచ్చే అవకాశం ఉందని నిపుణులు వివరిస్తున్నారు.

**మూడేళ్ల బుల్‌మార్కెట్..** బిట్‌కాయిన్, ఇతర క్రిప్టో కరెన్సీల్లో దాదాపు గత మూడేళ్లుగా బుల్‌మార్కెట్ కొనసాగుతోంది. చెప్పుకోదగ్గ పతనం ఇప్పుడే కనిపిస్తోంది. బిట్‌కాయిన్ విలువ జీవనకాల గరిష్ఠమైన 1.25 లక్షల డాలర్ల నుంచి తగ్గి, 1,12,160 డాలర్లకు చేరింది. ఇది లక్ష డాలర్ల స్థాయికి దిగిరావచ్చని క్రిప్టో వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అక్కడ ఆగకుండా ఇంకా కిందకు పడిపోతే క్రిప్టోల బుల్‌మార్కెట్ ధోరణి ముగిసినట్లే. కొద్ది రోజుల్లోనే క్రిప్టో కరెన్సీల మార్కెట్ విలువ 4.30 ట్రిలియన్ డాలర్ల నుంచి 3.74 ట్రిలియన్ డాలర్లకు పడింది. దాదాపు 490 బి.డాలర్ల ట్రేడింగ్ వాల్యూమ్ నమోదు కావడం గమనార్హం. బిట్‌కాయిన్ ధర తగ్గడంతో, క్రిప్టో కరెన్సీల మొత్తం మార్కెట్ విలువలో బిట్‌కాయిన్ వాటా 59 శాతానికి తగ్గింది.

**అరుదైన లోహాలపై చైనా తాజా ఆంక్షలివీ...**

అరుదైన లోహాల తవ్వకం, ప్రాసెసింగ్, టెక్నాలజీ ఎగుమతులపై చైనా మరిన్ని ఆంక్షలు విధించిన నేపథ్యంలోనే, ఆ దేశంపై ట్రంప్ 100% అదనపు సుంకం ప్రకటించారు. అరుదైన లోహాల తవ్వకం, కరిగించడం, వేరుచేయడం, మెటల్ స్మెల్టింగ్, అయస్కాంత ఉత్పత్తుల తయారీతో పాటు ద్వితీయ వనరుల నుంచి అరుదైన లోహాల రీసైక్లింగ్, వినియోగానికి సంబంధించిన సాంకేతికత పరిజ్ఞానం, వాటి వాహకాల ఎగుమతులకు అనుమతులు పొందడాన్ని చైనా తప్పనిసరి చేసింది. భారత్- చైనాబీ అమెరికా-చైనా మధ్య వాణిజ్య చర్చల్లో అరుదైన లోహాల సరఫరా కీలకాంశంగా ఉంది.



## పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం

### పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి,** :పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకుప్రతిఒక్కరూ త మవంతు సహకారం అందించాలని పిఏసి చై ర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు.ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలోభాగంగా హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోనిహఫీజ్ పేట్ పట్టణ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలోజరిగిన పల్స్ పోలి యో కార్యక్రమంలో పిఏసిచైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని వైద్యసిబ్బందితో కలిసి 0-5 సంవత్సరాలలోపుపిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిండుజీవితానికి రెండు చుక్కలు చాలు అని, పోలియోచుక్కలు చిన్నారుల ఆరోగ్య కర భవిష్యత్తుకిచ్చేభరోసా అని, తప్పనిసరిగా పోలియో చుక్కలువేయించి చిన్నారుల జీవితాలలో వెలుగును నింపాలని కోరారు. అదేవి ధంగా 0-5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత దేశం రాష్ట్రం, నియోజకవర్గ స్థాపనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు భాద్యతతో అప్పుడే పుట్టిన పసి బిడ్డ నుంచి ఐదేళ్ల వయస్సు ఉన్న ప్రతి చిన్నారి వరకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఇది మనందరి సామాజిక బాధ్యత అని, మన పిల్లల భవిష్యత్ మనపై ఉంది కనుక ఎన్ని పనులు ఉన్న సరే తలిదండ్రుల తప్పకుండా ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పోలియో రహిత దేశంగా చూడాలని పోలియోవ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష, నాయకులు కావూరి అనిల్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల విశ్వాసానికి అనుగుణంగా పనిచేస్తాం

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, అక్టోబర్** : రాజన్న భక్తుల విశ్వాసానికి అనుగుణంగా ఆలయ అభివృద్ధి పనులు చేస్తామని ప్రభుత్వవిప్, వేములవాడ శాసన సభ్యుడు ఆది శ్రీనివాస్ అన్నారు.ఆదివారం వేములవాడ రాజన్న ఆలయ గెస్ట్ హౌస్ లో మీడియాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూవేములవాడ రాజన్న అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషిచేస్తున్నారు 150 కోట్ల తో అభివృద్ధి పనులు జరుగుతున్నాయిఅన్నారు. ఇప్పటికే 47 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు ప్రారంభంచేసుకున్నాం అని తెలిపారు. శృంగేరి పీఠాదిపతులు,శాస్త్రప్రకారం రాజన్న ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని,ఆలయ విస్తరణ సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులుకలగకుండా అత్యంత ప్రాచీనమైన భీమేశ్వర ఆలయంలోప్రత్యామ్నాయంగా ఆర్జిత సేవలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.భీమేశ్వర ఆలయంలో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందితలెత్తకుండా 3 కోట్ల 40 లక్షలతో భక్తులకు అన్ని సౌకర్యాలుఏర్పాటు చేశామన్నారు. పట్టణ ప్రజలు,ఇతర ప్రముఖులు,ఆలయ పరిరక్షణ సమితి సభ్యులు సూచనలు సలహాలు కూడాఇది వరకు తీసుకున్నామని, నేడు సూచించిన అంశాలను కూడాపరిగణలోకి తీసుకుంటామన్నారు. రాజన్న ఆలయంలో సుమారు 64 నుండి 70 పిల్లర్లతో మండపాల నిర్మాణం చేసే క్రమంలో పెద్ద పెద్ద మిషన్స్ ద్వారా వేయాల్సి ఉంటుందని, ఆ సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భీమేశ్వర ఆలయంలో దర్శనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి ఒక్కడి ఏజెండా కాదని, ఇది రాజన్న భక్తుల ఎజెండాగా పేర్కొన్నారు. 100 సంవత్సరాల కు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు వసతులు కల్పించడానికి ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఇల్లు నిర్మాణం జరిగేటప్పుడు ఇంట్లోనే ఉంటామా ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు. భక్తుల కోసం ఎవరు ఎలాంటి సూచనలు చేసిన తప్పకుండా గౌరవిస్తామన్నారు. రాజన్న ఆలయం బంద్ అనేది అవాస్తవమని, స్వామి వారికి జరిగే నిత్య పూజలు ఏకాంతగా జరుగుతాయని తెలిపారు. ఆలయంలో పనులు జరిగే క్రమంలో మాత్రం భక్తుల రక్షణ కోసం మాత్రం ప్రత్యామ్నాయంగా భీమేశ్వర ఆలయంలో దర్శనాలు ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు.

### నినాదం కథనంతో

## దివంగత వీరనారి చాకలి ఐలమ్మకు దక్కిన గౌరవం



**పాలేరు అక్టోబర్.12( నినాదం) :** నేలకొండపల్లి మండల కేంద్రంలో దివంగత వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాని రోడ్డు డివైడర్ పై ఆ గౌరవంగా పడేశారు. ఈ దారుణం పై నినాదం పత్రికలో మొన్న ప్రచురితమైన చాకలి ఐలమ్మ విగ్రహానికి అవమానం! విగ్రహానికి అమ్ముడు పెట్టారా? అనే శీర్షికలు ప్రజల్లో నిప్పు రాజేశాయి. తెలంగాణ ఆత్మగౌరవానికి చరిత్రకు జరిగిన ఈ ద్రోహం పై ప్రజలు మేధావులు ఒకటై స్పందించారు. ప్రజా స్పందన పత్రిక ప్రభావంతో మండల నాయకులు విగ్రస్థాపన కమిటీ నేతలు ఉరుకుల పరుగుల మీద స్పందించి.తక్షణమే విగ్రహాన్ని ఎత్తైన గౌరవపదమైన స్థలానికి చేర్చి, శుభ్రపరచి పూలమాలలు వేసి పునరుద్ధరణ కార్యక్రమానికి హడావుడిగా నిర్వహించారు.ఇది ప్రజా చైతన్యం సాధించిన తక్షణ విజయం గా నిలిచింది అని ప్రజలు అనుకుంటున్నారు. ఇది ఇలా ఉంటే ఈ హడావుడి చర్యతో ప్రజలు మోసపోవటానికి సిద్ధంగా లేరు. ఉద్యమకారులు ఘాటుగా స్పందిస్తూ. ఐలమ్మ విగ్రహానికి జరిగింది తాత కాల్కిక పునరుద్ధరణ మాత్రమే అని. ప్రతిష్టించిన విప్లవ వీర నారి చాకలి ఐలమ్మ విగ్రహం,కేవలం ఒక విగ్రహం కాదు ఇది తెలంగాణ ప్రజల చరిత్ర సమర స్ఫూర్తి ప్రాంతీయ గౌరవానికి గుర్తుగా నినాదం కథనానికి ముందు నిలుస్తుంది. విగ్రహ సంరక్షణకు శాశ్వత పద్ధతి నిరంతర శుభ్రత నిర్వహణ చుట్టుపక్కల ప్రాంత అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక కావాలని వారు డిమాండ్ చేస్తున్నారు. విగ్రహాల పై నిర్లక్ష్యం అనేది తెలంగాణ ఉద్యమకారులకు మేధావులకు, స్వతంత్ర సమరయోధులకు మనము ఇచ్చే గౌరవాన్ని తాకట్టు పెట్టినట్టే అని ప్రజలు గట్టిగా హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా స్థలాల్లో విగ్రహాలు ఏర్పాటుకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన స్పష్టమైన తీర్పును అధికారులు కచ్చితంగా అమలు చేసి భవిష్యత్ ప్రణాళికలకు రక్షణ చర్యల విషయములో పూర్తి పారదర్శకత చూపాలని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేసే మండల అధికారులపై ఉన్నత అధికారులకు న్యాయస్థానాలకు ఫిర్యాదు చేయటానికి వెనుకాడబోమని మేధావులు ఉద్యమకారులు హెచ్చరిస్తున్నారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో..





**ఈటలను విమర్శిస్తే సహించేది లేదు...**

**సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడితే కేసులు నమోదు చేస్తాం**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతాం..**

**మీడియా సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు**

**జమ్మికుంట, అక్టోబర్ 12** : ఉద్యమకారుడిగా జనం మెచ్చిన నేతగా 25 సంవత్సరాలు ప్రజాసేవలో ప్రజల చేత ఎన్నుకోబడిన నిజాయితీ గల నాయకుడు ఈటెల రాజేందర్ అని అలాంటి నాయకుడు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని హెచ్చరించిన బిజెపి నాయకులు. ఆదివారం జమ్మికుంట పట్టణంలోని స్వాతి గార్డెన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో బిజెపి జిల్లా ఉపా ధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ, మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ సోషల్ మీడియాలో ప్రచారం చేయడం దుర్మార్గపు చర్య అని అన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన నేత ఈటెల రాజేందర్ అని అన్నా అని పిలిస్తే పలికే మనస్తత్వం ఉన్న నాయకుడిపై సోషల్ మీడియా వేదికగా అసత్యపు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుతున్న కౌశిక్ రెడ్డి పద్ధతి మార్చుకోవాలని బిజెపి నాయకులు అన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిజెపి నాయకులు ఎర్రబెల్లి సంపత్ రావు, మాడ గౌతంరెడ్డి, జీడి మల్లేష్, శీలం శ్రీనివాసులు మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం లో 25 సంవత్సరాల కాలం పాటు ఎమ్మెల్యేగా మాజీ మంత్రిగా అనేకమైన పదవు లు చేపట్టి పదవుల కంటే ప్రజలే ముఖ్యమని భావించిన ఈటల రాజేం దర్ ప్రతి ఒక్కరి మనసులో ఉన్నారని అలాంటి వ్యక్తి హుజురాబాద్ నియోజకవర్గానికి వస్తున్నప్పుడు అతనికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన అనుచరులతో అసత్య ప్రచారాలు పోస్టులు చేస్తూ సోషల్ మీడియాలో ఈటెల రాజేందర్ పై అనుచితంగా వ్యాఖ్యలు చేస్తూ ప్రచారం చేయడం జరుగుతుం దని పేర్కొన్నారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రాజకీయంగా ఈటల రాజేందర్ కుండా పేరును తట్టుకోలేకనే మండ లానికి సంబంధించిన ఒక్కొక్క నాయకుడి ఫోటోలను తీసుకుని తన పిఏ అజయ్ ద్వారా సోషల్ మీడియాలో ఈటలను వ్యక్తిగతంగా దూషిస్తూ ప్రచారాలు చేయడం సరైన పద్ధతి కాదని ఇదే తరహాలో ప్రవర్తించినట్లయితే హుజురాబాద్ నియోజక వర్గం లో తిరగబోనివ్వమని హెచ్చరించారు. ఈటల ప్రతిష్టకు భంగం కలిగించేలా సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసిన వారిపై లీగల్ నోటీసులు పంపించి పరువు నష్ట దావా వేస్తామని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన వైఖరి మార్చుకోవాలని హెచ్చరించారు. బిజెపి నేత ప్రముఖ న్యాయవాది బండి కలర్ మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా బిజెపి నేత ఈటెల రాజేందర్ పై టిఆర్ఎస్ నేతలు చేస్తున్న దుష్ప్రచారానికి మూల్యం చెల్లించక తప్పదని వారిపై లీగల్ గా ప్రొసీడ్ అయి కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

**ఈటల ఒక వ్యక్తి కాదు ఒక వ్యవస్థ...**

ఈటెల రాజేందర్ అంటే ఒక వ్యక్తి కాదని ఒక వ్యవస్థ అని మాడ గౌతంరెడ్డి అన్నారు. ఈటెల రాజేందర్ ను విమర్శించే స్థాయి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి లేదని ఆపదలో ఆదుకునే వ్యక్తి ఈటెల అని అలాంటి వ్యక్తిపై ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన ఈటల రాజేందర్ కు వచ్చే నష్టం ఏమీ లేదని ఆయన తెలిపారు.

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుదాం..**

స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గం లో బిజెపి జెండా ఎగురుతుందని ప్రతి కార్యకర్త గెలుపు కోసం కృషి చేయాలని ఈటల రాజేందర్ ను చూస్తేనే టిఆర్ఎస్ నాయకులకు వణుకు పుడుతుందని జమ్మికుంట పట్టణ మాజీ అధ్యక్షుడు జీడిమల్లేష్ మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ సర్పంచ్ ఎర్రం రాజు సురేందర్ రాజు ఇల్లంతకుంట పల్లపు రవి మండల మాది అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి మహిళా నేత రమారెడ్డి దళిత నాయకుడు రాచపల్లి వెంకటేష్ మురికి మహేష్ కొమ్ము అశోక్ గట్టు రాకేష్ సట్ల సునీల్ కుమార్ గౌడ్ తో పాటు సుమారు 200 మంది కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

Crime News ది క్రైమ్ న్యూస్ తెలుగు దినపత్రిక

## మోడీ జీ.. నేను నిజమైన అభిమానిని..!

### ప్రధానితో భేటీ సందర్భంగా ఉపాసన ఆసక్తికర ట్వీట్ వైరల్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్-ఉపాసన దంపతులు ప్రధాని నరేంద్ర మోడీని కలిసిన విషయం తెలిసిందే. తొలి ఆర్చరీ ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) విజయవంతంగా ముగిసిన సంద ర్భంగా దంపతులు మోడీని కలిశారు. ఈ మేరకు ఇందుకు సంబంధించిన ఫొటోలను రామ్ చరణ్ సతీమణి ఉపాసన కొణిదెల స్వయంగా సోషల్ మీడియా ద్వారా షేర్ చేశారు. ఆదివారం ఎక్స్ వేదికగా ఆసక్తికర ట్వీట్ చేశారు. నేను క్రీడాకారిణి కానప్పటికీ, ఒక హెల్త్‌కేర్ రంగం నుంచి వచ్చిన వ్యక్తిగా శారీరక, మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంత కీలక౦మో తనకు బాగా తెలుసని పేర్కొన్నారు. క్రీడల ద్వారా దేశాన్ని ఆరోగ్యవంతంగా మార్చాలన్న ప్రధాని మోడీ దార్శనికత త్వరలోనే నిజం అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నేను నిజమైన అభిమానిని మోడీజీ అంటూ పేర్కొన్నారు. ఉపాసన తన తండ్రి, ప్రముఖ వ్యాపారవేత్త అనిల్ కామినేని ఈ ఆర్చరీ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ మేరకు లీగ్ విజయవంతంపై తన తండ్రికి అభినందనలు తెలిపారు. అలాగే, ఆర్చరీ క్రీడకు తన భర్త, నటుడు రామ్‌చరణ్ బ్రాండ్ అంబాసిడర్ అని ఉపాసన కొనియాడారు. ఎక్కువ మంది ఈ క్రీడను స్వీకరించి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. ఇక, తన అత్తమామలు చిరంజీవి, సురేఖ తరఫున ప్రధాని మోడీకి వెంకటేశ్వర్ల స్వామి (బాలాజీ) విగ్రహాన్ని బహుకరించినట్లు ఫోటోలు పంచుకున్నారు. ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది. మేము మీకు సపోర్ట్ చేస్తామని నెటిజన్లు ఆమె ట్వీట్‌కు కామెంట్ల రూపంలో మద్దతు తెలిపారు. ట్వీట్ ఇదే..

## అదొక అత్యుత్తమ అనుభవం..

### ఈ సినిమాతో పూర్తిగా మారిపోయానంటూ అనుపమ కీలక వ్యాఖ్యలు



రింగుల జుట్టు సుందరి అనుపమ పరమేశ్వరన్, ధృవ్ విక్రమ్ కాంబోలో రాబోతున్న లేటెస్ట్ మూవీ 'బైసన్' మారి సెల్వరాజ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం నీలం స్టూడియోస్, అప్లాజ్ ఎంటర్టైన్మెంట్ సంస్థలపై ప్రముఖ దర్శకుడు పా రంజిత్ సమర్పణలో రూపొందుతోంది. పశుపతి, కలైయరసన్, రెజిషా విజయన్, హరికృష్ణన్, అళగమ్ పెరుమాళ్, అరువి మదన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. నివాస్ కే ప్రసన్న సంగీతం అందిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా దీపావళి కానుకగా అక్టోబర్ 17న రిలీజ్ కాబోతుంది. ఇక తెలుగులో జగదంబే ఫిల్మ్స్‌పై బాలాజీ అక్టోబర్ 24న ఆంధ్రప్ర దేశ్, తెలంగాణ రాష్ట్రాలలో విడుదల చేయను న్నారు. దీంతో ప్రమో షన్స్ జోరు పెంచిన మూవీ మేకర్స్ వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ ఫుల్ బిజీ అయిపోయారు. తాజాగా, ఓ చానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో అనుపమ పరమేశ్వరన్ కీలక వ్యాఖ్యలు చేసింది. "నా మొదటి సినిమా నుండి 'బైసన్' వరకు, నేను ఒక రకమైన నటిని. కానీ 'బైసన్'తర్వాత నేను పూర్తిగా మారిపోయాను. ఆ తర్వాత నా సినిమాలు ఏవీ నాకు అదే సంతృప్తిని ఇవ్వగలుగుతాయని నేను అనుకో వడం లేదు. 'ప్రేమమ్' తర్వాత బైసన్ నా అత్యుత్తమ అనుభవం. ఈ సినిమాలో నాలోని మరొక వెర్షన్‌ను చూస్తారు. ఈ మూవీ షూటిం గ్ తర్వాత చాలా సెట్స్‌కి వెళ్లాను కానీ అంత సంతృప్తిని ఇవ్వలేదు. తెలుగులో చాలా చిత్రాలు చేశాను.. కానీ ఇది చాలా ప్రత్యేకం. మారి సెల్వరాజ్ ఫోన్ చేయడమే చాలా ముఖ్యమైన అంశం. అలాంటిది నాకు అవకాశం ఇవ్వడం గొప్ప విషయం. సెట్‌లో నేను చాలాసార్లు మారి సర్‌ని చూసి స్టక్ అయిపోయాను. కానీ మీరు ఆయనను అర్థం చేసుకున్న తర్వాత మారి సార్ చాలా నిజాయితీగా కనిపిస్తాడు" అని చెప్పుకొచ్చింది.

## కల్ట్ కెప్టెన్ ఆన్ డ్యూటీ..

### 'ఉస్తాద్ భగత్‌సింగ్' షూటింగ్ అప్డేట్ ఇచ్చిన డైరెక్టర్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'ఉస్తాద్ భగత్‌సింగ్' హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతోంది. కొంత షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఇటీవల పలు కారణాల వల్ల షూటింగ్ వాయిదా పడింది. దీంతో తీవ్ర నిరాశలో ఉన్న పవన్ అభిమానులు ఎప్పుడెప్పుడు అప్డేట్స్ వస్తాయా.. అని ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో.. తాజాగా, 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రబృందం మళ్లీ షూటింగ్ ప్రారంభించనట్లు అధికారికంగా ప్రకటిం చారు. ఈ సినిమా షూటింగ్ రీ స్టార్ట్ అయ్యిందని తెలిపారు. ఈ మేరకు సెట్స్? నుంచి ఓ ఫొటో రిలీజ్ చేశారు. సెట్స్‌లో ఓ చేతిలో గన్, మరో చేత్తో పై నుంచి వేలాడుతున్న తాడు పట్టుకొని ఉన్న డైరెక్టర్ హరీష్ శంకర్ ఫొటోను పోస్ట్ చేశారు. పైన లైటింగ్, క్రలతో అమర్చిన భారీ సెటప్ ఫొటోలో కనిపిస్తున్నాయి. ఇక ఈ పోస్ట్‌కు ""కల్ట్ కెప్టెన్ హరీశ్ ఆన్ డ్యూటీ. ఉస్తాద్ షూటింగ్ ఇవాళ పునః ప్రారంభం అయ్యింది. అప్డేట్స్ కోసం వేచి ఉండండి. గుర్తుందిగా! ఈసారి కేవలం ఎంటర్టైన్మెంట్ కాదు. అంతకుమించి ఉండనుంది" అనే క్యాప్షన్ జత చేశారు. నవంబర్ చివరి వారంలోపే ఈ సినిమా షూటింగ్‌ను కంప్లీట్ చేయాలని మూవీ టీమ్ భావిస్తోంది. కాగా.. పవన్ సరసన శ్రీ లీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు.ఈ భారీ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై రవిశంకర్ నిర్మిస్తున్నారు. రాక్‌స్టార్ దేవీశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.



### నాకేం అర్థం కాలేదు..

## చూస్తూ ఉండిపోయా

సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటించిన 'తెలుసు కదా' మూవీ ఈ నెల 17న రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో ప్రమోషన్స్ జోరు పెంచేసింది చిత్ర యూనిట్. శ్రీనిధి శెట్టి, రాశీ ఖన్నా హీరోయిన్లుగా వస్తున్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ ప్రేక్షకులను మెప్పించేందుకు సిద్ధమైపోయింది. ఈ క్రమంలో ఓ పాడ్ కాస్ట్‌లో పాల్గొన్న రాశీ ఖన్నా తెలుగులో చక్కగా మాట్లాడింది. హోస్ట్ మనసు దోచేసింది. అయితే హీరో సిద్ధు తన కాన్ఫిడెన్స్ బ్రేక్ చేస్తాడని.. ఓ షోలో పాల్గొన్నప్పుడు కూడా ఇలాగే చేశాడని చెప్పింది. వాళ్లు మాట్లాడుకునేది తనకు పూర్తిగా అర్థమైనా.. నువ్వు చెప్పు అంటూ కాన్ఫిడెన్స్ లెవల్స్ తగ్గించాడని.. తానొక పిచ్చి ములిడలా చూస్తూ ఉండిపోయానని నవ్వింది. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతుండగా.. ఈమెకు తెలిసి మాట్లాడిందా తెలియక మాట్లాడిందా అంటూ కొందరు షాక్ అవుతుంటూ.. ఆ క్యూట్ నెస్‌కు ఫిదా అయిపోయారు మరికొందరు.

## త్రివిక్రమ్.. వెంకీ మామ సినిమాకు క్రేజీ టైటిల్..!



టాలీవుడ్ సీనియర్ హీరో విక్టరీ వెంకటేష్ మంచి ఫామ్ లో కనిపిస్తున్నాడు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో విక్టరీ వెంకటేష్ హీరోగా గత సంక్రాంతి కానుకగా సంక్రాంతికి వస్తున్నాం సినిమా వచ్చిన సంగతి తెలిసిందే. ఈ సినిమా ఇండస్ట్రీని మొత్తం షేక్ చేసింది. దీంతో తన తర్వాతి ప్రాజెక్టులపై చాలా గ్యాప్ తీసుకొని ముందుకు వెళ్తున్నాడు విక్టరీ వెంకటేష్. ఇందులో భాగంగానే ఇప్పుడు త్రివిక్రమ్ తో విక్టరీ వెంకటేష్ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఆగస్టు 15వ తేదీన ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమం జరిగింది. ఇప్పటికే వెంకటేష్ నటించిన నువ్వు నాకు నచ్చావ్ అలాగే మల్లీశ్వరి సినిమాకు డైలాగ్స్ రాశారు త్రివిక్రమ్. ఈ రెండు సినిమాలు బంపర్ హిట్ అయ్యాయి. ఇప్పుడు వెంకటేష్ తో తన దర్శకత్వంలో త్రివిక్రమ్ సినిమా చేస్తున్నారు. ఈ మూవీలో శ్రీనిధి శెట్టి హీరోయిన్ అని తెలుస్తోంది. ఇలాంటి నేపథ్యంలో ఈ సినిమా టైటిల్ పై అనేక రకాల వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ సినిమాకు ఆనందరావు అనే టైటిల్ ముందుగా అనుకున్నారట. ఆ తర్వాత ఆనంద నిలయం అని కూడా పెడితే బాగుంటుందని త్రివిక్రమ్ ప్లాన్ చేశారట. కానీ ఇప్పుడు వెంకటేష్ వయస్సు టైటిల్ లో వచ్చేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే అబ్బాయిగారు 60 ప్లస్ అనే టైటిల్ పెట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు చెబుతున్నారు. సినిమాలో కూడా విక్టరీ వెంకటేష్ వయస్సు చుట్టూ కథ నడుస్తుందట. అందుకే అబ్బాయిగారు 60 ప్లస్ అని పెట్టాలని అనుకుంటున్నట్లు తెలుస్తోంది. దీనిపై అతి త్వరలోనే ప్రకటన రానున్నట్లు చెబుతున్నారు.



## 'ఆంధ్రా కింగ్ తాలూకా' టీజర్..

### రామ్ ఫ్యాన్స్‌కు ఇక మాస్ జాతరే

టాలీవుడ్ యంగ్ ఎనర్జిటిక్ స్టార్ హీరో రామ్ పోతినేని గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. కామెడీ అలాగే యాక్షన్ సినిమాలు చేయడంలో రామ్ దిట్ట. అలాంటి రామ్ ఇప్పుడు సరికొత్త మూవీతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఆ మాస్ ఎంటర్టైన్మెంట్ మూవీనే ఆంధ్రా కింగ్ తాలూకా ఈ టైటిల్ లోనే ఊర మాస్ ఎలివేషన్స్ కనిపిస్తున్నాయి. పి మహేష్ బాబు దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై వస్తోంది. నవీన్ ఎర్నేని అలాగే వై.శంకర్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. వివేక్ మెర్విన్ సంగీత స్వరాలు అందిస్తున్నారు. ఈ మూవీలో రామ్ సరసన భాగ్యశ్రీ హీరోయిన్ గా కనిపించనున్న సంగతి తెలిసిందే. ఉపేంద్ర ప్రత్యేక పాత్రలో కనిపిస్తారు. అయితే తాజాగా ఈ సినిమా టీజర్ రిలీజ్ చేసింది చిత్రం బృందం. టీజర్ లో హీరో రామ్ మాస్ అవతారంలో కనిపించాడు. ఓ సూపర్ స్టార్ హీరోకు వీరాభిమానిగా ఇందులో మెరిశాడు. ఆ హీరో కోసం రామ్ తీసుకునే నిర్ణయాల చుట్టూ ఈ సినిమా కథ నడిచినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా రామ్ నటనలో ఎనర్జీ అలాగే డైలాగ్స్ అందరినీ ఆకట్టుకుంటున్నాయి. అటు భాగ్యశ్రీ, రామ్ మధ్య రొమాంటిక్ సీన్స్ ఆకట్టుకుంటున్నాయి. మొత్తానికి ఈ టీజర్ తో సినిమాపై హైప్ అమాంతం పెరిగేసింది. కాగా నవంబర్ 28వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

Printed, Published & Owned by B. Srinivas , Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) RNI NO. APTEL/2006/18964, : .